FOR ADS.......
ఆకాంక్ష
CONTACT : 8333818121

తొలి ఆకాంక్ష
తెలుగు సంచలన దిన పత్రిక TGTEL/25/A1964

విలేకరులు కావలెను
ప్రజా సమస్యల పరిష్కార మార్గాలనే లక్ష్యంగా ఉన్నత ఆశయంతో ముందుకు పోతున్న తొలి ఆకాంక్ష దినపత్రికలో
భువనగిరి, జయశంకర్ భూపాలపల్లి, పెద్దపల్లి, జగిత్యాల, జనగాం, మహబూబ్ నగర్, నల్గొండ, ఖమ్మం, ఆదిలాబాద్, కామారెడ్డి, యాదాద్రి మేడ్చల్ మల్కాజిగిరి, వరంగల్, జోగులాంబ గద్వాల్ , సూర్యాపేట,
జిల్లా కేంద్రాలకు స్టాఫ్ రిపోర్టర్స్‌తో పాటు ...
అన్ని జిల్లాలోని నియోజక వర్గ కేంద్రాలకు విలేకరులు కావలెను ..
సంప్రదించండి...
8333818121
ఎడిటర్ పెనగొండ సతీష్
ఆకాంక్ష akankshanews.com

ప్రచురణ : తెలంగాణ సంపుటి : 01 సంచిక :178 ఎడిటర్ : పెనగొండ సతీష్ పేజీలు : 08, వెల. 5రూ/ బుధవారం- 18 - ఫిబ్రవరి - 2026

# వైసీపీ నేతల్లారా... సిగ్గుపడండి!:



- లడ్డూ కల్తీని నాటి టీటీడీ ఛైర్మనే ఒప్పుకున్నారన్న అచ్చెన్న
- వైసీపీ నేతలు సిగ్గులేకుండా ఎదురుదాడి చేస్తున్నారని విమర్శ
- హెరిటేజ్‌పై ఆరోపణలకు దమ్ముంటే సభలో ఆధారాలు చూపాలని సవాల్
- జగన్ డిక్లరేషన్ ఇవ్వకపోవడాన్ని ప్రశ్నించిన మంత్రి
- తప్పు చేసిన వారు శిక్ష అనుభవిస్తారని హెచ్చరిక

అమరావతి : తిరుమల లడ్డూ ప్రసాదం విషయంలో వైసీపీ నేతలపై ఏపీ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. శాసనమండలిలో ఆయన మాట్లాడుతూ.. లడ్డూలో కల్తీ జరిగిందని నాటి టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డే స్వయంగా ఒప్పుకున్నాక కూడా, మిగతా..2లో

# ఆపరేషన్ చేయూత ప్రభావం.. లొంగిపోయిన కీలక మావోయిస్టు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నిషేధిత మావోయిస్టు సంస్థకు చెందిన కీలక సభ్యుడు పోలీసుల ఎదుట లొంగిపోయాడు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, సీఆర్‌పీఎఫ్ అధికారుల సమక్షంలో లొంగిపోవడంతో అతడికి ప్రభుత్వ సహాయాన్ని అందజేశారు.

భద్రాద్రి కొత్తగూడెం, ఫిబ్రవరి17 : నిషేధిత కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మావోయిస్టు)కు చెందిన బీజాపూర్ ఏరియా కమిటీ సభ్యుడు తాటి మూక అలియాస్ చూటి (25) పోలీసుల ఎదుట లొంగిపోయాడు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ 81, 141 బెటాలియన్ అధికారుల సమక్షంలో అతను అధికారికంగా సరెండర్ అయ్యాడు. లొంగిపోయిన మావోయిస్టుకు ప్రభుత్వం తక్షణ సహాయం కింద రూ.25,000 ఆర్థిక సహాయం అందజేసింది. ప్రభుత్వ పునరావాస విధానంలో మిగతా..2లో

## కాంగ్రెస్ దాడులకు దిగింది ఎన్నికల సంఘానికి బీఆర్ఎస్ ఫిర్యాదు




★ మున్సిపల్ చైర్మన్ల ఎన్నిక సందర్భంగా అధికార పార్టీ కాంగ్రెస్ దాడులకు దిగిందని తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘానికి బీఆర్ఎస్ నేతలు ఇవాళ (మంగళవారం) ఫిర్యాదు చేశారు.

★ ఫిర్యాదు చేసిన వారిలో బీఆర్ఎస్ నేతలు కొప్పుల ఈశ్వర్, శ్రీనివాస్ గౌడ్, ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ ఉన్నారు.

## పురపాలక పరిపాలన, పట్టణాభివృద్ధిశాఖపై

# సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష

## త్వరలో ప్రతి జోన్‌లో పర్యటిస్తా

- ▶▶ అధికారులకు పలు ఆదేశాలు జారీ చేసిన ముఖ్యమంత్రి
- ▶▶ రోడ్లు శుభ్రంగా లేకుంటే అధికారులపై చర్యలు తీసుకుంటా
- ▶▶ జీహెచ్ఎంసీ విభజనలో తలెత్తిన సమస్యల పరిష్కారాలపై పలు సూచనలు చేసిన సీఎం


వివరాలు 2లో..

హైదరాబాద్: హైదరాబాద్ లోని పురపాలక పరిపాలన, పట్టణాభివృద్ధిశాఖపై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్షించారు. జీహెచ్ఎంసీ విభజనలో తలెత్తిన సమస్యల పరిష్కారాలు సూచించారు. సీఎస్, సీఎంవో సెక్రటరీ, హెచ్ఎండీఏ కమిషనర్‌తో కలిసి సీఎం సమీక్ష జరిపారు. పీపీపీ విధానంలో నిర్మాణాలు : హైదరాబాద్‌లో స్మార్ట్ పోల్స్ ఏర్పాటుపై అధ్యయనం చేయాలని ఆయన సీఎం ఆదేశించారు. ట్రాఫిక్ అధికంగా ఉన్న చోట స్కైవాక్ బ్రిడ్జిలు నిర్మించాలని సూచించారు. అవసరమైన చోట పీపీపీ విధానంలో స్కైవాక్‌లు నిర్మించాలని తెలిపారు. నెక్లెస్‌రోడ్ రైల్వేస్టేషన్ వద్ద మల్టీలెవల్ కార్ పార్కింగ్ ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. ఆదాయానికి గండి పడకుండా చర్యలు : ప్రకటన బోర్డుల ఏర్పాటుపై జాగ్రత్తలు తీసుకోవాలని

## కేసీఆర్‌ది ఏ జాతి, జాతిపిత ఎలా అవుతారని

# ఇటీవల రేవంత్ రెడ్డి వ్యాఖ్య

మాది రాణీ రుద్రమ, సమ్మక్క-సారక్కల జాతి అన్న కేటీఆర్

సమైక్యాంధ్ర సంచులు మోసిన వారికి జాతి గురించి ఏం తెలుస్తుందని ప్రశ్న



హౌదరాబాద్: బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను ఉద్దేశించి కొంతమంది విమర్శలు గుప్పిస్తున్నారని, ఆయన ఏ జాతికి జాతిపిత అని ఎద్దేవా చేస్తున్నారని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తమది రాణీ రుద్రమ, సమ్మక్క సారక్క, దొడ్డి కొమురయ్య వంటి తెలంగాణ మహాపురుషుల జాతి అని ఆయన అన్నారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో కేసీఆర్ పుట్టిన రోజు శుభాకాంక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ, తాము ప్రతిపక్షంలోకి వచ్చాక కేసీఆర్‌ను తూలనాడుతూ కొంతమంది వ్యాఖ్యలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మిగతా..2లో

## (ఏఐ) సమ్మిట్ లో నిర్వహణ లోపం వల్ల దేశానికి తలవంపులు




★ డిజిటల్ ఇండియా సదస్సులో నగదు చెల్లింపులా

★ బెంగళూరు టెక్ సమ్మిట్ ను చూసి నేర్చుకోండి

★ మోదీ సర్కార్ పై కాంగ్రెస్ విమర్శలు

## ఫ్రాన్స్ సహాయంతో ఎవరెస్టుపైకి వెళ్లగలిగే హెలికాప్టర్ తయారు చేస్తాం

### ఫ్రాన్స్ అధ్యక్షుడు మెక్రాన్ తో భేటీలో మోదీ

- భారత్‌లో తయారయ్యే హెలికాప్టర్లు ప్రపంచమంతా ఎగుమతి అవుతాయి
- క్లీన్ ఎనర్జీ, స్పేస్ వంటి రంగాల్లో భారత్, ఫ్రాన్స్ కలసి పనిచేస్తాయి



ఢిల్లీ : భారత్- ఫ్రాన్స్ సంబంధాలు ప్రత్యేకమైనవని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. భారత్-ఫ్రాన్స్ దేశాల మధ్యే కాకుండా, ప్రజల మధ్య కూడా సత్సంబంధాలు ఉన్నాయని తెలిపారు. పరిశ్రమలే కాదు ఆవిష్కరణల్లోనూ ఫ్రాన్స్, భారత్ సహకరించు కుంటాయన్నారు. ఫ్రాన్స్ దశాబ్దాల తరబడి వ్యూహాత్మక భాగస్వామిగా ఉందని గుర్తు చేశారు. ఫ్రాన్స్ సహాయంతో ఎవరెస్టుపైకి వెళ్లగలిగే హెలికాప్టర్ తయారు చేస్తామని, భారత్‌లో తయారయ్యే హెలికాప్టర్లు ప్రపంచమంతా ఎగుమతి అవుతాయన్నారు. క్లీన్ ఎనర్జీ, స్పేస్ వంటి రంగాల్లో భారత్, ఫ్రాన్స్ కలసి పనిచేస్తాయని వెల్లడించారు. ముంబయిలో జరిగిన భారత్ ఫ్రాన్స్ ద్వైపాక్షిక చర్చల్లో భాగంగా ఇరువురు దేశాధినేతలు సమావేశమయ్యారు.

## విశాఖ చేరుకున్న

# రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము

### స్వాగతం పలికిన గవర్నర్

- విశాఖలో జరిగే ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ
- 2026లో పాల్గొనేందుకు నగరానికి చేరుకున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము
- స్వాగతం పలికిన గవర్నర్ జస్టిస్ అబ్దుల్‌నజీర్, పవన్ కల్యాణ్, డోలా బాల వీరాంజనేయస్వామి


2లో..

అమరావతి : బుధవారం నుంచి విశాఖ సాగర తీరంలో జరిగే ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ-2026లో పాల్గొనేందుకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము విశాఖ చేరుకున్నారు. రాష్ట్రపతికి గవర్నర్ అబ్దుల్ నజీర్, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ఇన్ ఛార్జీ మంత్రి డోలా బాల వీరంజనేయ స్వామి, ఎంపీ శ్రీభరత్, విశాఖ మేయర్ శ్రీనివాసరావు, జిల్లా కలెక్టర్ హరేంద్ర ప్రసాద్,

## విశాఖలో రాష్ట్రపతి ముర్ముకు స్వాగతం పలికిన గవర్నర్ నజీర్, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్




★ విశాఖపట్నం చేరుకున్న రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము

★ అంతర్జాతీయ యుద్ధనౌకల సమీక్ష-2026లో ముఖ్య అతిథిగా హాజరు

★ నగరంలో కట్టుదిట్టంగా భద్రతా ఏర్పాట్లు

★ మిలన్ పరేడ్‌తో పాటు పలు కార్యక్రమాల్లో పాల్గొననున్న రాష్ట్రపతి

## కాంగ్రెస్, బీజేపీలపై

# హరీశ్ రావు ఫైర్

- జెండాలు, అజెండాలు పక్కనపెట్టి దిగజారుడు రాజకీయాలు చేశారని విమర్శ
- ఆ రెండు పార్టీలు తెలంగాణ వ్యతిరేక టీమ్
- కల్వకుంట్ల కుటుంబాన్ని రేవంత్ కాపాడుతున్నారని విమర్శ


వివరాలు 2లో..

హైదరాబాద్: కాంగ్రెస్, బీజేపీలపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్ రావు తీవ్ర విమర్శలు గుప్పించారు. మున్సిపల్ ఎన్నికల్లో గెలుపు కోసం జెండాలు, అజెండాలు పక్కనపెట్టి దిగజారుడు రాజకీయాలు చేశారని విమర్శించారు. బీజేపీకి బీఆర్ఎస్ పార్టీ బీటీమ్ అంటూ

## ధవలేశ్వరం బ్యారేజ్ గేట్లకు

# రూ.150 కోట్ల నిధులు

ధవలేశ్వరం బ్యారేజ్ గేట్ల మరమ్మతుల కోసం రూ.150 కోట్లు మంజూరు చేసినట్టు మంత్రి నిమ్మల రామానాయుడు ప్రకటించారు.

పాడైపోయిన గేట్లను తొలగించి కొత్త గేట్లను అమర్చనున్నట్ల ఏపీ అసెంబ్లీలో మంత్రి తెలిపారు..


2లో

రాజమండ్రి, ఫిబ్రవరి 17: ధవలేశ్వరం సర్ ఆర్థర్ కాటన్ బ్యారేజ్ గేట్ల దుస్థితిపై ఏబీఎన్ ఛానల్‌లో వరుసగా కథనాలు ప్రసారం అయ్యాయి. ఈ నేపథ్యంలో ఏపీ అసెంబ్లీ సమావేశాల్లో జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు కీలక ప్రకటన చేశారు. నాడు బ్యారేజ్‌కు నిధులు ఇచ్చిన చంద్రబాబే.. మళ్లీ నేడు ధవలేశ్వరం బ్యారేజ్ కొత్త గేట్ల ఏర్పాటుకు రూ.150 కోట్ల నిధులను మంజూరు చేసినట్లు తెలిపారు. ఇందులో భాగంగా పాడైపోయిన గేట్లను తొలగించి కొత్త గేట్లను అమర్చనున్నట్టు వెల్లడించారు. బ్యారేజ్‌లోని 117 గేట్లను తొలగించి వాటి స్థానంలో అధునాతనమైన కొత్త గేట్లను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఈ పనుల ద్వారా గోదావరి జలాలు సమర్థవంతంగా నిల్వ ఉండి, డెల్టా ప్రాంత రైతులకు సాగునీటి సమస్యలు తగ్గుతాయని ఆయన తెలిపారు.

# విశాఖ చేరుకున్న రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము

మొదటి పేజి తరువాయి

పోలీస్ కమిషనర్ బాగ్చి స్వాగతం పలికారు. నేరుగా ఈస్టర్న్ నావెల్ కమాండ్ చోళకు రాష్ట్రపతి చేరుకున్నారు. ఈ రాత్రి అధికారిక విందులో రాష్ట్రపతి పాల్గొంటారు. ఈ విందులో గవర్నర్ అబ్దుల్ నజీర్, పవన్ కల్యాణ్ తో పాటు భారత నౌక దళ ఉన్నతాధికారులు, విదేశీ నౌకాదళాధిపతులు పాల్గొంటారు. బుధవారం ఉదయం 10 గంటలకు విశాఖలో జరిగే ఫ్లీట్ రివ్యూలో రాష్ట్రపతి పాల్గొంటారు. ఇది ద్రౌపది మర్ముకి విశాఖలో రెండో సారి పర్యటన. ద్రౌపది మర్ము సుప్రీం కమాండర్ గా నేవీ విన్యాసాల్లో పాల్గొననున్నారు. విశాఖ సాగర తీరం ప్రపంచ యుద్ధ నౌకాదళ ఉత్సవానికి భారత నౌకాదళం ఏర్పాట్లు పూర్తి చేసింది. ఈ నేపథ్యంలో వివిధ దేశాల నౌకల రాక సైతం మొదలైంది. అంతర్జాతీయ ఫ్లీట్ రివ్యూ, మిలన్ 2026, నేవీ చీఫ్ ల కాన్ క్లేవ్ కి విశాఖ నగరం వేదికైన తరుణంలో ఏర్పాట్లపై గత 3 నెలలుగా జిల్లా యంత్రాంగం పెద్ద కసరత్తే చేసింది. ఫిబ్రవరి 18న అంతర్జాతీయ యుద్ధనౌకల సమీక్ష (ఫ్లీట్ రివ్యూ-2026), 19న ఇంటర్నేషనల్ సిటీ పరేడ్, మిలన్ , 20న 'ఐయాన్స్ కాన్ క్లేవ్ ఆఫ్ చీఫ్స్' కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఆకట్టుకునేలా 'ఇంటర్నేషనల్ సిటీ పరేడ్': 19వ తేదీ సాయంత్రం ఆర్కే బీచ్ రోడ్డులో 'ఇంటర్నేషనల్ సిటీ పరేడ్' నిర్వహిస్తారు. వివిధ దేశాల నౌకా దళాల కవాతు ఆకట్టుకునేలా ఉంటుంది. ప్రపంచ దేశాల సంస్కృతి, సంప్రదాయాలను తెలియజేస్తాయి. ఈ కవాతు బీచ్ రోడ్డులోని పార్క్ హోటల్ నుంచి కోస్టల్ బ్యాటరీ వరకు నిర్వహిస్తారు. భారత నౌకాదళ ఫైటర్ జెట్స్, పారాచూట్లు, హెలికాప్టర్లతో ఆకాశంలో అద్భుత విన్యాసాలు ప్రదర్శించనున్నారు. ఆ తర్వాత నౌకాదళ లేజర్ షోలు, బ్యాండ్ ప్రధాన ఆకర్షణగా ఉంటాయి. ఈనెల 20న 'ఇండియన్ ఓషన్ నేవల్ సింపోజియం కాన్ క్లేవ్ ఆఫ్ చీఫ్స్' నిర్వహించనున్నారు. 7000 మంది పోలీసులతో బందోబస్తు: ఫ్లీట్ రివ్యూ, మిలాన్ ల కోసం జిల్లా యంత్రాంగం ఏర్పాట్లు సిద్ధం చేసింది. 7,000 మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేస్తోంది. 64 డ్రోన్లతో నిరంతరం నిఘా ఏర్పాటు చేస్తున్నారు. మరోవైపు జీవీఎంసీ ఆధ్వర్యంలో 119 అభివృద్ధి, సుందరీకరణ పనులను రూ.19 కోట్లతో చేపట్టి పూర్తి చేశారు. ఆర్కే బీచ్ లో ప్రధాన ప్రాంగణం ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. ప్రముఖులు, వీఐపీలు కూర్చునేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. వీక్షకులు విన్యాసాలు చూసేందుకు గ్యాలరీలు సిద్ధం చేస్తున్నారు. వివిధ దేశాలకు చెందిన 23 యుద్ధనౌకలు: రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మును ఐఎఫ్




ఆర్ కు ఈఎన్ సీ చీఫ్ వైస్ అడ్మిరల్ ఆహ్వానించారు. ఈ ఫ్లీట్ రివ్యూలో ఎయిర్‌క్రాఫ్ట్ క్యారియర్ విక్రాంత్, ఐఎన్ ఎస్ నీలగిరి, దిల్లీ, విశాఖ, రాజ్ పుత్, శివాలిక్, ఆర్నాలా, బ్రహ్మపుత్ర, తల్వార్ తరగతికి చెందిన స్వదేశీ పరిజ్ఞానంతో చేసిన యుద్ధ నౌకలు, అణు జలాంతర్గాములతో పాటు వివిధ దేశాలకు చెందిన దాదాపు 23 యుద్ధనౌకలు పాల్గొననున్నాయి. అందుకు తగ్గట్లు సన్నద్ధత ఏర్పాట్లు పూర్తి చేశారు.

మొదటి పేజి తరువాయి

# కాంగ్రెస్, బీజేపీలపై హరీశ్ రావు ఫైర్

కాంగ్రెస్... కాంగ్రెస్ కు బీఆర్ఎస్ బీటీమ్ అంటూ బీజేపీ.... గత 12 ఏళ్లుగా చేసిన ప్రచారమంతా తప్పుడు ప్రచారమేనని తేలిపోయిందని అన్నారు. ఆ రెండు పార్టీలు తెలంగాణ వ్యతిరేక టీమ్ అని తేలిపోయిందని చెప్పారు. "మార్పు అంటే బీజేపీతో కలవడమా? ఇదేనా మీరు తెస్తానన్న మార్పు?" అని సీఎం రేవంత్ రెడ్డిని సూటిగా ప్రశ్నించారు. ఢిల్లీలో కొట్టుకున్నట్టు నటిస్తూ... గల్లీలో చేతులు కలుపుకుని వాటాలు పంచుకుంటున్నారని ఆరోపించారు. సిర్పూర్ కాగజ్ నగర్, మెట్ పల్లి, అమన్ గల్, అలియాబాద్, నర్సాపూర్ ఫలితాలే దీనికి సాక్ష్యమని చెప్పారు. బీఆర్ఎస్ పార్టీకి ప్రజల్లో ఉన్న బలాన్ని చూసి భయపడే ఈ రెండు పార్టీలు సిద్ధాంతాలకు తిలోదకాలిచ్చి కుట్రలకు తెరలేపాయని, రాబోయే రోజుల్లో ప్రజలే వీళ్లకు బుద్ధి చెబుతారని హరీశ్ రావు గట్టిగా చెప్పుకొచ్చారు.

## ధవలేశ్వరం బ్యారేజ్ గేట్లకు రూ.150 కోట్ల నిధులు

ఈ సీజన్‌లోనే అన్ని పనులు పూర్తి చేసి, కొత్త గేట్లను పూర్తి స్థాయిలో అమర్చనున్నట్లు మంత్రి రామానాయుడు ప్రకటించారు. టెండర్లు, ఇతర చర్యలు వేగంగా పూర్తి చేసి త్వరితగతంగానే కొత్త గేట్లను ఏర్పాటు చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. గతంలో 2014-19లో ధవలేశ్వరం గేట్లు ప్రమాదకరంగా ఉన్నాయని.. టీడీపీ ప్రభుత్వంలో 58 కొత్త గేట్లు ఏర్పాటు చేసినట్లు మంత్రి గుర్తుచేశారు. తిరిగి ఇప్పుడు మిగిలిన 117 గేట్లను కూడా కొత్తవి ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. 2019-24 మధ్య కాలంలో ధవలేశ్వరం గేట్లు ప్రమాదకరంగా ఉన్నాయని సీడబ్ల్యూసీ హెచ్చరించినప్పటికీ గత ప్రభుత్వం పట్టించుకోలేదని మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శించారు.

## విశాఖలో రాష్ట్రపతి ముర్ముకు స్వాగతం పలికిన గవర్నర్ నజీర్, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

అమరావతి : భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నేటి సాయంత్రం విశాఖపట్నం చేరుకున్నారు. నగరంలోని ఐఎన్ఎస్ డేగా నౌకాదళ విమానాశ్రయానికి ప్రత్యేక విమానంలో వచ్చిన ఆమెకు రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, రాష్ట్ర మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి సాదరంగా స్వాగతం పలికారు. ఎంపీ శ్రీభరత్, మేయర్ పీలా శ్రీనివాస్, ఉన్నతాధికారులు కూడా రాష్ట్రపతిని ఆహ్వానించిన వారిలో ఉన్నారు. మంగళవారం (ఫిబ్రవరి 18) విశాఖ తీరంలో జరగనున్న ప్రతిష్ఠాత్మక 'అంతర్జాతీయ యుద్ధనౌకల సమీక్ష-2026'కు రాష్ట్రపతి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. భారత సాయుధ దళాల సుప్రీం కమాండర్‌గా ఆమె ఈ సమీక్షను పర్యవేక్షిస్తారు. ఈ కార్యక్రమంలో భారత నౌకాదళంతో పాటు పలు విదేశీ యుద్ధనౌకలు కూడా పాల్గొంటాయి. ఈ పర్యటనలో భాగంగా, ఫిబ్రవరి 19న జరిగే 'మిలన్ అంతర్జాతీయ సిటీ పరేడ్', 20న నిర్వహించే 'కాన్‌క్లేవ్ ఆఫ్ చీఫ్స్' కార్యక్రమాల్లో కూడా రాష్ట్రపతి పాల్గొంటారు. ఆమె పర్యటన నేపథ్యంలో విశాఖ నగరంలో పోలీసులు, నౌకాదళ అధికారులు పటిష్ఠమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. ఈ అంతర్జాతీయ ఈవెంట్, భారత నౌకాదళ శక్తిసామర్థ్యాలను ప్రదర్శించడంతో పాటు, మిత్రదేశాలతో సంబంధాలను బలోపేతం చేయడానికి ఉపయోగపడుతుందని భావిస్తున్నారు.

## వైసీపీ నేతల్లారా... సిగ్గుపడండి!

వైసీపీ నేతలు సిగ్గులేకుండా ఎదురుదాడి చేయడం దుర్మార్గమని మండిపడ్డారు. "తప్పు ఒప్పుకున్నాక కూడా బుకాయిస్తారా? వైసీపీ నేతల్లారా సిగ్గుపడండి" అని అచ్చెన్నాయుడు వ్యాఖ్యానించారు. కోట్ల మంది హిందువుల మనోభావాలను దెబ్బతీసి, పవిత్ర ప్రసాదాన్ని అపవిత్రం చేసిన వైసీపీకి ధర్మం గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని విమర్శించారు. ఈ సందర్భంగా గతంలో జగన్ తిరుమల పర్యటనను మంత్రి గుర్తుచేశారు. హిందూ సంప్రదాయాల ప్రకారం డిక్లరేషన్ ఇవ్వడానికి జగన్ ఎందుకు భయపడ్డారని ప్రశ్నించారు. అంతేకాకుండా, హెరిటేజ్ సంస్థపై అడ్డగోలు ఆరోపణలు చేయడం మానుకోవాలని, దమ్ముంటే కనీసం ఒక్క ఆధారమైనా చూపాలని వైసీపీకి సవాల్ విసిరారు. వ్యవస్థలను భ్రష్టు పట్టించి, హిందూ ధర్మంపై దాడులకు పాల్పడిన ఎవరినీ వదిలిపెట్టే ప్రసక్తే లేదని అచ్చెన్నాయుడు హెచ్చరించారు. సత్యం గెలిచి తీరుతుందని, తప్పు చేసిన వారు తప్పకుండా శిక్ష అనుభవిస్తారని ఆయన స్పష్టం చేశారు.

## పురపాలక పరిపాలన, పట్టణాభివృద్ధిశాఖపై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష

ఆయన తెలిపారు. ప్రభుత్వ ఆదాయానికి గండి పడకుండా చర్యలు ఉండాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ కార్యక్రమాల కోసం 10 శాతం ప్రకటన బోర్డులు కేటాయించాలని తెలిపారు. అడ్వర్టైజింగ్ బోర్డుల నుంచి ఏడాదికోసారి ఫీజు వసూలు చేయాలని అన్నారు. పారిశుద్ధ్యంపై ప్రత్యేకదృష్టి : నగరంలో వీధిదీపాల నిర్వహణలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మూడు కార్పొరేషన్లలో పారిశుద్ధ్యంపై ప్రత్యేకదృష్టి సారించాలని అధికారులకు సూచించారు. త్వరలో ప్రతి జోన్‌లో పర్యటిస్తానని వెల్లడించారు. రోడ్లు శుభ్రంగా లేకుంటే అధికారులపై వెంటనే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కమిషనర్లు, జోనల్ కమిషనర్లు పొద్దున్నే ఫీల్డ్‌లో ఉండాలని సీఎం ఆదేశించారు. సీఎస్, సీఎంవో సెక్రటరీ, హెచ్ఎండీఏ కమిషనర్‌తో కలిసి సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష జరిపారు.

## ఆపరేషన్ చేయూత ప్రభావం.. లొంగిపోయిన కీలక మావోయిస్టు

భాగంగా లొంగిపోయే మావోయిస్టులకు ఆర్థిక సహాయం, పునరావాసం, ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతోంది. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన 'ఆపరేషన్ చేయూత' కార్యక్రమం ప్రభావంతో మావోయిస్టులు జనజీవన స్రవంతిలోకి వస్తున్నారు. జనవరి నుంచి ఇప్పటివరకు వివిధ హోదాలకు చెందిన మొత్తం 359 మంది మావోయిస్టు సభ్యులు లొంగిపోయినట్లు జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ వెల్లడించారు. ఈ కార్యక్రమం ద్వారా మావోయిస్టులను హింస మార్గం నుంచి దూరం చేసి, సమాజంలో సాధారణ జీవితం గడపడానికి ప్రభుత్వం సహాయం అందిస్తోంది. పోలీసుల చర్యలు, ప్రభుత్వ పునరావాస విధానాల వల్ల మావోయిస్టు కార్యకలాపాలు తగ్గుముఖం పడుతున్నాయని అధికారులు తెలిపారు.

## కాంగ్రెస్ దాడులకు దిగింది: ఎన్నికల సంఘానికి బీఆర్ఎస్ ఫిర్యాదు

హైదరాబాద్, ఫిబ్రవరి17 : మున్సిపల్ చైర్మన్ల ఎన్నిక సందర్భంగా అధికార పార్టీ కాంగ్రెస్ దాడులకు దిగిందని తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘానికి బీఆర్ఎస్ నేతలు ఇవాళ (మంగళవారం) ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు చేసిన వారిలో బీఆర్ఎస్ నేతలు కొప్పుల ఈశ్వర్, శ్రీనివాస్ గౌడ్, ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ ఉన్నారు. మున్సిపల్ చైర్మన్ ఎన్నికల్లో కాంగ్రెస్ నేతల, కౌన్సిలర్ల దౌర్జన్యం, ఇబ్రహీంపట్నం ఎన్నిక స్టే అంశంపై ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ట్విట్టర్(ఎక్స్) వేదికగా స్పందించారు. బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్కసుమన్‌తో పాటు, పార్టీ నాయకులపై కాంగ్రెస్ గుండాల రాళ్ల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి మున్సిపాలిటీని బీఆర్ఎస్ కైవసం చేసుకున్నా, కౌన్సిలర్లు చైర్మన్ ఎన్నికల్లో పాల్గొనకుండా అడ్డుకొని వాయిదా వేయడం దుర్మార్గమైన చర్య అని అభిప్రాయపడ్డారు. కొందరు పోలీసులు అధికార పార్టీకి తొత్తులుగా మారి, అన్యాయాన్ని ప్రశ్నించిన బీఆర్ఎస్ నాయకులపైనే లాఠీచార్జీకి దిగడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని ఫైర్ అయ్యారు. న్యాయం కోసం నిరసనకు దిగిన ఎమ్మెల్యే కోవ లక్ష్మీ, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌పైనే కేసులు బనాయిస్తామని బెదిరించడాన్ని ఎట్టి పరిస్థితుల్లో సహించమని మాజీ మంత్రి కేటీఆర్ హెచ్చరించారు. అటు జనగామలోనూ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికలో బీఆర్ఎస్‌కి మద్దతు తెలుపుతూ చేయి ఎత్తిన దళిత మహిళా కౌన్సిలర్ పట్ల కాంగ్రెస్ కౌన్సిలర్లు అసభ్యంగా ప్రవర్తించడం చాలా దారుణమని అన్నారు. పంచాయతీ ఎన్నికల నాటి నుంచి మున్సిపల్ ఎలక్షన్స్ దాకా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి డైరెక్షన్‌లో అడుగడుగునా అరాచక పర్వాన్ని సాగిస్తున్న అధికార కాంగ్రెస్‌కి ప్రజాక్షేత్రంలో గుణపాఠం తప్పదని మాజీ మంత్రి కేటీఆర్ హెచ్చరించారు.

## వేగంగా వెళ్తున్న రైలుపై విమానం ల్యాండింగ్.. ఇటలీ పైలట్ అరుదైన ప్రపంచ రికార్డు



విమానయాన చరిత్రలో నిలిచిపోయే ఒక అద్భుతమైన సాహస విన్యాసం తాజాగా టర్కీ వేదికగా జరిగింది. ఇటలీకి చెందిన ప్రముఖ పైలట్, రెడ్ బుల్ అథ్లెట్ డారియో కోస్టా గాలిలో దూసుకెళ్తున్న విమానాన్ని, పట్టాలపై వేగంగా వెళ్తున్న రైలుపై కొన్ని సెకన్ల పాటు ల్యాండ్ చేసి ప్రపంచాన్ని ఆశ్చర్యానికి గురిచేశారు. రెడ్ బుల్ (=వం దీబశ్రీశ్రీ) ఆధ్వర్యంలో టర్కీలోని అఫ్యోంకరాహిసార్‌లో ఈ సాహసమైన ఈవెంట్ జరిగింది. డారియో కోస్టా తన 'జివ్కో ఎడ్జ్ 540' ( 540) విమానంతో దాదాపు 120 కిలోమీటర్ల వేగంతో దూసుకెళ్తున్న కార్గో రైలును వెంబడించారు. ఈ నేపథ్యంలోనే రైలు చివరి కంటైనర్‌పై విమానాన్ని అత్యంత చాకచక్యంగా ల్యాండ్ చేసి , వెంటనే మళ్లీ గాల్లోకి ఎగిరారు. ఈ మొత్తం ఉత్కంఠభరిత ప్రక్రియ కేవలం 50 సెకన్లలోనే పూర్తయినట్లు నిర్వాహకులు చెబుతున్నారు.

# విద్యార్థుల్లో ఒత్తిడి తగ్గించి, శారీరక ఆరోగ్యాన్ని పెంచడమే లక్ష్యం

మొదటి పేజి తరువాయి

జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ కోన నాగబాబు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ శాసన మండలిలో ఆయన మాట్లాడుతూ, ప్రైవేట్ విద్యాసంస్థల విద్యార్థుల కోసం 'కామన్ ప్లే గ్రౌండ్ సిస్టమ్ (సీజీపీఎస్)' అనే వినూత్న విధానాన్ని ప్రవేశపెట్టాలని ప్రతిపాదించారు. ఆటస్థలాలు లేక నాలుగు గోడల మధ్యే చదువుకు అంకితమవుతున్న విద్యార్థుల శ్రేయస్సు కోసం ఈ చర్యలు అత్యవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా నాగబాబు మాట్లాడుతూ, "పిల్లల్లో ఉండే అపారమైన శక్తిని సరైన మార్గంలోకి మళ్లిస్తే వారు ఉత్తమ పౌరులుగా ఎదుగుతారు. వారంలో కనీసం మూడు రోజులైనా వారికి ఫిజికల్ ఫిట్‌నెస్, ఆటలు, ఇతర సహ పాఠ్యాంశ కార్యకలాపాల్లో శిక్షణ ఇవ్వాలి. ముఖ్యంగా ప్రైవేట్ విద్యాసంస్థల్లో చదివే పిల్లలు తీవ్రమైన ఒత్తిడికి గురవుతున్నారు. దీనివల్ల మానసిక, శారీరక ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఒత్తిడి తట్టుకోలేక కొందరు ఆత్మహత్యలకు పాల్పడిన విషాద సంఘటనలు కూడా ఉన్నాయి. ఆటలు ఆడటం వలన ఈ ఒత్తిడి గణనీయంగా తగ్గుతుంది" అని ఆవేదన వ్యక్తం చేశారు. చాలా ప్రైవేట్



విద్యాసంస్థలకు సొంతంగా ఆటస్థలాలు లేవని, ప్రభుత్వ పాఠశాలల్లో మాత్రం విశాలమైన మైదానాలు అందుబాటులో ఉన్నాయని నాగబాబు గుర్తుచేశారు. ఈ నేపథ్యంలో "కామన్ ప్లే గ్రౌండ్ సిస్టమ్"ను అమలు చేయాలని సూచించారు. ఈ విధానం ద్వారా జిల్లా పరిషత్, మునిసిపల్, కార్పొరేషన్ పాఠశాలల్లోని మైదానాలను ప్రైవేట్ విద్యాసంస్థల విద్యార్థులు కూడా ఉపయోగించుకోవచ్చని వివరించారు. దీనికోసం ప్రైవేట్ యాజమాన్యాల నుంచి కనీస రుసుము వసూలు చేయాలని, ఆ మొత్తాన్ని సంబంధిత ప్రభుత్వ పాఠశాలల్లో పారిశుద్ధ్య సిబ్బంది నియామకం, మైదానాల నిర్వహణకు వినియోగించాలని సూచించారు. దీనివల్ల ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థుల మధ్య సత్సంబంధాలు, అవగాహన కూడా పెరుగుతాయని ఆయన పేర్కొన్నారు. శారీరక దృఢత్వం ప్రాముఖ్యతను వివరిస్తూ ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ లను ఆయన ఆదర్శంగా చూపారు. "70 ఏళ్ల వయసులో కూడా ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు ఎంతో చురుకుగా ఉన్నారు. ప్రతిరోజూ యోగా చేస్తూ ఉత్సాహంగా పరిపాలన సాగిస్తున్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ గారు కీలక శాఖల బాధ్యతలు నిర్వర్తిస్తూనే మార్షల్ ఆర్ట్స్ సాధన కొనసాగిస్తున్నారు. ఇటీవల 'టైగర్ ఆఫ్ మార్షల్ ఆర్ట్స్' అనే అంతర్జాతీయ బిరుదు కూడా పొందారు" అని నాగబాబు ప్రశంసించారు. "ఇనుప కండరాలు, ఉక్కు నరాలు కలిగిన యువత ఈ దేశానికి కావాలి" అన్న స్వామి వివేకానంద మాటలను ఉటంకిస్తూ, మన విద్యార్థులను కేవలం పుస్తకాల పురుగులుగా కాకుండా శారీరకంగా, మానసికంగా బలమైన యువతగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత మనపై ఉందని అన్నారు. చదువుతో పాటు ఫిజికల్ ఫిట్‌నెస్, మార్షల్ ఆర్ట్స్, సెల్ఫ్ డిఫెన్స్, యోగా వంటివి పాఠ్యాంశాల్లో భాగం చేసేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ లను సభ ద్వారా కోరుతున్నానని చెబుతూ నాగబాబు తన ప్రసంగాన్ని ముగించారు.

# కేసీఆర్‌ది ఏ జాతి, జాతిపిత ఎలా అవుతారని ఇటీవల రేవంత్ రెడ్డి వ్యాఖ్య

మొదటి పేజి తరువాయి

కేసీఆర్ జాతి గురించి అడుగుతున్నారని, కానీ తెలంగాణ మట్టితో మమేకమైన వారికి, ఉద్యమాల ఉగ్గుపాలు తాగిన వారికి, ఆత్మగౌరవ పోరాటంలో కలిసి నడిచిన వారికి మాత్రమే జాతి అంటే ఏమిటో తెలుస్తుందని అన్నారు. కానీ సమైక్యాంధ్ర సంచులు మోసిన వారికి జాతి గురించి ఏం తెలుస్తుందని అన్నారు. ఇటీవల ఓ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, కేసీఆర్‌ది ఏ జాతి, ఎవరికి జాతిపిత అంటూ వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలపై కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. తెలంగాణలో తెలంగాణ వాదుల జాతి, తెలంగాణ ద్రోహుల జాతులు ఉన్నాయని అన్నారు. "సమైక్యాంధ్రవాదుల సంచులు మోసే సన్నాసులకు జాతి తెలియదు. నీతి తెలియదు. లాఠీ దెబ్బలు తిన్నవారికి, జైళ్లకు వెళ్లిన వారికి, తుపాకీలకు ఎదురొడ్డి నిలబడ్డ వారికి జాతి అంటే, జాతి అస్థిత్వం అంటే ఏమిటో తెలుసు. ఉద్యమకారుల పైకి తుపాకులు తీసుకెళ్లిన ద్రోహులకు జాతి నిర్వచనం ఎలా తెలుస్తుంది. రక్తంలో పౌరుషం ఉంటే, డీఎన్ఏలో ఉద్యమం ఉంటే ఆత్మాభిమానం అనేది ఎక్కడైనా నీ శరీరంలో ఉంటే నీకు జాతి అంటే ఏమిటో, జాతి చరిత్ర అంటే ఏమిటో తెలుస్తుంది. కానీ జై తెలంగాణ నినాదం ఇవ్వడానికే భయపడేవారికి, తెలంగాణ సోయిలేని సన్నాసులకు జాతి విలువ ఎన్నటికీ తెలియదు" అని కేటీఆర్ ధ్వజమెత్తారు. "కొందరు అడుగుతున్నారు నీది ఏ జాతి అని. ఏ జాతికి జాతి పిత అని అడుగుతున్నారు. వారికి నేను సమాధానం చెబుతున్నాను. ఏ జాతి అనే అల్పుడికి నేను చెబుతున్నాను. రాజ్యతంత్రం నడిపిన రుద్రమ జాతి మాది. జల్ జంగల్ జమీన్ అని కొట్లాడిన కొమురంభీం, అస్తిత్వం కోసం అమరులైన సమ్మక్క, సారక్క, కోటల మీద జెండా ఎగురవేసిన బహుజన వీరుడు సర్దార్ సర్వాయిపాపన్న, భూస్వాముల దోపిడి మీద కొట్లాడిన దొడ్డి కొమురయ్య, బరిలో బందూకు పట్టి దేశ్‌ముఖ్‌లను తరిమికొట్టిన వీరనారి చాకలి ఐలమ్మ, సామాజిక విప్లవకారుడు భాగ్యరెడ్డి వర్మ, సిపాయిల తిరుగుబాటు బావుటా ఎగురవేసిన తుర్రెబాజ్ ఖాన్, ప్రాంతం వాడు మోసం చేస్తే ప్రాంతంలోనే ఉప్పుపాతర వేస్తామన్న కాళోజీ, నా తెలంగాణ కోటి రతనాల అన్న



దాశరథి, విద్యార్థి అమరవీరుల జాతి మాది" అని కేటీఆర్ ఉద్ఘాటించారు.

# (ఏఐ) సమ్మిట్ లో నిర్వహణ లోపం వల్ల దేశానికి తలవంపులు

మొదటి పేజి తరువాయి

ఢిల్లీ : దేశ రాజధాని ఢిల్లీలో జరుగుతున్న 'ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్'లో ఏర్పడిన గందరగోళం, నిర్వహణ వైఫల్యాలు మోదీ ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనమని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే విమర్శించారు. దీని వల్ల అంతర్జాతీయ స్థాయిలో మన దేశ ప్రతిష్ఠ దెబ్బతింటోందని ఆరోపించారు. "భారతదేశ డిజిటల్ , ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) సామర్థ్యాలను ప్రపంచానికి చాటి చెప్పేందుకు ఈ సమ్మిట్ ను ఒక గొప్ప వేదికగా ఉపయోగించుకోవాల్సి ఉంది. కానీ మోదీ సర్కార్ పీఆర్ ఆకలి వల్ల తీవ్ర గందరగోళానికి, అస్తవ్యస్త నిర్వహణకు వేదికగా మారింది."

**- మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ అధ్యక్షుడు**

'భారత్ ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ ఐదు రోజులపాటు జరగాల్సి ఉంది. అయితే మొదటి రోజైన సోమవారం ప్రధాని నరేంద్ర మోదీ కేవలం ఫోటోలు ఇవ్వడం కోసం అకస్మాత్తుగా అక్కడకు రావడంతో, వ్యవస్థాపకులు, ప్రదర్శకులు, సందర్శకులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. మోదీ రాకతో ఏర్పడిన ఈ గందరగోళం వల్ల డిజీ యాత్ర



దారుణంగా విఫలమైంది. ప్రదర్శనకు ఉంచిన ఉత్పత్తులు దొంగతనానికి గురయ్యాయి. ఎగ్జిబిటర్స్ కు కనీసం ఆహారం, నీరు అందించలేదు. చివరకు ల్యాప్ టాప్ లు, వ్యక్తిగత ఎలక్ట్రానిక్ పరికరాలను, బ్యాగ్ లను కూడా నిషేధించారు. డిజిటల్, యూపీఐ చెల్లింపులకు బదులుగా కేవలం నగదు రూపంలో మాత్రమే పేమెంట్స్ స్వీకరించారు. స్టార్టప్ ఫౌండర్ల నుంచి భారీ మొత్తంలో వసూలు చేసి కూడా, వారికి కనీస సౌకర్యాలు కూడా కల్పించలేకపోయారు. మోదీ సర్కార్ అసమర్థత కారణంగా మన దేశ అంతర్జాతీయ స్థాయిలో పరాభవాన్ని ఎదుర్కోవాల్సి రావడం అత్యంత దురదృష్టకరం"అని మల్లికార్జున ఖర్గే ఆరోపించారు. ఇలాంటి భారీ స్థాయి డిజిటల్ , టెక్ సమ్మిట్ లను ఎలా నిర్వహించాలో ఏటా నిర్వహించే బెంగళూరు టెక్ సమ్మిట్ (బీటీఎస్ )ను చూసి మోదీ సర్కార్ నేర్చుకోవాలని ఆయన సూచించారు. సమ్మిట్ మోదీ ఫోటో షూట్ లా మారిపోయింది! కాంగ్రెస్ పార్టీ తన అధికారిక ఎక్స్ హ్యాండిల్ లో మోదీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేసింది. "ఏఐ సమ్మిట్ పేరుతో జరిగిన ఈ కార్యక్రమం ప్రధాని మోదీ ఫోటో షూట్ లా మారిపోయింది. ఇందుకోసం ప్రధాన హాల్ ను ఖాళీ చేయించారు. భద్రతా సిబ్బంది సమ్మిట్ కు వచ్చిన వారిపట్ల అసభ్యంగా ప్రవర్తించారు. ఫౌండర్లు తమ వస్తువులు పోయాయని ఫిర్యాదు చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో డబ్బులు కట్టి స్టాల్స్ ర్పాటు చేసుకున్న వారిని అక్కడి నుంచి గెంటేశారు" అని ఆరోపించింది. ఒక టెక్నాలజీ ఈవెంట్ అయ్యుండి కూడా ఇంటర్నెట్ సరిగ్గా లేకపోవడంలో చాలా డెమోలు విఫలమయ్యాయని కాంగ్రెస్ విమర్శించింది. మరీ దారుణంగా ఒక డిజిటల్, టెక్ ఈవెంట్ కు ల్యాప్ టాప్ లను, కెమెరాలను నిషేధించడం విడ్డూరంగా ఉందని పేర్కొంది. చివరికి ఫుడ్ స్టాల్స్ లో కూడా డిజిటల్ పేమెంట్లు చేయడానికి ఒప్పుకోలేదని, కేవలం నగదు రూపంలో డబ్బులు చెల్లించాలని కోరం సిగ్గు చేటని కాంగ్రెస్ విమర్శల వర్షం కురిపించింది.

# భారత్‌తోనే కాదు ప్రపంచ అగ్రగామి క్లస్టర్లతో పోటీపడుతున్నాం

హైదరాబాద్ హైటెక్స్‌లో బయో ఆసియా సదస్సును ప్రారంభించిన సీఎం రేవంత్ - లైఫ్ సైన్సెస్, ఫార్మా రంగ నిపుణులను సత్కరించిన సీఎం - జీనోమ్ వ్యాలీ ఎక్సలెన్స్ అవార్డును బ్రూస్ లెవిన్‌కు అందించిన రేవంత్‌రెడ్డి

గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లకు హైదరాబాద్ గమ్యస్థానంగా మారిందని సీఎం రేవంత్ రెడ్డి ఉద్ఘాటించారు. 23 సంవత్సరాల క్రితం బయో ఆసియా ప్రారంభమైనప్పుడు హైదరాబాద్ అంటే చార్మినార్, బిర్యానీ, ఔషధ తయారీ, సాఫ్ట్‌వేర్ నగరం అన్న గుర్తింపు ఉండేదని, ప్రస్తుతం ప్రపంచ వ్యాక్సిన్ తయారీ కేంద్రంగా మారిందని అన్నారు. హైదరాబాద్ హైటెక్స్ వేదికగా జరగుతున్న బయో ఆసియా సదస్సును రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. రెండు రోజుల పాటు జరిగే ఈ సదస్సులో పలు సంస్థలతో ఒప్పందాలు జరగనున్నాయి. తెలంగాణ రైజింగ్ 2047 విజన్‌ను ప్రకటించాం : లైఫ్ సైన్సెస్, ఫార్మా, మెడ్ టెక్ రంగాల వేదిక ఆయిన బయో ఆసియా సదస్సు సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభమైంది. ఫార్మా, లైవ్ సెన్సెస్ రంగంలో దేశ విదేశాలకు చెందిన సీఈఓలు శాస్త్రవేత్తలు, నిపుణులు సమ్మిట్‌లో పాల్గొన్నారు. ముందస్తు విజన్, ప్రభుత్వ పాలసీలతో రాష్ట్ర అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని రేవంత్ రెడ్డి అన్నారు. గత రెండు సంవత్సరాల్లోనే లైఫ్ సైన్సెస్ రంగంలో 73 వేల కోట్ల పెట్టుబడులు వచ్చాయని తెలిపారు. ఇటీవల తెలంగాణ రైజింగ్ 2047 విజన్‌ను ప్రకటించామని, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగడం లక్ష్యమని, భారత్‌తోనే కాదు ప్రపంచ అగ్రగామి క్లస్టర్లతో పోటీపడుతున్నామని వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర ఎదుగుదలలో మీరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. "హైదరాబాద్ ప్రపంచ వ్యాక్సిన్ తయారీ కేంద్రంగా నిలిచింది. రెండేళ్లలో జీవవిజ్ఞాన రంగంలో రూ.73 వేల కోట్లకు పైగా పెట్టుబడులు. ఇటీవల దావోస్‌లో కొత్త లైఫ్ సైన్సెస్ పాలసీ ప్రకటించాం. ప్రపంచస్థాయి పరిశోధన, ఆవిష్కరణలకు 'వన్-బయో' ప్రారంభించాం. ఇటీవల తెలంగాణ రైజింగ్ 2047 విజన్‌ను ప్రకటించాం. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగడం లక్ష్యం. హైదరాబాద్‌లో పెట్టుబడులు పెట్టి జీసీసీలను స్థాపించాలి. ప్రభుత్వం, శాస్త్రవేత్తలు, యువత మీ విజయ భాగస్వాములుగా ఉంటారు. హైదరాబాద్ ప్రపంచ జీవవిజ్ఞాన రాజధానిగా ఎదుగుతుంది."- రేవంత్ రెడ్డి, సీఎం ప్రపంచ ఆరోగ్య భద్రతకు తెలంగాణ దోహదపడుతోందని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. మెడికల్ టూరిజం పాలసీతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకొస్తోందని, అతి తక్కువ ధరలతో అత్యాధునిక చికిత్సలు అందుతున్నందున 40 దేశాలకు పైగా ప్రజలు చికిత్స కోసం హైదరాబాద్‌కు వస్తున్నారని తెలిపారు. "ఫార్మా రంగంలో హైదరాబాద్ అగ్రగామిగా ఉంది. హైదరాబాద్ కేంద్రంగా 14 బిలియన్ వ్యాక్సిన్ల ఉత్పత్తి. ప్రపంచ ఉత్పత్తిలో మూడో వంతు ఇక్కడే తయారవుతున్నాయి. ప్రపంచ ఆరోగ్య భద్రతకు తెలంగాణ దోహదపడుతోంది. తెలంగాణ బలం పరిశోధన, ఆవిష్కరణ కేంద్రాలకే పరిమితం కాదు. గ్లోబల్ హెల్త్ కేర్ డెస్టినేషన్‌గా హైదరాబాద్ నిలుస్తోంది. సంక్లిష్ట హృద్రోగ, ఐవీఎఫ్, మోకీళ్ల మార్పిడి చికిత్సలు జరుగుతున్నాయి. అతి తక్కువ ధరలతో అత్యాధునిక చికిత్సలు అందుతున్నాయి."- శ్రీధర్‌బాబు, మంత్రి హైదరాబాద్‌లో ప్రత్యేక ఇన్నోవేషన్ హబ్ : హైదరాబాద్‌లో పెట్టుబడులు పెట్టాలనుకునే సంస్థలకు రాష్ట్ర ప్రభుత్వం అవసరమైన అన్ని విధాల సహకారం అందించేందుకు కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టంగా చెప్పారు. ఇప్పటికే అనేక ప్రముఖ లైఫ్ సైన్సెస్ సంస్థలు హైదరాబాద్ నగరం గ్లోబల్ కెపబిలిటీ సెంటర్లు (జీసీసీఎస్ ) స్థాపించాయని ఆయన పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో, భవిష్యత్తు దృష్ట్యా భారత్ ఫ్యూచర్ సిటీలో జీసీసీల కోసం ప్రత్యేక జోన్‌ను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ప్రతిపాదించారు. ముఖ్యంగా అంతర్జాతీయ లైఫ్ సైన్సెస్ సంస్థల ఇన్నోవేషన్ సెంటర్ల స్థాపనకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. హైదరాబాద్ హైటెక్స్ వేదికగా జరుగుతున్న బయోఏసియా -2026 సదస్సు సందర్భంగా పలు అంతర్జాతీయ జీవ విజ్ఞాన సంస్థల ఉన్నతాధికారులు, ప్రతినిధులు సీఎం రేవంత్ రెడ్డితో పాటు ఐటీ మంత్రి శ్రీధర్‌బాబును కలిసి పెట్టుబడులపై చర్చించారు. ఈ భేటీలో పలు సంస్థలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయి. ఒపెల్లా హెల్త్‌కేర్ అనే గ్లోబల్ కన్స్యూమర్ హెల్త్‌కేర్ సంస్థ 42,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో జీసీసీ కార్యకలాపాలను విస్తరించుతూ వచ్చే ఏడాదిలో 500 ఉద్యోగాలను సృష్టించనుంది. అనే సంస్థ, జీనోమ్ వ్యాలీలో అత్యాధునిక బీఎస్ ఎల్ -3 టీకా తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేయనుంది. ఈ కేంద్రం కోళ్లు, పశువులు, పందులు జలచరాల కోసం టీకాలు తయారు చేస్తోంది. ట్రైడెన్స్ ఇంక్ సంస్థ, హైదరాబాద్‌లో ప్రత్యేక ఇన్నోవేషన్ హబ్‌ను ఏర్పాటు చేస్తోంది. ఈ కేంద్రం ఏఐ ఆధారిత ఆరోగ్య సంరక్షణ మరియు లైఫ్ సైన్సెస్ విశ్లేషణలపై దృష్టి సారించనుంది. ఈ కేంద్రం సుమారు 18,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉండి, సంస్థ యొక్క గ్లోబల్ కార్యకలాపాలకు మద్దతు అందిస్తుంది. =×ౡతీశీజూవశ్రీశ్రీఖౌ (=×ఖా) సంస్థ, హైదరాబాద్‌లోని జీనోమ్ వ్యాలీలో భారత లైఫ్ సైన్సెస్ రంగాన్ని బలోపేతం చేసే లక్ష్యంతో కొత్త భారీ లైఫ్ సైన్సెస్

# సంపాదకీయం

## అమరావతే అక్షయ పాత్ర

ఎప్పటికీ తరగని ఆహారాన్నిచ్చే దైవికమైన పాత్రను అక్షయ పాత్ర అంటారు. పాండవులు వనవాసంలో ఉన్నప్పుడు ఎంత మంది ఆకలినైనా తీర్చేందుకు ధర్మరాజు వరంగా అడిగితే, సూర్యభగవానుడు అక్షయ పాత్రను ప్రసాదించాడట. పురాణ కథను కాసేపు పక్కన పెడితే, ఆధునిక ప్రపంచంలో ఆంధ్రప్రదేశ్‌కు సరిగ్గా అలాంటి అక్షయ పాత్ర అమరావతే! అవకాశాలను అందిపుచ్చుకోవటం, ప్రతికూల పరిస్థితులను కూడా అనుకూలంగా మలచుకోవటంలో ముఖ్యమంత్రి చంద్రబాబుది అందెవేసిన చెయ్యి. నిజానికి రాజధాని అంటే అసెంబ్లీ, సచివాలయం, హైకోర్టు, ఐఏఎస్, ఐపీఎస్ పరిపాలనా కార్యాలయాలు. ఏ ముఖ్యమంత్రయినా ఇంతకు మించి ఆలోచన చేయరు. విభజన చట్టం ద్వారా కేంద్ర ప్రభుత్వం ఇలాంటి ప్రధాన పాలనా అంగాలకే ఆర్థిక సహాయం అందిస్తుంది. కానీ చంద్రబాబు రాజధానిని పరిపాలనా కేంద్రంగా మాత్రమే చూడలేదు, దానిని ఆధునిక నగరంగా భావించారు. రాష్ట్రానికి ఆర్థిక వనరుగా, రాష్ట్ర భవిష్యత్తుకు చూడచక్కని మహానగరంగా ఉండాలన్నది చంద్రబాబు సంకల్పం. అందుకు అనుగుణంగానే రాష్ట్ర నడిబొడ్డున రాజధాని నిర్ణయం చేశారు. రైతుల నుంచి 34,348 ఎకరాలను భూ సమీకరణ పద్ధతిలో సేకరించారు. రాజధానికి రైల్వే, విమాన, ప్రధాన రహదారి కనెక్టివిటీ సౌకర్యాలతో పాటు వందేళ్ళు గడిచినా తాగునీటికి కటకట లేకుండా కృష్ణా తీరాన్ని ఎంపిక చేశారు. నదీ పరివాహక ప్రాంతాల్లో మానవ జీవన నాగరికత, అభివృద్ధిని ఇతివృత్తంగా భావించారు. రాజధాని లేని ఆంధ్రప్రదేశ్‌కు ఆ ఆవశ్యకతను గుర్తించి రైతులు పూర్తిగా సహకరించి, భూముల్ని ప్రభుత్వానికి ఇచ్చేశారు. ప్రధాన ప్రతిపక్ష పార్టీ అడ్డుపుల్లలు వేసినా, ముఖ్యమంత్రి అంటే ఇష్టం లేని 'మేధావులు' అమరావతిపై విషం చిమ్మినా పట్టువదలని విక్రమార్కుడిలా ముందుకు నడిచారు. అన్ని అడ్డంకులను అధిగమించి 201719లోనే పరిపాలనకు సంబంధించిన ప్రధాన అంగాలను పూర్తిచేసి పాలన చేపట్టారు. రాష్ట్రానికి కొత్త రాజధానిగా అమరావతిని భారతావనిపై నిలబెట్టారు. 2019లో రాజధాని యజ్ఞానికి ఊహించని రీతిలో విఘాతం ఏర్పడింది. అమరావతిని అన్నం గిన్నెగా భావించేందుకు ఇష్టం లేని ముఖ్యమంత్రి అధికారంలోకి వచ్చారు. అమరావతి అభివృద్ధి చెందితే చంద్రబాబు సంకల్పం నెరవేరినట్టే అని దిగులుపడ్డారాయన. అమరావతిని అంతం చేసేందుకు 'మూడు రాజధానులు' అనే వితండవాదాన్ని తెరపైకి తెచ్చారు. మూడు ప్రాంతాల ప్రజల్ని ఊహాలోకాల్లో తిప్పారు. అందుకోసం అక్షయ పాత్రకు కొత్త పేర్లు పెట్టి దుమ్ము, ధూళి నింపి దాని ఔన్నత్యాన్ని మట్టితో కప్పెట్టేలా యుద్ధం చేశారు. వెరసి భూములు దానం చేసిన రైతులు కష్టాలు పడ్డారు. చెరసాలల్లో పడ్డారు. 1631 రోజుల చారిత్రకమైన ఉద్యమ బాట పట్టారు. సువర్ణలిఖిత చరిత్రను రాశారు. ఫలితంగా 2024 అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు అమరావతికి రక్షణగా నిలబడ్డారు. రాజధానిపై కత్తి కట్టిన వాళ్ళను అధికారం నుంచి గద్దె దింపారు. 2024 నుంచి అమరావతి పునరుజ్జీవన సంకల్పం మొదలైంది. పనులు వేగంగా జరగడానికి శ్రీకారం చుట్టారు. చీకటి పాలనకు నకళ్ళుగా ఉన్న అడవిని తొలుత నరికి శుభ్రం చేశారు. ఎన్జీవో, గెజిటెడ్ అధికారుల నివాస టవర్లు, అంతర్గత రహదారులు, డ్రైనేజీ వ్యవస్థ మౌలిక సదుపాయాల కల్పన చేపట్టారు. నాలుగువేల మంది ప్రభుత్వ ఉద్యోగుల గృహాలకు రూపకల్పన చేశారు. కొండవీటి వాగు, పాలవాగు వరద నియంత్రణ పనులు చేపట్టారు. శాఖమూరు, కృష్ణాయపాలెం, నీరుకొండ ప్రాంతాల్లో రిజర్వాయర్ల నిర్మాణం జరుగుతోంది. రూ.250 కోట్లతో రాజధాని పరిపాలనా కేంద్రం సీఆర్‌డీఏ భవనం అందుబాటులోకి తెచ్చారు. రూ.2,245 కోట్ల కేంద్రం నిధులతో 57 కిలోమీటర్ల రైల్వేలైన్ అమరావతికి అనుసంధానం జరుగుతోంది. రూ.250 కోట్లతో అతిపెద్ద ఎక్స్ఎల్ఆర్ఐ ఏర్పాటు, జాతీయ న్యాయ విశ్వవిద్యాలయం, జాతీయ విద్యాలయాలు, అంతర్జాతీయ విమానాశ్రయం, క్రీడా నగరం, టూరిజం, 4 స్టార్ హోటళ్ళ పనులు చకచకా జరుగుతున్నాయి. రూ.212 కోట్లతో రాజ్‌భవన్, రూ.16 వేల కోట్లతో 70 మీటర్ల నుంచి 140 మీటర్ల వరకు ఔటర్ రింగ్ రోడ్డు, సీడ్ యాక్సెస్ రోడ్డు విస్తరణ వేగం పుంజుకుంది. రూ.150 కోట్లతో ప్రపంచ స్థాయి గ్రంథాలయం ఏర్పాటవుతున్నది. రూ.369 కోట్లతో ఎల్ అండ్ టీ కన్‌స్ట్రక్షన్ స్కిల్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్, రూ.99.62 కోట్లతో క్వాంటమ్ సెంటర్, రూ.260 కోట్లతో శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ విస్తరణ పనులతో పాటు 15 జాతీయ బ్యాంకుల ప్రాంతీయ కార్యాలయాలకు ఏకకాలంలో శంకుస్థాపనలు జరిగాయి. దీని ద్వారా రూ.1320 కోట్ల పెట్టుబడులు, 6541 మందికి ఉద్యోగాల భర్తీ. రూ.80 కోట్లతో తపాలా శాఖ ప్రాంతీయ కార్యాలయం, కాగ్ కార్యాలయం, నేషనల్ ఫోరెన్సిక్ సైన్స్ యూనివర్సిటీ, నేచురోపతి ఇన్‌స్టిట్యూట్ ఏర్పాటు వంటి ప్రణాళికలు ఆచరణ రూపంలోకి వచ్చాయి. అమరావతి బంతిపూల తోటల్లో క్వాంటమ్ వాలీ పూసింది. బిట్స్ పిలానీ సువాసనలు వచ్చాయి. ఆధునిక ప్రపంచ అమరావతి నగరీకరణలో ఎలాంటి అద్భుతమైనా జరగొచ్చు. ఎలాంటి అభివృద్ధి కోణాన్నైనా చూడొచ్చు. వీటన్నింటికీ ఏకైక కారణం లాండ్ బ్యాంక్. దేశంలోని ఏ రాష్ట్రానికి లేని భూ సంపద ఒక్క అమరావతిలోనే ఉంది.

## ఏఐ లక్ష్యం ప్రజాహితం కావాలి!



ఏఐతో సృష్టించిన చిత్రాలు, శబ్దాలు, సమాచారానికీ, వాస్తవ కంటెంట్‌కూ మధ్య తేడా తగ్గిపోవడం పలు సమస్యలకు కారణమవుతోంది. అందుకని కంటెంట్ సృష్టి, పంపిణీలో పౌరులు, కంపెనీలు బాధ్యతగా ప్రవర్తించేలా చూడటానికి కేంద్రం ఐటీ నిబంధనలకు ఇటీవలే కొన్ని సవరణలు చేసింది. ఈ నియమావళి వచ్చే శుక్రవారం నుంచి అమల్లోకి రానుంది. ఏఐ ప్రభావంపై అంతర్జాతీయ శిఖరాగ్ర సభకు భారత్ ఆతిథ్యమిస్తున్న వేళ ఏఐ దుర్వినియోగాన్ని కట్టడిచేసే కొత్త నియమాలు అమల్లోకి వస్తుండటం విశేషం. ప్రజల నమ్మకం, ఆదరణలను చూరగొంటూ, బాధ్యతగా ఏఐని ఉపయోగించాలని భారత్ ఆశిస్తోంది. తాను నిర్వహిస్తున్న ఏఐ శిఖరాగ్ర సభకు తదనుగుణమైన మార్గదర్శక సూత్రాలను రూపొందించింది. ఏఐ ప్రభావ సభలో చర్చిస్తున్న సూత్రాల్లో 'ప్రజాహితం' ఒకటి. ఏఐని మానవ ప్రగతి కోసమే ఉపయోగించాలని ఆ సూత్రం నిర్దేశిస్తోంది. ప్రజల గౌరవ మర్యాదలకు భంగం కలగకుండా ఏఐని మానవాళి ఉమ్మడి ప్రయోజనాల కోసం భద్రంగా, విశ్వసనీయంగా ఉపయోగించాలని పేర్కొంటోంది. ఏఐ పర్యవేక్షణలో అన్ని దేశాలూ పాలుపంచుకోవాలనీ, అన్ని జాగ్రత్తలూ తీసుకోవాలని ఏఐ శిఖరాగ్ర సభ కార్యాచరణ సూత్రాలు నిర్దేశిస్తున్నాయి. ఏఐని సృజనాత్మక కార్యకలాపాలకు, ఉత్పాదకత వృద్ధికే కాకుండా వ్యక్తులకూ, సమాజానికీ హాని కలిగించేలా వాడటం ఈ మధ్యకాలంలో ఎక్కువవుతోంది. ఏఐని ఇలా ద్వంద్వ ప్రయోజనాలకు వాడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిందే. తదనుగుణంగా కార్యాచరణ మొదలుపెట్టిన చాలా కొద్ది దేశాల్లో భారత్ కూడా ఉంది.

### నవీకరణ సాధనంగా...

ఏఐ వల్ల లాభనష్టాలనేవి వినియోగించే సందర్భంపై ఆధారపడి ఉంటాయి. ఉదాహరణకు ఉత్పాదకత విషయంలో ఏఐ వాడకం ఎన్నో ప్రయోజనాలను అందించినా– సమాచార సాధనాలు, విద్య, వైద్యం, పోలీసు విభాగాల్లో సమస్యాత్మకంగా పరిణమించవచ్చు. భారత ప్రభుత్వం ఏఐని ఆధునిక సాధనంగా ఉపయోగిస్తూనే, పౌరుల హక్కులకు భంగం కలగని రీతిలో దాన్ని వినియోగించడానికి నిబంధనలను తీసుకొస్తోంది. నకిలీలు, అసలైనవాటి మధ్య తేడాను గుర్తుపట్టలేనంతగా ఏఐతో కృత్రిమంగా తయారు చేసిన కంటెంట్, డీప్‌ఫేక్ ఆడియో, వీడియోలు నేడు విరివిగా పంపిణీ అవుతున్నాయి. దీన్ని కట్టడి చేయడానికి ఐటీ (మధ్యవర్తులకు మార్గదర్శకాలు, డిజిటల్ మీడియా నైతిక ప్రమాణాల కోడ్) నియమావళి ఇకపై బాగా ఉపకరించనుంది. 2021నాటి నిబంధనలకు తగిన సవరణలు చేసి అమలులోకి తెస్తున్న ఈ నియమావళి "కృత్రిమంగా ఉత్పన్నం చేసిన సమాచారం(ఎస్‌జీఐ)" అంటే ఏంటో స్పష్టంగా నిర్వచించింది. సాధారణ డిజిటల్ ఎడిటింగ్, సృజనాత్మక అభివ్యక్తికి కంటెంట్ తయారు చేయడం వంటివి ఎస్‌జీఐ పరిధిలోకి రావు. విద్యాబోధన కోసం ఆడియో, వీడియోలతో తయారు చేసే కంటెంట్, రోజువారీ వృత్తి వ్యాసంగాల్లో భాగంగా చేసే డిజిటల్ ఎడిటింగ్, పత్రాలకు మెరుగులు దిద్దడానికి చేసే ఎడిటింగ్ వంటివీ ఎస్‌జీఐ కిందకు రావు. దురుద్దేశంతో ఏఐని ఉపయోగించి చేసే కంటెంట్ సృష్టి, ఎడిటింగ్‌లను మాత్రమే ఎస్‌జీఐగా పరిగణిస్తారు. ఫలానా కంటెంట్‌ను, ఏఐని ఉపయోగించి తయారు చేసినట్లు డిజిటల్ వేదికలు స్పష్టంగా ప్రకటించాలని కొత్త నియమావళి నిర్దేశిస్తోంది. అలాగే కంటెంట్ ఆన్‌లైన్‌లో పంపిణీ అవుతున్నప్పుడు అది ఏఐదా అని గుర్తించడానికీ, దాని మూలాన్ని తెలుసుకోవడానికీ మెటా డేటా, వాటర్ మార్కింగ్ సాంకేతికతలను ఉపయోగించాలని కూడా ఈ నిబంధనావళి పేర్కొంటోంది. ఇలా జనరేటివ్ ఏఐకి పారదర్శకతను తీసుకురావడం ఆహ్వానించ దగ్గ పరిణామం. ఫలానా కంటెంట్ ఏఐతో రూపొందించినదని తెలిస్తే వినియోగదారులు జాగ్రత్తపడతారు. ఏఐ సాయంతో సృష్టించిన కంటెంట్‌ను అప్‌లోడ్ చేసేవారు అది కృత్రిమమని ప్రకటించాలి. డిజిటల్ వేదికలు తాము పంపిణీ చేయబోయే కంటెంట్ అసలుదా, నకిలీయా అనేది తనిఖీ చేసుకుని, ఆ సంగతిని బహిరంగంగా ప్రకటించాలి. ఇలా వ్యక్తులు, సంస్థలూ జవాబుదారీతనంతో వ్యవహరించాల్సిన తరుణం ఆసన్నమైంది. వినోదం, వ్యంగ్యం లేదా సృజనాత్మక అభివ్యక్తికి ఏఐ సాధనాలతో ప్రయోగాలు చేసేవారు తప్పుడు సమాచారాన్ని వ్యాపింపజేస్తే చట్టం శిక్షిస్తుందని గ్రహించాలి. అలాగే కంటెంట్ సృష్టికర్తకూ వినియోగదారులకూ మధ్యవర్తులైన డిజిటల్ వేదికలు అవాంఛనీయ కంటెంట్ వ్యాపించకుండా తగిన సాంకేతిక జాగ్రత్తలు తీసుకోవాలి. హానికరమైన కృత్రిమ కంటెంట్‌ను; అశ్లీల వీడియోలు, చిత్రాలను, బాలలపై లైంగిక అకృత్యాలు, డీప్‌ఫేక్‌ల పంపిణీని ముందే అడ్డుకునేలా చర్యలు తీసుకోవాలి. ఏఐని ఇలాంటి అవాంఛనీయ కార్యకలాపాలకు వినియోగిస్తే చట్టపరమైన చిక్కులు తప్పవని యూజర్లను తరచూ హెచ్చరించాలని కూడా తాజా మార్గదర్శకాల్లో పేర్కొన్నారు. ఇలాంటి కంటెంట్‌ను తొలగించాలని అధికారులు కోరితే సత్వరమే స్పందించాలి.

### వ్యవస్థాగత నియంత్రణ దిశగా...

కృత్రిమ కంటెంట్‌పై ఫిర్యాదులు వస్తే వెంటనే పరిష్కరించాలని సవరించిన ఐటీ నిబంధనలు నిర్దేశిస్తున్నాయి. అవాంఛనీయ కంటెంట్‌ను పసిగట్టి తొలగించిన సందర్భాల్లో ఆయా డిజిటల్ వేదికలు చట్టపరంగా బాధ్యులు కాబోవని కూడా కొత్త నిబంధనలు భరోసా ఇస్తున్నాయి. యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్, ఎక్స్ వంటి సామాజిక మాధ్యమ దిగ్గజాలు... డాల్ ఇ, గ్రోక్ వంటి ఏఐ జనరేటివ్ సాధనాలపై ఈ సవరించిన ఐటీ నిబంధనల ప్రభావం ఎక్కువగా ఉండనుంది. వినియోగదారులు, కంటెంట్ సృష్టికర్తల మధ్య తేడా చెరిగిపోతున్న ఈ రోజుల్లో నైతిక ప్రమాణాలను పాటించడం తప్పనిసరి అని ఐటీ నిబంధనలు స్పష్టం చేస్తున్నాయి. ఇక ఏఐ నియంత్రణకు స్వతంత్ర సంస్థ ఏర్పాటుపై ప్రభుత్వం దృష్టి కేంద్రీకరించాలి. ఐరోపా సమాఖ్య(ఈయూ) ఏఐ చట్టం ఇలాంటి సంస్థ ఏర్పాటును నిర్దేశిస్తోంది. పౌరుల భద్రత, హుందాతనం, విశ్వసనీయతలకు భంగం కలగని రీతిలో కృత్రిమ మేధను ప్రోత్సహించాలి. ఈ దిశగా చర్యలు తీసుకోవడంపై ఏఐ అంతర్జాతీయ శిఖరాగ్ర సభ దృష్టిపెట్టాలి.

## వంటనూనెల్లో ఆత్మనిర్భర్ దిశగా తెలంగాణ..ఆయిల్ పామ్ నిశ్శబ్ద విప్లవం!

భారతదేశ ఆర్థిక వ్యవస్థలో వంట నూనెల దిగుమతి భారం ఒక తీరని లోటుగా మారుతోంది. ఏటా సుమారు రూ. 1.5 లక్షల కోట్ల విదేశీ మారక ద్రవ్యాన్ని మనం కేవలం పామ్ ఆయిల్ దిగుమతుల కోసమే వెచ్చిస్తున్నాం. ఈ నేపథ్యంలో, దేశాన్ని వంట నూనెల రంగంలో 'ఆత్మనిర్భర్' గా మార్చేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకమైన నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్స్‌ను ప్రవేశపెట్టాయి..

### ఏపీ బడ్జెట్... ఓ సంకల్ప పత్రం!

ఈ లక్ష్య సాధనలో తెలంగాణ రాష్ట్రం, ముఖ్యంగా ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ ఒక నిశ్శబ్ద విప్లవానికి నాంది పలికింది. తెలంగాణ ప్రభుత్వం వంట నూనెల దిగుమతి భారాన్ని తగ్గించే లక్ష్యంతో ఆయిల్ పామ్ సాగును ఉద్యమంలా ముందుకు తీసుకెళ్తోంది. కేవలం సాగుకే పరిమితం కాకుండా, దానిని పారిశ్రామికాభివృద్ధితో అనుసంధానించటం ద్వారా రాష్ట్ర గ్రామీణ ఆర్థిక వ్యవస్థను సమూలంగా మారుస్తోంది. ఆయిల్ పామ్ సాగు కేవలం పొలాల్లోనే కాకుండా, పరిశ్రమల స్థాపనలోనూ కీలక పాత్ర పోషిస్తోంది. పండించిన గెలలను (ఖీఖీదీ) తక్షణమే ప్రాసెస్ చేయాల్సి ఉండటంతో, ప్రతి సాగు జోన్‌లో ప్రాసెసింగ్ మిల్లుల నిర్మాణం యుద్ధ ప్రతిపాదికన జరుగుతోంది. ఉపాధి విషయానికి వస్తే ఒక్కో ప్రాసెసింగ్ యూనిట్ ద్వారా వందలాది మందికి నేరుగా, వేలాది మందికి పరోక్షంగా ఉపాధి లభిస్తోంది.

### గిగ్ వ్యవస్థ ఉపాధికి పరిష్కారమేనా..?

### మారిన సాగు ముఖచిత్రం!

ఒకప్పుడు ఆయిల్ పామ్ అంటే కేవలం కోస్తా తీర ప్రాంత పంట అనే అపోహ ఉండేది. కానీ నేడు తెలంగాణలోని ఉమ్మడి ఖమ్మం జిల్లా, మహబూబాబాద్, జనగామ, సిద్దిపేట, వనపర్తి, జోగులాంబ గద్వాల్, నారాయణపేట, సూర్యాపేట వంటి జిల్లాల్లో ఈ పంట ఆశాజనకమైన ఫలితాలను ఇస్తోంది. క్షేత్రస్థాయిలో మేము గమనించిన ప్రధాన మార్పు 'ప్రభుత్వ భరోసా'. గతంలో కొన్ని ప్రైవేటు కంపెనీల వైఫల్యాల వల్ల రైతుల్లో నెలకొన్న అపనమ్మకాన్ని తొలగించి, ఆయిల్ ఫెడ్ నేరుగా రంగంలోకి దిగడం సాగు విస్తరణకు బలమైన ఊతాన్నిచ్చింది. ఈ విప్లవం విజయవంతం కావడం వెనుక వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, టీజీ ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డిల సమన్వయం కీలకమైంది. ప్రతి జిల్లాలో ప్రాసెసింగ్ యూనిట్లు ఉండాలన్నది మంత్రి ఆశయం. ప్రైవేటు కంపెనీలు జాప్యం చేస్తే, ఆ జోన్లను రద్దు చేసి ప్రభుత్వ సంస్థ అయిన ఆయిల్ ఫెడ్‌కు అప్పగిస్తామని ఆయన కఠినంగా వ్యవహరిస్తూ, పనులను వేగవంతం చేస్తున్నారు.. ఆయిల్ ఫెడ్ చైర్మన్ హోదాలో క్షేత్రస్థాయిలో ఉమ్మడి 10 జిల్లాల్లో పది లక్షల ఎకరాల సాగు లక్ష్యంతో రైతుల్లో నమ్మకాన్ని నింపుతున్నారు. ఉమ్మడి పది జిల్లాలలో 10 లక్షల ఎకరాల సాగు లక్ష్యంతో విస్తృత ప్రచారం నిర్వహిస్తూ, రైతులకు సాంకేతిక ఆర్థిక భరోసాను అందిస్తున్నారు.



### భారతరత్న... గాడ్సేకి వద్దా?

గణాంకాలు – లాభదాయకత

ఆయిల్ పామ్ రైతుకు ఒక రకంగా 'పెన్షన్' వంటి పంట. సంప్రదాయ పంటలతో పోలిస్తే ఇది అత్యధిక ఆదాయాన్నిస్తుంది. ఒక ఎకరా తోట ద్వారా ఏడాదికి సగటున (ప్రారంభంలో 6 నుంచి ఆ పైన) 10 నుండి 12 టన్నుల గెలల దిగుబడి వస్తుంది. ప్రస్తుతం టన్ను ధర సుమారు ₹20,456- (జనవరి 2026 నాటికి) ఉంది. అంటే, ఎకరాకు అన్ని ఖర్చులు పోను ఏడాదికి ₹1.5 లక్షల నుండి ₹2 లక్షల నికర ఆదాయం రైతుకు లభిస్తుంది. సూక్ష్మ నీటి పారుదల ద్వారా ఇతర పంటల కంటే 40% నీటిని ఆదా చేయవచ్చు.

### ఏజెన్సీ డీఎస్సీ నిర్వహించండి!

### నర్మెట్ట.. ఒక సాంకేతిక మైలురాయి

సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెట్ట వద్ద ఆయిల్ ఫెడ్ నిర్మించిన ప్రాసెసింగ్ మిల్లు తెలంగాణ గర్వించదగ్గ సాంకేతిక అద్భుతం. సుమారు ₹300 కోట్ల వ్యయంతో నిర్మించిన ఈ మిల్లు ఆరంభ దశలో గంటకు 30 మెట్రిక్ టన్నుల గెలలను క్రష్ చేసే సామర్థ్యం కలిగి ఉంది, దీనిని భవిష్యత్తులో 60 టీౌ కి విస్తరించే అవకాశం ఉంది. ఇది 'జీరో వేస్ట్' టెక్నాలజీతో పని చేస్తుంది. ఇక్కడ వెలువడే వ్యర్థాల నుండి విద్యుత్ ఉత్పత్తి (జశీ-స్త్రవఅవతీఙఅశీఅ), సేంద్రియ ఎరువుల తయారీ కేంద్రాలు కూడా అనుసంధానించబడి ఉన్నాయి. ఇది రైతులకు స్థానికంగానే మార్కెటింగ్ భరోసాను కల్పిస్తోంది.

### ప్రత్యేకతలు.. రాయితీ..

ఇందులో 4 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి కేంద్రం, అత్యాధునిక రిఫైనరీ మరియు నీటి పునర్వినియోగం వంటి సౌకర్యాలు ఉన్నాయి. ఇది సిద్దిపేటతో పాటు యాదాద్రి భువనగిరి, జనగామ, మహబూబాబాద్, గద్వాల్, నారాయణపేట జిల్లాల రైతులకు కూడా ప్రయోజనం చేకూ ర్చనుంది. గతంలో ఎదురైన చేదు అనుభవాలను దృష్టిలో ఉంచుకుని, ఇప్పుడు ప్రభుత్వం ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆయిల్ పామ్ రీసెర్చ్ ధృవీకరించిన మేలురకం మొక్కలను మాత్రమే సరఫరా చేస్తోంది. ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ రైతులకు 100%, ఇతరులకు 90% డ్రిప్ రాయితీనిస్తోంది. అలాగే, మొక్కలు నాటిన మొదటి నాలుగేళ్లలో నిర్వహణ కోసం ఎకరానికి సుమారు ₹2,000 వరకు రాయితీ నేరుగా రైతుల ఖాతాల్లోకి జమ చేయబడుతోంది.

### ముగింపు..

తెలంగాణను 'ఆయిల్ పామ్ హబ్'గా మార్చాలన్న ప్రభుత్వ సంకల్పానికి ఉత్తర తెలంగాణ, దక్షిణ తెలంగాణ జిల్లాల రైతులు అద్భుతంగా స్పందిస్తున్నారు. ప్రైవేటు సంస్థ ల వైఫల్యం తర్వాత పగ్గాలు చేపట్టిన ఆయిల్ ఫెడ్, నర్మెట్ట, బీచుపల్లి ఫ్యాక్టరీల ఏర్పాటు ద్వారా పారిశ్రామిక తోడ్పా టును అందిస్తోంది. జర్నలిజం సమాచారాన్ని విశ్లేషిస్తే, లైజనింగ్ వ్యవస్థ దాన్ని అమలులోకి తెస్తుంది. ఈ రెండింటి సమన్వయంతో తెలంగాణ రైతు పాలిట ఆయిల్ పామ్ సాగు నిజమైన 'అక్షయ పాత్ర'గా నిలవబోతోంది.

## ఏపీ బడ్జెట్... ఓ సంకల్ప పత్రం!

ఆంధ్రప్రదేశ్ 202627 బడ్జెట్ మరియు అభివృద్ధి వ్యూహాలు ఆంధ్రప్రదేశ్ సమగ్రాభివృద్ధి దిశగా ప్రభుత్వం రూపొందించిన భారీ ప్రణాళిక రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ముందడుగు వేసిన చర్యగా భావించవచ్చు.. 2047 నాటికి రాష్ట్రాన్ని దేశంలో అగ్రగామిగా నిలపాలనే లక్ష్యంతో మూడు ప్రధాన నగరాలను ఆర్థిక చోదక శక్తులుగా గుర్తించారు.. విశాఖపట్నం, అమరావతి, తిరుపతి ఈ వ్యూహం రూపకల్పనలో నీతి ఆయోగ్ కీలక పాత్ర పోషించింది.

వంటనూనెల్లో ఆత్మనిర్భర్ దిశగా తెలంగాణ..ఆయిల్ పామ్ నిశ్శబ్ద విప్లవం!

రాష్ట్ర విభజన తర్వాత ఏర్పడిన ఆర్థిక అసమానతలను తొలగించి, ప్రతి జిల్లాలో సమాన వృద్ధి సాధించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. నగరాల అభివృద్ధి మాత్రమే కాకుండా గ్రామీణ, ఏజెన్సీ ప్రాంతాలకు కూడా అభివృద్ధి ఫలాలు చేరేలా ప్రణాళికలు రూపొందించబడ్డాయి. పారిశ్రామిక, సేవారంగ, వ్యవసాయ రంగాల్లో సమతుల్య వృద్ధి సాధించడం ద్వారా రాష్ట్రాన్ని 2047 నాటికి అగ్రస్థానంలో నిలపాలనే దీర్ఘకాల దృష్టితో విధానాలు రూపొందించారు. అభివృద్ధి సంక్షేమం అనే సూత్రాల ప్రాతిపదికపై ఆంధ్ర ప్రదేశ్ సమూల ఆర్దిక అభివృద్ధికి 2026 – 27 బడ్జెట్ ఓ సంకల్ప పత్రం.

గిగ్ వ్యవస్థ ఉపాధికి పరిష్కారమేనా..?

ప్రాంతీయ సమాన వృద్ధి!

ప్రాంతీయ సమాన వృద్ధి విశాఖపట్నం ఆర్థిక ప్రాంతాన్ని పారిశ్రామిక శక్తికేంద్రంగా తీర్చిదిద్దే దిశగా శ్రీకాకుళం నుంచి కోనసీమ వరకు ఉత్తరాంధ్ర, గోదావరి జిల్లాలను కలుపుతూ ప్రత్యేక ప్రణాళిక సిద్ధమైంది. తయారీ, ఐటీ, ఫార్మా, లాజిస్టిక్స్, వ్యవసాయం, మౌలిక సదుపాయాలు వంటి ఏడు కీలక రంగాలను అభివృద్ధి అక్షాలుగా గుర్తించారు.. సుమారు 41 భారీ ప్రాజెక్టులతో రూ.28,000 కోట్ల పెట్టుబడులను లక్ష్యంగా పెట్టుకున్నారు.. మెట్రో రైలు, పోర్టు విస్తరణ, పరిశ్రమల పార్కుల ఏర్పాటు ద్వారా రవాణా సదుపాయాలు మెరుగుపడి, యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభించే అవకాశం ఉంది. అమరావతి ఆర్థిక ప్రాంతం రాజధాని చుట్టూ సమగ్ర వృద్ధిని లక్ష్యంగా పెట్టుకుంది. ఎన్టీఆర్, కృష్ణా, గుంటూరు, ఏలూరు, పల్నాడు, ప్రకాశం జిల్లాలను ఈ పరిధిలో చేర్చారు. రాజధాని నిర్మాణానికి రూ.6,000 కోట్లు కేటాయించడంతో పాటు మౌలిక సదుపాయాల విస్తరణ, సహజ వనరుల సమర్థ వినియోగం, ప్రత్యేక పరిశ్రమల కారిడార్ల ఏర్పాటు వంటి చర్యలు చేపడు తున్నారు. రాజధాని చుట్టూ ఉన్న జిల్లాలన్నింటినీ ఒకే ఆర్థిక వలయంలోకి తీసుకురావడం ద్వారా ప్రాంతీయ అసమానతలు తగ్గే అవకాశముంది.

భారతరత్న... గాడ్సేకి వద్దా?

హార్టికల్చర్ హబ్‌గా సీమ..

రాయలసీమను గ్లోబల్ హార్టికల్చర్ హబ్గా తీర్చిదిద్దేందుకు రూ.30,000 కోట్ల భారీ ప్రణాళిక సిద్ధమైంది. 2030 నాటికి 14.41 లక్షల హెక్టార్లలో ఉద్యాన పంటల సాగు లక్ష్యంగా పెట్టుకున్నారు. 200కు పైగా వ్యవసాయ క్లస్టర్లు, 303 మండలాల్లో ఆధునిక సాగు విధానాలు, సూక్ష్మ సేద్యం, సాగునీటి విస్తరణ వంటి చర్యలు చేపడుతున్నారు. అనంతపురం నుంచి చిత్తూరు వరకు ప్రాసెసింగ్ యూనిట్లు, కోల్డ్ స్టోరేజ్ సదుపాయాలు ఏర్పాటు చేసి ఎగుమతులను పెంచే దిశగా ప్రణాళికలు అమలు చేస్తున్నారు.

ఏజెన్సీ డీఎస్సీ నిర్వహించండి!

ఆధ్యాత్మిక కేంద్రం నుంచి ఆర్థిక కేంద్రంగా..

తిరుపతిని ఆధ్యాత్మిక కేంద్రం నుంచి ఆర్థిక కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా విద్య, ఆరోగ్యం, బయోటెక్నాలజీ, పర్యాటక రంగాల్లో అభివృద్ధి చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. సేవారంగ విస్తరణకు తిరుపతిచిత్తూరు ప్రాంతాన్ని ప్రత్యేక కేంద్రంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యం ఉంది. బడ్జెట్లో విద్య, ఆరోగ్యం, గ్రామీణాభివృద్ధి, నీటి వనరులు, విద్యుత్, వ్యవసాయ రంగాలకు భారీ కేటాయింపులు చేశారు. జల్ జీవన్ మిషన్, స్వచ్ఛ భారత్ మిషన్, ఎన్టీఆర్ వైద్య సేవ, నేషనల్ లైవ్లీహుడ్ మిషన్ వంటి పథకాలకు ప్రత్యేక నిధులు కేటాయించారు.

లాభదాయకంగా వ్యవసాయం..

రైతులు రాజులుగా మారాలి. వ్యవసాయం లాభ దాయకంగా ఉండాలి, ఇది గ్రామీణ ఆర్థిక బలోపేతానికి కీలకం. రైతన్న మీ కోసం కార్యక్రమం ద్వారా రైతులను "రాజులుగా" భావించడం లక్ష్యం. ప్రధానంగా నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటల సాగు, అగ్రి టెక్నాలజీ, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాలపై దృష్టి పెట్టారు.. యువత మళ్లీ వ్యవసాయం వైపు రావాలంటే రంగం లాభదాయకంగా మార్చడం అవసరం. అధిక పోషక విలువల పంటల సాగుతో రైతులకు మెరుగైన ఆదాయం కల్పించడం, 11 ముఖ్య పంటలను గ్రోత్ ఇంజిన్లుగా

### జింబాబ్వే చేతిలో మా పరువు...

# ఆస్ట్రేలియా కెప్టెన్ సంచలనం !

**శ్రీలంక చేతిలో ఓటమి పాలు కావడంపై మిచెల్ మార్ష్ సంచలన వ్యాఖ్యలు చేశారు. జింబాబ్వే చేతిలో తమ పరువు ఉందన్నారు.**




ఒకప్పుడు ప్రపంచ దేశాలను గడ గడ లాడించిన ఆస్ట్రేలియా పరిస్థితి ఇప్పుడు దారుణంగా తయారైంది. జింబాబ్వే లాంటి చిన్న జట్టు చేతిలో కూడా ఓడిపోతున్న ఆస్ట్రేలియా, ఇప్పుడు టీ20 వరల్డ్ కప్ నుంచి ఎలిమినేట్ అయ్యే ప్రమాదం పొంచి ఉంది. ఈ మేరకు తాజాగా ఆస్ట్రేలియా కెప్టెన్ మిచెల్ మార్ష్ కూడా ఇదే విషయాన్ని వెల్లడించారు. తమ భవిష్యత్తు జింబాబ్వే చేతిలో ఉందని.. ఒకవేళ టీ20 వరల్డ్ కప్ నుంచి తమ జట్టు ఓడిపోతే ఘోర అవమానాన్ని ఎదుర్కొంటుందని ఎమోషనల్ అయ్యారు ఆస్ట్రేలియా కెప్టెన్ మిచెల్ మార్ష్.

శ్రీలంక చేతిలో చిత్తుగా ఓడిన ఆస్ట్రేలియా

టీ20 వరల్డ్ కప్ 2026లో భాగంగా సోమవారం ఆస్ట్రేలియా, శ్రీలంక మధ్య కీలక మ్యాచ్ జరిగింది. శ్రీలంకలోని పల్లెకెలె స్టేడియం వేదికగా ఈ రెండు జట్లు తలపడ్డాయి. ఇక ఇది హోమ్ గ్రౌండ్ కావడంతో శ్రీలంక రెచ్చిపోయి ఆడింది. దానికి తగ్గట్టుగానే ఆస్ట్రేలియాను చిత్తు చేసి ఏకంగా ఎనిమిది వికెట్ల తేడాతో విక్టరీ అందుకుంది శ్రీలంక. ఈ విజయంతో సూపర్ 8 నాకౌట్ లోకి ఎంట్రీ ఇచ్చింది. అయితే ఆస్ట్రేలియా మాత్రం గడ్డు పరిస్థితిలోకి వెళ్ళింది. సోమవారం జరిగిన మ్యాచ్ లో ఆస్ట్రేలియా నిర్ణీత 20 ఓవర్లు ఆడి, 181 పరుగుల వద్ద కుప్పకూలింది. ట్రావిస్ హెడ్ 56 పరుగులు సాధించగా కెప్టెన్ మిచెల్ మార్ష్ 54 పరుగులతో ఇరగదీశారు. ఈ ఇద్దరు మినహా ఎవరు కూడా ఆస్ట్రేలియాలో రాణించలేదు. దీంతో 181 పరుగుల వద్ద ఆగిపోయింది ఆస్ట్రేలియా. అయితే ఈ లక్ష్యాన్ని శ్రీలంక టీం అత్యంత వేగంగా ఛేదించింది. 18 ఓవర్లలోనే రెండు వికెట్లు నష్టపోయి కొట్టేసింది. ఇందులో నిస్సాంక సెంచరీతో రెచ్చిపోయాడు. కేవలం 52 బంతుల్లో సెంచరీ కొట్టాడు. ఈ దెబ్బకు ఆస్ట్రేలియా ఓడిపోయి శ్రీలంక విజయం సాధించింది.

శ్రీలంక చేతిలో ఓటమిపై మిచెల్ మార్ష్ కామెంట్స్

సోమవారం జరిగిన శ్రీలంక మ్యాచ్ లో ఆస్ట్రేలియా ఓటమిపై స్పందించారు కెప్టెన్ మిచెల్ మార్ష్. అన్ని విభాగాల్లో శ్రీలంక అద్భుతంగా రాణించి.. ఇరగదీసిందన్నారు. కానీ తమ జట్టు మాత్రం దారుణంగా విఫలమైందని తప్పు ఒప్పుకున్నారు మిచెల్ మార్ష్. ఈ ఓటమి తమ జట్టుకు అవమానకరం అంటూ వ్యాఖ్యానించారు. వరుసగా రెండు మ్యాచ్ లలో ఓడిపోవడం దారుణం అన్నారు. ఇది నిజంగా సిగ్గుచేటు అంటూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఇక ఇప్పుడు మా చేతుల్లో ఏమీ లేదు... మా పరువు మొత్తం జింబాబ్వే చేతిలో ఉందని వెల్లడించారు. వాళ్లు ప్రతి మ్యాచ్ లో ఓడిపోతేనే తమకు లాభం జరుగుతుందన్నారు. ఒకవేళ జింబాబ్వే, ఐర్లాండ్ పై విజయం సాధిస్తే.. తమ జట్టు ఎలిమినేట్ కావాల్సి వస్తుందని పేర్కొన్నారు మిచెల్ మార్ష్. దీనికి కూడా అభిమానుల సిద్ధంగా ఉండాలని వెల్లడించారు.

### ఇంగ్లాండ్‌కు ముచ్చెమటలు పట్టించిన ఇటలీ..

# అసాధారణ పోరాటం చేసినా ఓటమే




టీ20 వరల్డ్ కప్‌లో ఇంగ్లాండ్ జట్టు సూపర్-8కు అర్హత సాధించింది. సోమవారం జరిగిన తమ ఆఖరి గ్రూపు మ్యాచ్‌లో ఇటలీపై గెలిచి టోర్నీలో ముందడుగు వేసింది. ఇటలీ ఓడినప్పటికీ అసాధారణ పోరాట పటిమ కనబరిచింది. 200లకుపైగా స్కోరు చేసినప్పటికీ ఇంగ్లాండ్ గెలవడానికి శ్రమించాల్సి వచ్చింది. మొదట బ్యాటింగ్ చేసిన ఇంగ్లాండ్ 20 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 202 రన్స్ చేసింది. ఈ భారీ స్కోరు చేయడానికి విల్ జాక్స్ కారణం. అతను అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. మెరుపు ఆట ఆడిన అతను 22 బంతుల్లో 53 రన్స్ చేసి అజేయంగా నిలిచాడు. మిగతా వారిలో బాంటన్(30), ఫిలిప్ సాల్ట్(28), బెథెల్(23), సామ్ కర్రన్(25) విలువైన రన్స్ జోడించారు. ఇక, 203 పరుగుల భారీ లక్ష్య ఛేదనలో ఇటలీ ఏ మాత్రం బెదరలేదు. మొదట 22 రన్స్‌కే 3 వికెట్లు పడటంతో ఇటలీ 100లోపే ఆలౌట్ అయ్యేలా కనిపించింది. కానీ, బెన్ మానెంటి(60) మెరుపు ఇన్నింగ్స్ ఆడాడు. అతనికితోడు జస్టిన్ మోస్కా(43) కూడా రాణించాడు. దీంతో ఇటలీ 114/3 స్కోరుతో మంచి స్థితిలో నిలిచింది. స్వల్ప వ్యవధిలోనే మానెంటి, మోస్కా అవుటైనా.. గ్రాంట్ స్టీవార్ట్(45) భారాన్ని మీదేసుకున్నాడు. అతను కూడా దూకుడుగా ఆడాడు. దీంతో ఆఖరి ఐదు ఓవర్లలో 67 రన్స్ చేయాల్సి రావడంతో ఇంగ్లాండ్‌కు ఇటలీ షాకిస్తుందేమో అనిపించింది. కానీ, సామ్ కర్రన్ అద్భుతంగా బౌలింగ్ చేసి ఇటలీని నిలువరించాడు. 20 ఓవర్లలో ఇటలీ 178 పరుగులు చేసి ఆలౌటవవడంతో ఇంగ్లాండ్ 24 పరుగుల తేడాతో విజయ తీరాలకు చేరింది. గ్రూపు-సి నుంచి వెస్టిండీస్, ఇంగ్లాండ్ సూపర్-8కు వెళ్లడంతో స్కాట్లాండ్, ఇటలీ, నేపాల్ ఎలిమినేటర్ అయ్యాయి.

### మహిళలు కేవలం పిల్లల్ని కనే యంత్రాలేనా..

# ఆరోగ్యం వ్యక్తిగత హక్కు కాదా

**అనేక కుటుంబాల్లో మహిళల ఆరోగ్యాన్ని మాతృత్వం, శృంగార దృక్కోణంలోనే చూస్తున్నారని స్త్రీ వాదులు అంటున్నారు.**

పెళ్లై కనీసం ఆర్నెల్లు కూడా కాలేదు. పని ఒత్తిడో, మరేదైనా కారణమో కానీ.. ఈ మధ్య తరచుగా తనకు తలనొప్పి వస్తోందని చెప్పిన రిత్వికకు వాళ్లింట్లో వాళ్లు చెప్పిన జాగ్రత్తలు విని ఒకింత ఆశ్చర్యం వేసింది. ఎందుకంటే.. వారు చెప్పిన దాంట్లో ఈమె తలనొప్పికి సంబంధించిన సమస్యకంటే.. ఆమె భవిష్యత్తులో గర్భధారణకు, తల్లి అయ్యేందుకు అది ఇబ్బందిగా మారుతుందేమోనన్న విషయంపైనే ఎక్కువగా చర్చిస్తున్నారు. ఇలా అయితే భర్తతో సాన్నిహిత్యం వేళ సంతోషంగా ఉండలేవేమో.. పిల్లల్ని కనడం కష్టమవుతుందేమో! అలా జరగకూడదంటే.. జర జాగ్రత్తగా ఉండు అని సలహాలిస్తున్నారు. చాలామందికి ఇందులో తప్పేముంది? అనిపిస్తుండవచ్చు. కానీ ప్రత్యక్షంగా అనుభవించే వారికి మాత్రం ఒక విధమైన బాధ, ఆవేదన వెంటాడుతుంది. ఎందుకంటే.. ఇక్కడ సదరు మహిళ తలనొప్పి తగ్గాలన్న ఆలోచన, ఆరాటం కంటే.. ఆమె మాతృత్వానికి పనికొస్తుందా లేదా అనే విషయంపైనే ఫోకస్ చేస్తున్నారు. ఒక్క రిత్వికనే కాదు.. ఆధునిక కాలంలోనూ అనేకమంది మహిళలు ఎదుర్కొంటున్న సమస్య ఇది.

ఈ రోజుల్లో వివక్ష లేదా

ఈరోజుల్లో మహిళల పట్ల వివక్ష ఎక్కడిది అంటుంటారు చాలామంది. అయితే ఇది వందశాతం నిజం మాత్రం కాదంటున్నారు స్త్రీ వాదులు. ఒకప్పటితో పోలిస్తే పలు విషయాల్లో వివక్ష తగ్గి ఉండవచ్చు. సమానత్వ భావన పెరిగి ఉండవచ్చు. కానీ బయటకు కనిపించని అనేక అంశాల్లో అసమానతలు, అణచివేతలు, మహిళలపట్ల వివక్ష ఏదో ఒక రూపంలో నేటికీ కొనసాగుతోందని చెబుతున్నారు. ముఖ్యంగా ఆరోగ్యం విషయంలో వారి అభిప్రాయాలకు ప్రాధాన్యత ఇవ్వడంలేదు. పైగా వారు చులకన చేయబడుతున్నారు. కుటుంబాల్లో, సమాజంలో నిర్లక్ష్యం చేయబడుతున్నారు. అందుకు చక్కటి ఉదాహరణ అనేక కుటుంబాల్లో మహిళల ఆరోగ్యాన్ని కేవలం తల్లితనం(మాతృత్వం) దృక్కోణంలోనే చూడటం అంటున్నారు ప్రముఖ స్త్రీ వాద రచయిత ప్రీతి సింగ్. మహిళల శరీరాలను తరచూ భవిష్యత్ పునరుత్పత్తి కోసం ఉపయోగపడే స్థలాలుగా మాత్రమే చూస్తున్నామని ఆమె విమర్శిస్తారు. వారి ఆరోగ్యాన్ని వారి సొంత బాగోగుల కోసం కాకుండా, ఇంకా పుట్టని బిడ్డ కోసం ముందుగా జాగ్రత్త చేసే విధంగా పరిగణిస్తామని చెబుతారు. ఈ విధమైన పురుషాధిక్య లేదా మాతృస్వామ్య భావజాలం నుంచి సమాజం, మహిళలు పూర్తిగా బయటపడాలని సూచిస్తారు.

శృంగారం.. మాతృత్వమే ముఖ్యమా!

మైగ్రేన్, తొలనొప్పి, పీరియడ్ పెయిన్, కడుపు నొప్పి, కాళ్లూ చేతులు లాగడం, కడుపులో ఉబ్బరం.. ఇలా అనేక సమస్యలు సాధారణంగా మహిళలు ఎదుర్కొంటుంటారు. ఆయా సందర్భాల్లో అవి ఎదురైనప్పుడు కుటుంబ సభ్యులు, చుట్టు పక్కల ప్రజలు, సమాజం బాలికలను, మహిళలను, ముఖ్యంగా కొత్తగా పెళ్లయిన స్త్రీలను చూసే కోణంలో, పరామర్శించడంలో,, సానుభూతి చూపడంలో పురుషులతో పోలిస్తే చాలా తేడా ఉంటుంది.

## వరల్డ్‌కప్‌లో జట్టు విజయాల్లో కీలక పాత్ర- 'ఇండియన్ స్పోర్ట్స్ ఉమెన్ ఆఫ్ ది ఇయర్'గా స్మృతి మంధాన

### టీమ్ఇండియా ఓపెనర్ స్మృతి మంధానకు మరో అవార్డు- బీబీసీ 'ఇండియన్ స్పోర్ట్స్ ఉమెన్ ఆఫ్ ది ఇయర్' అవార్డు సొంతం



టీమ్ఇండియా మహిళా స్టార్ క్రికెటర్ స్మృతి మంధాన ప్రతిష్టాత్మక అవార్డును దక్కించుకున్నారు. 2025 ఏడాదికి గానూ ప్రతిష్టాత్మక బీబీసీ 'ఇండియన్ స్పోర్ట్స్ ఉమెన్ ఆఫ్ ది ఇయర్' అవార్డును స్మృతి సొంతం చేసుకున్నారు. గతేడాది (2025) టీమ్ఇండియా ఐసీసీ వరల్డ్ కప్ గెలవడంలో కీలక పాత్ర పోషించడంతో పాటు, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ)ను రెండోసారి ఒమెన్స్ ప్రీమియర్ లీగ్‌లో ఛాంపియన్‌గా నిలబెట్టినందుకు ఆమెకు ఈ అవార్డు దక్కింది.

వైస్ కెప్టెన్, కెప్టెన్‌గా అదుర్స్

2025లో జరిగిన ఐసీసీ ఒమెన్ వరల్డ్‌కప్‌లో టీమ్ఇండియాకు స్మృతి మంధాన వైస్ కెప్టెన్‌గా వ్యవహరించారు. ఈ టోర్నీలో 434 పరుగులు సాధించి భారత్ విశ్వవిజేతగా నిలవడంలో కీలక పాత్ర పోషించారు. అలాగే డబ్ల్యూపీఎల్ ఫ్రాంచైజీ అయిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుకు కెప్టెన్‌గా వ్యవహరించారు. ఈ క్రమంలో ఆర్సీబీ జట్టుకు వరుసగా రెండోసారి డబ్ల్యూపీఎల్ ట్రోఫీని అందించారు. దీంతో తన నాయకత్వ పటిమను మరోసారి నిరూపించుకున్నారు.

తీవ్ర పోటీ మధ్య స్మృతికి దక్కిన అవార్డు

అయితే తీవ్రమైన పోటీని ఎదుర్కొని 'ఇండియన్ స్పోర్ట్స్ ఉమెన్ ఆఫ్ ది ఇయర్' అవార్డును స్మృతి మంధాన దక్కించుకున్నారు. టీమ్ఇండియా కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్, చెస్ సంచలనం దివ్యా దేశ్‌ముఖ్, షూటర్ సురుచి సింగ్, అథ్లెట్ జ్యోతి యర్రాజీ ఈ అవార్డు కోసం పోటీపడ్డారు. అయితే ఆఖరికి 'ఇండియన్ స్పోర్ట్స్ ఉమెన్ ఆఫ్ ది ఇయర్' అవార్డు స్మృతి మంధానాకే వరించింది.

స్మృతి ఏమందంటే

అయితే తనకు వచ్చిన అవార్డుపై మహిళా క్రికెటర్ స్మృతి మంధాన స్పందించింది. తనకు 'ఇండియన్ స్పోర్ట్స్ ఉమెన్ ఆఫ్ ది ఇయర్' అవార్డు ఇచ్చినందుకు బీబీసీకి ధన్యవాదాలు తెలిపింది. 2025 మహిళా క్రికెట్‌కు చాలా ప్రత్యేకమైన సంవత్సరమని పేర్కొంది. ముఖ్యంగా వరల్డ్ కప్ గెలవడంలో తన వంతు సహకారం అందించినందుకు చాలా సంతోషంగా ఉందని స్పష్టం చేసింది.

ఇంకా అవార్డుల విజేతలు ఎవరంటే

బీబీసీ 'ఇండియన్ స్పోర్ట్స్ ఉమెన్ ఆఫ్ ది ఇయర్' అవార్డుల విజేతలను ప్రకటించింది. టెన్నిస్ లెజెండ్ లియాండర్ పేస్, పారాలిపింక్ స్టార్ దీపా మాలిక్, లాంగ్ జంప్ ఐకాన్ అంజు బాబీ జార్జ్‌లతో కూడిన గ్రాండ్ జ్యూరీ ఈ అవార్డు విజేతలను ఎంపిక చేసింది. చెస్ గ్రాండ్ మాస్టర్ దివ్యా దేశ్‌ముఖ్ 2025 సంవత్సరానికి గానూ బీబీసీ 'ఎమర్జింగ్ ప్లేయర్ ఆఫ్ ది ఇయర్' అవార్డును దక్కించుకున్నారు. 2024 పారిస్ పారాలింపిక్స్‌లో అథ్లెటిక్స్ విభాగంలో దేశానికి రెండు కాంస్య పతకాలు అందించిన ప్రీతి పాల్ 'పారా స్పోర్ట్స్ ఉమెన్ ఆఫ్ ది ఇయర్'గా ఎంపికైంది. షూటర్ అంజలి భగవత్ బీబీసీ లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డును సాధించింది.

కెరీర్ విషయానికొస్తే

కాగా, 16 ఏళ్ల వయసులో స్మృతి మంధాన అంతర్జాతీయ క్రికెట్‌లోకి ఎంట్రీ ఇచ్చింది. ఇప్పటివరకు 7 టెస్టులు ఆడి 629 పరుగులు చేసింది. అందులో రెండు సెంచరీలు, మూడు అర్ధ శతకాలు ఉన్నాయి. అలాగే 117 వన్డేల్లో 5,322 రన్స్ బాదింది. అందులో 14 శతకాలు, 34 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. 158 టీ20లు ఆడిన స్మృతి ఒక సెంచరీ, 31 అర్ధ శకకాలు చేసింది. ఓవరాల్‌గా పొట్టి ఫార్మాట్లో 4,118 పరుగులు చేసింది. అయితే అన్ని ఫార్మాట్లో కలిపి 17 శతకాలు బాదింది. ఈ క్రమంలో అంతర్జాతీయ క్రికెట్ అన్ని ఫార్మాట్లలో కలిపి అత్యధిక సెంచరీలు చేసిన మహిళా క్రికెటర్‌గా నిలిచేందుకు ఓ అడుగు దూరంలో ఉంది. ఆస్ట్రేలియా మహిళా క్రికెటర్ మెగ్ లానింగ్ కూడా అంతర్జాతీయ ఫార్మాట్‌లో (17 సెంచరీలు) బాదింది. దీంతో ఈ రికార్డు ప్రస్తుతం ఇద్దరి పేరిట ఉంది.

## ఒకప్పుడు క్రేజీ గేమ్ - ఇప్పుడు వార్ వన్ సైడ్- భారత్ పాక్ మ్యాచ్‌ల లెక్కలు ఏం చెబుతున్నాయి

### భారత్ పాకిస్థాన్ మ్యాచ్‌ల్లో పోటీతత్వం తగ్గుతోందా?- మునుపటి వాడి వేడి తగ్గిందా టోర్నీ ఏదైనా, వేదిక ఏదైనా దాయాది మ్యాచ్‌లో ఏకపక్ష పోరు!




భారత్ పాకిస్థాన్ మ్యాచ్‌లో వేడి తగ్గుతోందా? ఒకప్పుడు దాయాదుల పోరులో ఉండే పోటీతత్వం ఇప్పుడు కనిపించడం లేదా మ్యాచ్ లన్నింటినీ భారత్ ఏకపక్షంగా కొట్టేస్తుందా గత కొన్ని టోర్నమెంట్‌ల్లో పరిస్థితి చూసుకుంటే ఈ ప్రశ్నలకు ఔను అనే సమాధానమే వస్తుంది. ఒకప్పుడు క్రికెట్ గ్రౌండ్‌లో దాయాదుల పోరు అంటే ఆ కిక్కే వేరుగా ఉండేది. భారత్- పాక్ జట్లు ఆడుతున్నాయంటే చాలు ప్రపంచం మొత్తం ఆగిపోయి ఆ మ్యాచ్ వైపే చూసేది. ఇరు దేశాల చరిత్ర, రాజకీయ పరిస్థితులు అన్నీ ఒక్కో బంతిపై ఆధారపడి ఉన్నట్లు ఫీల్ అయ్యేవాళ్లు. కానీ గతకొన్ని టోర్నీల్లో ఈ పోరు చూస్తుంటే ఆ సీన్ మొత్తం మారిపోయినట్లు అనిపిస్తుంది. పాత రోజుల్లో ఉండే ఆ థ్రిల్ ఇప్పుడు కనుమరుగైందా? అనే అనుమానం క్రికెట్ అభిమానుల్లో మొదలైంది. అసలు ఇది గట్టి పోటీనా లేక కేవలం వన్ సైడ్ షోనా అని మరికొందరు చర్చించుకుంటున్నారు.

కొలంబోలో టీమ్ఇండియా విధ్వంసం!

తాజాగా టీ20 ప్రపంచకప్ లో జరిగిన గ్రూప్- ఏ మ్యాచ్‌లో భారత్ 61 పరుగుల భారీ తేడాతో పాకిస్థాన్‌ను చిత్తు చేసింది. టాస్ గెలిచిన పాక్ బౌలింగ్ ఎంచుకోగా భారత్ 20 ఓవర్లలో 175 పరుగులు సాధించింది. ఇషాన్ కిషన్ 77 పరుగులు చేసి జట్టుకు భారీ స్కోర్ అందించాడు. అనంతరం ఛేదనలో పాక్ 18 ఓవర్లలోనే 114 పరుగులకే ఆలౌటై ఘోర పరాజయాన్ని మూటగట్టుకుంది. భారత బౌలర్లు జస్ప్రీత్ బుమ్రా, హార్దిక్ పాండ్య, వరుణ్ చక్రవర్తి, అక్షర్ పటేల్ విజృంభించడంతో పాకిస్థాన్ ఇన్నింగ్స్ ఏ దశలోనూ ఛేదన దిశగా సాగలేదు. ఆరంభం నుంచే మనోళ్లు వికెట్లు తీసి పాక్ బ్యాటర్లను కట్టడి చేశారు. దీంతో పాకిస్థాన్ కనీసం పోరాడకుండానే చేతులెత్తేసింది. ఇలా మరోసారి ఇండోపాక్ మ్యాచ్ వార్ వన్‌సైడ్ అయ్యింది.

అప్పట్లో హోరాహోరీ

క్రికెట్ చరిత్రను ఒక్కసారి తిరగేస్తే ఒకప్పుడు ఈ రెండు జట్ల మధ్య మ్యాచ్ అంటే ఊపిరి బిగబట్టి చూసేంత ఉత్కంఠ ఉండేది. హోరాహోరీ మ్యాచ్‌లతో ఫుల్ కిక్ వచ్చేది. కొన్నిసార్లు భారత్‌పై పాకిస్థాన్ నెగ్గింది కూడా. ముఖ్యంగా 1970 నుంచి 2000 వరకు ఇరు దేశాల మధ్య తరచుగా సిరీస్‌లు జరగడం వల్ల పాక్ జట్టు కొన్ని విభాగాల్లో భారత్ పై పైచేయి సాధించింది. టెస్ట్ క్రికెట్‌లో ఇరుజట్ల మధ్య 59 మ్యాచులు జరగ్గా అందులో అత్యధికంగా పాకిస్థాన్ నెగ్గడం విశేషం. ఇందులో పాక్ 12 గెలిస్తే, భారత్ 9 విజయాలకే పరిమితమైంది. మిలిగిన 38 మ్యాచులు డ్రాగా ముగిశాయి. అంటే అప్పట్లో పోటీ ఎంత తీవ్రంగా ఉండేదో దీన్ని బట్టి అర్థం చేసుకోవచ్చు. ఇక వన్డే సిరీస్‌లు కలిపి చూస్తే పాక్ 73 మ్యాచ్‌ల్లో గెలవగా, భారత్ మాత్రం 58 విజయాలే నమోదు చేసింది.

ఆ తర్వాత సీన్ మారింది

కానీ, 2000 సంవత్సరం తర్వాత సీన్ మారింది. 1970 నుంచి 2000 వరకు పాక్‌కు ఉన్న అడ్వాంటేజ్‌ను టీమ్ఇండియా ఇప్పుడు పూర్తిగా తుడిచిపెట్టేసింది. ఓసారి నంబర్స్ చూస్తే మాత్రం భారత్ ఆధిపత్యం స్పష్టంగా కనిపిస్తోంది. వన్డే వరల్డ్ కప్ లో పాక్‌పై భారత్ రికార్డ్ 8-0 తో ఉంది. ఇక టీ20 ప్రపంచకప్ లో కూడా భారత్ 8-1 తో లీడ్‌లో కొనసాగుతోంది. టీ20లో కేవలం 2021 ఎడిషన్‌లోనే పాక్ ఒక విజయం సాధించగలిగింది. ఛాంపియన్స్ ట్రోఫీలో మాత్రం రెండు జట్లు 3- 3 తో సమానంగా ఉన్నా, ఐసీసీ టోర్నీల్లో ఓవరాల్‌గా చూస్తే భారత్ 19- 4 తో అత్యధిక విజయాలతో ఉంది. మారుతున్న క్రికెట్‌కు అనుగుణంగా టీమ్ఇండియా తనను తాను అప్డేట్ చేసుకుంటూ పవర్ఫుల్ టీమ్‌గా ఎదిగితే, పాక్ మాత్రం ఆ పాత ఆటతీరు నుంచి బయటపడలేకపోతోంది.

అసలు పోటీయే కాదు!

భారత్ కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ కూడా పాక్‌తో మ్యాచ్ విషయంలో ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశాడు. గతేడాది ఆసియా కప్ సమయంలో విలేకరులు అడిగిన ప్రశ్నకు సమాధానం ఇస్తూ, ఈ రైవల్రీ గురించి అడగటం మానేయాలని సూటిగా చెప్పాడు. రెండు జట్లు 15-20 మ్యాచులు ఆడితే అందులో హెడ్ టు హెడ్ 8-7 లేదా 7-7 ఉంటేనే దాన్ని ఒక గట్టి పోటీ అనవచ్చని అన్నాడు. అంతే కానీ 13-0 లేదా 10-1 లాంటి రికార్డులు ఉంటే అది పోటీ అనిపించుకోదని స్పష్టం చేశాడు. వైస్ కెప్టెన్ అక్షర్ పటేల్ కూడా తాము పాక్‌ను కేవలం ఒక ప్రత్యర్థి జట్టుగానే చూస్తున్నామని, ఆ రైవల్రీ గురించి ఆలోచించడం లేదని చెప్పాడు.

దిగ్గజాలు, సెలబ్రిటీల విమర్శలు

మాజీ క్రికెటర్ హర్భజన్ సింగ్ భారత్ ఆధిపత్యాన్ని చూసి ఆ జట్టు మీద సెటైర్లు వేశాడు. పాక్ మాజీ స్పిన్నర్ డానిష్ కనేరియా కూడా పాక్ క్రికెట్ ప్రమాణాలు పడిపోవడం వల్లే ఈ మ్యాచ్‌పై హైప్ తగ్గిందని ఆవేదన వ్యక్తం చేశాడు. పరేష్ రావల్, అజయ్ దేవగన్, ఆయుష్మాన్ ఖురానా లాంటి స్టార్ హీరోలు కూడా సోషల్ మీడియా వేదికగా భారత్ విజయాన్ని కొనియాడారు. డైరెక్టర్ కునాల్ కోహ్లీ అయితే ఇది ఇప్పటివరకు జరిగిన మ్యాచుల్లో అత్యంత బోరింగ్ మ్యాచ్ అని, ప్రస్తుతం ఉన్న పాక్ టీమ్ ఐపీఎల్ జట్లను కూడా గెలవలేదని ఘాటుగా విమర్శించారు.

## భారత్ ఎగుమతులు పెరిగాయ్ జనవరిలో రూ.7.30 లక్షల కోట్ల ఎక్స్‌పోర్ట్స్ వాణిజ్య లోటు డబుల్ కేంద్రం

### 2026 జనవరిలో 13.16 శాతం పెరిగిన భారత్ ఎగుమతులు- రూ.6.45 లక్షల కోట్ల నుంచి రూ.7.30 లక్షల కోట్లకు జంప్- రూ.48వేల కోట్ల నుంచి రూ.94వేల కోట్లకు పెరిగిన వాణిజ్య లోటు



ఈ ఏడాది జనవరిలోనూ విదేశాలకు భారతదేశ వస్తు, సేవల ఎగుమతులు 13.16 శాతం పెరిగాయి. 2025 జనవరిలో భారత్ రూ.6.45 లక్షల కోట్ల ఎగుమతులు చేయగా, ఈ సంవత్సరం అదే నెలలో రూ.7.30 లక్షల కోట్లు విలువైన ఎగుమతులను సాధించింది. ఇక దిగుమతులు సైతం 18.77 శాతం పెరిగాయి. 2025 జనవరిలో విదేశాల నుంచి భారత్ రూ.6.94 లక్షల కోట్లు విలువైన వస్తు,సేవలను దిగుమతి చేసుకుంది. 2026 జనవరిలో మన దేశం చేసుకున్న దిగుమతుల విలువ మరింత పెరిగి రూ.8.24 లక్షల కోట్లకు చేరింది. ఈవివరాలను కేంద్ర వాణిజ్యశాఖ కార్యదర్శి రాజేశ్ అగర్వాల్ సోమవారం మీడియాకు వెల్లడించారు. ఈ సంవత్సరం జనవరిలో భారత్ రూ.94వేల కోట్ల (10.38 బిలియన్ డాలర్ల) వాణిజ్య లోటును ఎదుర్కొందని ఆయన తెలిపారు. 2025 జనవరిలో ఏర్పడిన రూ.48వేల కోట్ల (5.39 బిలియన్ డాలర్ల) వాణిజ్య లోటుతో పోలిస్తే ఇది రెట్టింపు అన్నారు. మొత్తం మీద విదేశాలకు వస్తు,సేవల ఎగుమతిలో భారత్ వేగం కొనసాగిందని రాజేశ్ అగర్వాల్ పేర్కొన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం (2025 - 2026)లో భారత్ మొత్తం ఎగుమతుల విలువ రూ.78 లక్షల కోట్లు (860 బిలియన్ డాలర్ల) దాటే అవకాశం ఉందని ఆయన చెప్పారు. ఇందులో ఒక్క సేవారంగ ఉత్పత్తుల ఎగుమతుల విలువే రూ.37.19 లక్షల కోట్ల దాకా ఉంటుందన్నారు.

10 నెలల్లో భారత్ సాధించిన ఫలితాలివీ

"2025 జనవరితో పోలిస్తే 2026 జనవరిలో విదేశాలకు భారతదేశ వస్తువులు, సరుకుల ఎగుమతి విలువ రూ.3.29 లక్షల కోట్ల నుంచి రూ.3.31 లక్షల కోట్లకు పెరిగింది. ఇక ఇదే వ్యవధిలో భారతదేశ సేవారంగ ఉత్పత్తుల ఎగుమతి విలువ రూ.3.15 లక్షల కోట్ల నుంచి రూ.3.98 లక్షల కోట్లకు పెరిగింది. 2024 ఏప్రిల్ నుంచి 2025 జనవరి మధ్యకాలంలో రూ.61.59 లక్షల కోట్ల వస్తు,సేవల ఎగుమతులు చేసిన భారత్, 2025 ఏప్రిల్ నుంచి 2026 జనవరి మధ్యకాలంలో రూ.65.38 లక్షల కోట్ల ఎగుమతులు చేసింది. స్థూలంగా ఈ ఆర్థిక సంవత్సరం తొలి 10 నెలల్లో (2025 ఏప్రిల్ - 2026 జనవరి) భారతదేశ ఎగుమతుల విలువ 6.15 శాతం పెరిగింది. ఈ వ్యవధిలో అదనంగా రూ.3.62 లక్షల కోట్ల ఎగుమతులను మనం సాధించగలిగాం. వస్తు,ఉత్పత్తులతో పాటు సేవల ఎగుమతుల్లోనూ పురోగతిని నమోదు చేశాం" అని కేంద్ర వాణిజ్యశాఖ కార్యదర్శి రాజేశ్ అగర్వాల్ వివరించారు.

ట్రేడ్ డీల్‌పై వచ్చే వారం వాషింగ్టన్‌లో చర్చలు

భారత్ - అమెరికా ట్రేడ్ డీల్‌పై లీగల్ అగ్రిమెంట్‌కు అవసరమైన కార్యాచరణపై వచ్చే వారం వాషింగ్టన్ వేదికగా చర్చలు జరుగుతాయని కేంద్ర వాణిజ్యశాఖ కార్యదర్శి రాజేశ్ అగర్వాల్ వెల్లడించారు. దీనిపై అమెరికా ప్రతినిధులతో చర్చించేందుకు చీఫ్ నెగోషియేటర్ దర్పణ్ జైన్ సారథ్యంలో భారత ప్రతినిధుల బృందం అమెరికాకు వెళ్తుందని ఆయన తెలిపారు. ప్రస్తుతానికి వాణిజ్య ఒప్పందంపై అమెరికా, భారత్ ప్రతినిధుల మధ్య వర్చువల్‌గా సంప్రదింపులు జరుగుతున్నాయని చెప్పారు. ఈ డీల్‌పై లీగల్ అగ్రిమెంట్‌ను రాయడానికి, దానిపై ఇరుదేశాలు ఏకాభిప్రాయానికి రావడానికి కొంత సమయం పడుతుందన్నారు. ఈ ఏడాది మార్చి నెలాఖరు కంటే ముందే అమెరికాతో భారత్ ట్రేడ్ డీల్ కుదిరే అవకాశం ఉందని రాజేశ్ అగర్వాల్ పేర్కొన్నారు. కెనడాతోనూ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని కుదుర్చుకునే దిశగా భారత్ ముమ్మర కసరత్తు చేస్తోందన్నారు. దీనితో ముడిపడిన టర్మ్స్ ఆఫ్ రెఫరెన్స్‌లకు భారత్, కెనడాల ప్రతినిధులు ఇప్పటికే తుదిరూపును ఇచ్చారన్నారు.

అమెరికా మార్కెట్ భారత్‌లోని ఆ రంగాలకు ఆరోప్రాణం

"అమెరికా అనేది భారత్‌కు బలమైన మార్కెట్. భారత్‌లోని కార్మిక ఆధారిత రంగాలకు అమెరికా మార్కెట్ ఆరో ప్రాణం లాంటిది. భారత్‌కు చెందిన వస్తు,సేవలపై అమెరికా విధించనున్న 18 శాతం సుంకం విషయానికొస్తే, ఆసియా ఖండంలోనే ఇంతకంటే ఎక్కువ అమెరికా సుంకాలను భరిస్తున్న దేశాలు చాలానే ఉన్నాయి. ఈ సుంకాలను వినియోగదారులు, పరిశ్రమలకు బదిలీ చేస్తే, భారత్‌కు అమెరికా మార్కెట్‌లోకి పూర్తిస్థాయి ప్రవేశం లభిస్తుంది. తప్పకుండా అమెరికా మార్కెట్‌లో ఇతర దేశాలతో భారత వస్తు,ఉత్పత్తులు పోటీపడగలవు. గత క్రిస్మస్ సమయంలో భారత ఎగుమతిదారులు గడ్డుకాలాన్ని చవిచూశారు. అమెరికా మార్కెట్ గిరాకీని వాళ్లు మిస్సయ్యారు. రాబోయే కాలంలో ఈ సమస్య ఉండదు. దేశ రైతులు, మత్స్యకారులు, పాడి రైతులు, డైరీల గురించి ఆలోచించే అన్ని ట్రేడ్ డీల్స్ కుదుర్చుకుంటున్నాం. సున్నిత రంగాలను కాపాడుకుంటున్నాం" అని కేంద్ర వాణిజ్యశాఖ కార్యదర్శి రాజేశ్ అగర్వాల్ తెలిపారు.

# నేనూ వాళ్ల బాటలోనే...!

సుహాస్ – శివానీ నాగారం జంటగా నటించిన 'హే భగవాన్' చిత్రం పేరు మార్చుకుంది. సెన్సార్ బోర్డు సూచనల మేరకు ఈ టైటిల్‌ని 'హే బల్వంత్'గా మార్చినట్లు చిత్ర బృందం ప్రకటించింది. గోపీ అచ్చర తెరకెక్కించిన ఈ సినిమా ఈనెల 20న థియేటర్లలోకి రానుంది. ఈ నేపథ్యంలోనే సోమవారం హైదరాబాద్‌లో విలేకర్లతో చిత్ర విశేషాలు పంచుకుంది కథానాయిక శివానీ నాగారం.

"అంబాజీ పేట మ్యారేజి బ్యాండు' తర్వాత సుహాస్‌తో నాకిది రెండో సినిమా. అందులో కథతో పాటు నా పాత్ర చాలా గాఢతతో నిండి ఉంటుంది. కానీ, ఈ సినిమా ఆద్యంతం వినోదాత్మకంగానే ఉంటుంది. నా పాత్ర అమాయకంగా కనిపిస్తూనే అందర్నీ నవ్విస్తుంటుంది. నేనెంతో ఎంజాయ్ చేస్తూ చేసిన పాత్రిది. ఇందులోని తండ్రీ – కొడుకుల అనుబంధం అందరి మనసుల్ని హత్తుకుంటుంది. విరామ సన్నివేశాలు ప్రతి ఒక్కర్నీ ఆశ్చర్యపరిచేలా ఉంటాయి. సుహాస్ నాకు మంచి మిత్రుడు. ఈ సినిమాలో మా ఇద్దరి మధ్య వచ్చే సన్నివేశాల్ని ప్రేక్షకులు బాగా ఎంజాయ్ చేస్తారు. అలాగే సుహాస్ – సుదర్శన్‌ల ట్రాక్‌తో పాటు వెన్నెల కిశోర్ పాత్ర కూడా చాలా నవ్విస్తుంది. దీంట్లో నరేశ్ చేసే ఫ్యామిలీ బిజినెస్ ఏంటన్నది తెరపై చూసి తెలుసుకోవాల్సిందే. దీనితో హ్యాట్రిక్ కొడతాననే నమ్మకముంది".

"నేను నటిని అవ్వాలని ఎప్పుడూ అనుకోలేదు. కానీ, ఇంట్లో వాళ్ల ప్రోత్సాహంతో ఇక్కడికి రావడం.. లక్కీగా ఆరంభంలోనే మంచి సినిమాలు పడటం.. నాకు చక్కటి గుర్తింపు తెచ్చిపెట్టింది. నా దృష్టిలో సినిమా అంటే సినిమానే. కథ, పాత్ర నచ్చితేనే ఏదైనా ఒప్పుకుంటా. ఎందుకంటే నేను ఎలాంటి నేపథ్యం లేకుండా ఇక్కడి దాకా వచ్చా. ప్రేక్షకులిచ్చిన ఆ గుర్తింపును నిలుపుకోవడమే నాకు ముఖ్యం. నాకు వంద సినిమాలు చేయాలని లేదు. చేసినవి అయిదు చిత్రాలైనా మంచి కథలతోనే చేస్తాను. నాకు కథ నచ్చిందంటే కాంబినేషన్‌తో సంబంధం లేకుండా సినిమా ఒప్పుకుంటా".

"ప్రస్తుతం నటులతో పాటు రచయితలు, దర్శకులు ఎక్కువయ్యారు. తెలుగమ్మాయిలకు ఎక్కువ అవకాశాలు వస్తున్నాయి. ఇప్పుడు ప్రేక్షకులు చిన్న – పెద్ద సినిమాలని తేడాలు చూపించట్లేదు. కంటెంట్ బాగుందంటే చిన్న చిత్రాల్ని కూడా పెద్ద సినిమాలు చేసేస్తున్నారు. కెరీర్ ఆరంభంలో చాలా మంది నాతో వెంట వెంటనే సినిమాలు చేయకపోతే కనిపించకుండా పోతావని సలహాలిచ్చారు. కానీ, నేను సినిమాల పరంగా ఆచితూచే అడుగులేస్తున్నా. 'ఈ అమ్మాయి ఎప్పుడూ మంచి సినిమాలే చేస్తుంది' అనే మాట అందరి నోట వినాలని ఉంది. సాయిపల్లవి, నిత్యామేనన్ లాంటి వాళ్లంతా సెలక్టివ్‌గానే సినిమాలు చేస్తున్నారు. నేనూ వాళ్ల బాటలోనే ముందుకెళ్తా".

"నటిగా నాకు అన్ని రకాల జానర్లు చేయాలని ఉంది. రొమాంటిక్ కామెడీ చిత్రాల్ని ఎక్కువ ఇష్టపడతా. నేను నటించిన సినిమాలు ఓటీటీలోకి రావడం వల్ల అన్ని భాషల నుంచి ఆఫర్లు వస్తున్నాయి. ప్రస్తుతం తమిళంలో రెండు సినిమాలు.. తెలుగులో రెండు చిత్రాలు చర్చల దశలో ఉన్నాయి. త్వరలోనే ఆ చిత్ర వివరాల్ని అధికారికంగా వెల్లడిస్తా".



# 'జై హనుమాన్' సన్నాహాలు

'హను–మాన్' సినిమాతో జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్నారు దర్శకుడు ప్రశాంత్ వర్మ. ఇప్పుడాయన ఈ చిత్రానికి కొనసాగింపుగా 'జై హనుమాన్'ను పట్టాలెక్కించేందుకు సిద్ధమవుతున్నారు. రిషబ్ శెట్టి టైటిల్ పాత్ర పోషిస్తున్న ఈ పాన్ ఇండియా సినిమాని మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మించనున్న సంగతి తెలిసిందే. ఇది వచ్చే వారం హంపీలో లాంఛనంగా ప్రారంభం కానుందని సమాచారం. దీనికి ఈనెల 22వ తేదీని ముహూర్తంగా ఎంచుకున్నట్లు తెలుస్తోంది. రామాయణంతో ముడిపడిన ఈ మైథలాజికల్ యాక్షన్ చిత్రం కోసం ప్రశాంత్ ఓ కొత్త ప్రపంచాన్ని సృష్టిస్తున్నట్లు తెలిసింది. ఇప్పటికే దీనికి సంబంధించిన ప్రీ విజువలైజేషన్ పనులు పూర్తయినట్లు ప్రచారం జరుగుతోంది. సినిమా ప్రారంభం రోజునే దీనికి సంబంధించిన మరిన్ని వివరాలు వెల్లడించే అవకాశముంది.



## అల్లు అర్జున్‌ను కలవాలంటే 42 రూల్స్..

# క్షమాపణలు చెప్పిన కావేరి

స్టార్ హీరో అల్లు అర్జున్‌ను ను కలవాలంటే 42 నిబంధనలు తప్పకుండా పాటించాలంటూ బ్రాండ్ స్ట్రాటజిస్ట్ కావేరి బరూవా చేసిన వ్యాఖ్యలు సామాజిక మాధ్యమాల వేదికగా వైరల్ అయిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో తాజాగా ఆమె క్షమాపణలు చెప్పారు.



తన వ్యాఖ్యలు తప్పుగా బయటకు వెళ్లాయని అన్నారు. తనవల్ల సదరు కథానాయకుడు గౌరవానికి భంగం వాటిల్లి ఉంటే అందుకు విచారిస్తున్నట్లు తెలిపారు. తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటున్నట్లు తెలియజేస్తూ ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు.

"గత కొన్ని రోజులుగా నా పాడ్‌కాస్ట్‌కు సంబంధించిన ఓ వీడియో సామాజిక మాధ్యమాల వేదికగా వైరల్ అవుతోంది. ఆ పాడ్‌కాస్ట్‌లో నేను కొన్ని ప్రకటనలు చేశా. అల్లు అర్జున్‌ను కలిసినప్పుడు చేయాల్సినవి.. చేయకూడనివి అంటూ 42 నిబంధనలు ఉంటాయని అన్నాను. ఇలా ప్రకటించడం సరైనది కాదని మరోసారి స్పష్టం చేస్తున్నా. నిబంధనలకు సంబంధించి ఎలాంటి ధ్రువీకరించని పత్రాలు లేకుండా ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సరికాదు. అల్లు అర్జున్ లేదా ఆయనకు సంబంధించి '42 నిబంధనల' పత్రమేమీ లేదు. పాడ్‌కాస్ట్‌లో నా మాటలు అలా దొర్లిపోయాయి. అవి వాస్తవం కాదని గుర్తించాలి. ఇలా మాట్లాడటం వల్ల సదరు కథానాయకుడి గౌరవ, ప్రతిష్ఠకు భంగం వాటిల్లినట్లు తెలిసింది. అందుకే నా వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటున్నా. నా వల్ల కలిగిన అసౌకర్యానికి చింతిస్తున్నా" అని కావేరి బరూవా ప్రకటించారు.

పాడ్‌కాస్ట్ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. "నటీనటుల విషయంలో ఒక్కొక్కరికీ ఒక్కోవిధమైన వ్యక్తిత్వం ఉంటుంది. అల్లు అర్జున్‌తో మరో రకమైన అనుభవం నేను ఎదుర్కొన్నా. ఆయనతో ఒక యాడ్ షూట్ చేశాం. దక్షిణాది నటులను కలిసే విషయంలో ఒక పద్ధతి ఉంటుంది. వాళ్ల పరివారం ఎక్కువ. అల్లు అర్జున్‌ను కలవడానికి ముందు ఏం చేయాలి? ఏం చేయకూడదు లాంటి 42 నిబంధనలు ఉంటాయి. ఈ విషయంలో మేనేజర్లు చాలా కఠినంగా ఉంటారు. హీరోకు షేక్‌హ్యాండ్ ఇవ్వొద్దు. తగిన దూరం పాటించాలి. హీరో సెట్‌లో ఉండగా ఫోన్ వినియోగించకూడదు" అంటూ కావేరి బరూవా అభిప్రాయం వ్యక్తంచేశారు.

# ఏఐ.. నిశ్శబ్దంగా సినిమా భాషని తిరగరాస్తోంది

చిత్రపరిశ్రమలో తదుపరి పెద్ద విభజన.. ఏఐ(కృత్రిమ మేధ)ని స్వీకరించేవారికి, వ్యతిరేకించేవారికి మధ్య ఉండదని, ఆ సాధనాలతో మేధో సంపత్తిని నిర్మించేవారికి, వాటిని ఉపయోగించేవారికి మధ్య ఉంటుందని అంటున్నారు హీరో రానా. తాజాగా



ఆయన ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్‌లో పాల్గొన్నారు. ఐదు రోజుల పాటు జరిగే ఈ సమ్మిట్‌లో తొలి రోజు "ఏఐ వర్సెస్ క్రియేటివిటీ: స్కిల్లింగ్ ఫర్ ఇన్నోవేషన్ ఇన్ ది ఇంటెలిజెంట్ ఎకానమీ" అనే సెషన్‌లో భాగమైన రానా కృత్రిమ మేధ సినిమాలపై చూపుతున్న ప్రభావం గురించి మాట్లాడారు. "నిశ్శబ్దంగా సినిమా భాషను తిరగరాస్తోంది కృత్రిమ మేధ. గతంలో ఒక షాట్ పూర్తి చేయడానికి 3 నుంచి 5 రోజులు పట్టేది. కానీ ఇప్పుడు అది కేవలం రెండు నుంచి మూడు గంటలకు తగ్గింది. అంతేకాకుండా ఒక చిత్రనిర్మాత షూటింగ్ ప్రారంభం కాకముందే తన సినిమాను చూడవచ్చు. ఇది నటుల స్థానాన్ని కూడా భర్తీ చేయగలదు. కానీ కథ చెప్పడం, సందర్భాన్ని అర్థం చేసుకోవడం లాంటి కొన్ని ప్రధాన నైపుణ్యాలను ఏఐతో భర్తీ చేయలేమ"ని అన్నారు.

# కథ ఇంకా పూర్తి కాలేదు

ఒకప్పుడు తన అకౌంట్‌లో రూ.50వేలు చూడటం ఓ కల అని విశ్వక్ సేన్ (ఎఱంస్త్రఘుని ావఅ) అన్నారు. 'హిట్' సినిమాకు అడ్వాన్స్ బ్యాంక్‌లో పడే వరకూ తన అకౌంట్‌లో అంత డబ్బు ఎప్పుడూ చూడలేదని గుర్తుచేసుకున్నారు.



తాజాగా ఓ చిట్‌చాట్‌లో పాల్గొన్న ఆయన కెరీర్ ప్రారంభ రోజుల గురించి పంచుకున్నారు. "మా నాన్న కరాటే నేర్పించేవారు. దానివల్ల డబ్బులు రావడం లేదని కన్‌స్ట్రక్షన్ ఫీల్డ్‌లోకి వచ్చారు. నేను పుట్టినప్పుడు మాకు సొంత ఇల్లు కూడా లేదు. పెద్ద చదువులు చదవాలంటే డబ్బులు ఎక్కువవుతాయని డిగ్రీలో చేరాను. నా అకౌంట్‌లో రూ.లక్ష చూస్తే చాలు అనుకున్నాను. 'ఫలక్‌నుమా దాస్' రిలీజ్ అయిన తర్వాతనే మొదటిసారి నా అకౌంట్‌లో అంత డబ్బు చూశాను. అంతకు రెండు రోజుల ముందు 'హిట్' సినిమాకు అడ్వాన్స్ ఇచ్చినప్పుడు బ్యాంక్ ఖాతాలో రూ.50వేలు చూసి ఆనందించాను"."నేను ఏ విషయాన్ని అయినా ముక్కుసూటిగా చెబుతాను. దానివల్ల కొన్నింటిని కోల్పోయాను. కానీ, కొన్ని విషయాల్లో గర్వంగా ఉన్నా. ఇంట్లో, బయట.. ఎక్కడైనా ఒకేలా ఉంటాను. చిన్నప్పటినుంచి ఎలా ఉన్నానో, ఇప్పుడు కూడా అలానే ఉన్నా. ఇండస్ట్రీకి వచ్చాను కదా.. అని సడన్‌గా బుద్ధుడిలా మారిపోలేను. నా దృష్టిలో ఒక్కసారి వ్యక్తిత్వాన్ని కోల్పోతే మనిషి బతికి ఉన్నా వృథానే. అందుకే దాన్ని వదులుకోను. క్యారెక్టర్‌ని కోల్పోతే మనపై మనకే గౌరవం పోతుంది. ఇలాఉంటే ఇండస్ట్రీలో రాణించలేనని చాలామంది భయపెట్టారు. 'కొన్ని రోజుల్లోనే వెళ్లిపోతావు', 'ఉండనివ్వరు నిన్ను' అని అన్నారు. మన సినిమాలే మన గురించి మాట్లాడతాయని నమ్ముతాను. సినిమా హిట్ అయితే అందులో హీరో ఎవరు అని కూడా చూడకుండా థియేటర్‌కు వస్తారు. అలాగే కథ బాగోకపోతే హీరో మనవాడే కదా అని అనుకొని సినిమాను ఎవరూ హిట్ చేయరు" అని అన్నారు.

'దల్దాల్' సిరీస్‌లో డీసీపీ రీటా ఫెరీరా పాత్రలో కనిపించి నిందితుల్ని పరుగులు పెట్టించింది బాలీవుడ్ కథానాయిక భూమి పెడ్నేకర్. అమ్రిత్ రాజ్ గుప్తా దర్శకత్వం వహించిన ఈ సిరీస్‌కు సురేశ్ త్రివేణి సృష్టికర్త. ఇటీవలే విడుదలై ప్రేక్షకుల్ని అలరించిందీ సిరీస్. ఇప్పుడీ క్రైమ్ థ్రిల్లర్‌కు సీక్వెల్‌గా సీజన్ 2ను తీర్చిదిద్దుతున్నట్లు తెలుస్తోంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న సురేశ్ త్రివేణి 'దల్దాల్ 2' గురించి కొన్ని ఆసక్తికర విషయాల్ని పంచుకున్నారు. "మేము సీజన్ 2కు సిద్ధంగా ఉన్నాం. రచయితలు ఈ సిరీస్ కోసం మూడేళ్లుగా పనిచేస్తున్నారు. వారు కూడా ముందుకు రావడానికి ఆసక్తిగా ఉన్నారు. ఇందులో హత్యకు సంబంధించిన రహస్యాన్ని డీసీపీ రీటా ఫెరీరా ఛేదించవచ్చు. కానీ అసలు కథ ఇంకా పూర్తి కాలేదు. మొదటి భాగానికి వచ్చిన అన్ని అభిప్రాయాల్ని పరిగణనలోకి తీసుకుంటున్నాం. త్వరలోనే సరైన నిర్ణయం తీసుకొని అధికారికంగా వెల్లడిస్తాం" అని తెలిపారు.

కథ ఇంకా పూర్తి కాలేదు

'దల్దాల్' సిరీస్‌లో డీసీపీ రీటా ఫెరీరా పాత్రలో కనిపించి నిందితుల్ని పరుగులు పెట్టించింది బాలీవుడ్ కథానాయిక భూమి పెడ్నేకర్. అమ్రిత్ రాజ్ గుప్తా దర్శకత్వం వహించిన ఈ సిరీస్‌కు సురేశ్ త్రివేణి సృష్టికర్త. ఇటీవలే విడుదలై ప్రేక్షకుల్ని అలరించిందీ సిరీస్. ఇప్పుడీ క్రైమ్ థ్రిల్లర్‌కు సీక్వెల్‌గా సీజన్ 2ను తీర్చిదిద్దుతున్నట్లు తెలుస్తోంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న సురేశ్ త్రివేణి 'దల్దాల్ 2' గురించి కొన్ని ఆసక్తికర విషయాల్ని పంచుకున్నారు. "మేము సీజన్ 2కు సిద్ధంగా ఉన్నాం. రచయితలు ఈ సిరీస్ కోసం మూడేళ్లుగా పనిచేస్తున్నారు. వారు కూడా ముందుకు రావడానికి ఆసక్తిగా ఉన్నారు. ఇందులో హత్యకు సంబంధించిన రహస్యాన్ని డీసీపీ రీటా ఫెరీరా ఛేదించవచ్చు. కానీ అసలు కథ ఇంకా పూర్తి కాలేదు. మొదటి భా?గానికి వచ్చిన అన్ని అభిప్రాయాల్ని పరిగణనలోకి తీసుకుంటున్నాం. త్వరలోనే సరైన నిర్ణయం తీసుకొని అధికారికంగా వెల్లడిస్తాం" అని తెలిపారు.



## బిరుదు రాజమల్లు ఆశయ సాధన...

### వారసునికి మున్సిపల్ చైర్మన్ పదవి...



ఓదెల//ఫిబ్రవరి 17 **ఆకాంక్ష :** స్వర్గీయ పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే బిరుదు రాజమల్లు ఆశయాన్ని నెరవేర్చుతూ ఆయన వారసుడు బిరుదు రాధాకృష్ణకు సుల్తానాబాద్ మున్సిపల్ చైర్మన్ పదవి దక్కడం ఆనందకరమని తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు, మార్కెట్ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ పేర్కొన్నారు.గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో పెద్దపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ విజయానికి స్వర్గీయ రాజమల్లు చేసిన కృషి చిరస్మరణీయమని ఆయన గుర్తు చేశారు. రాజమల్లు మరణానంతరం ఆయన కుటుంబానికి అండగా నిలుస్తానని ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న స్థానిక ఎమ్మెల్యే విజయరమణారావు, వారసుడికి మున్సిపల్ చైర్మన్ పదవి కల్పించడం ద్వారా తన నిబద్ధతను చాటారని కొనియాడారు.బీసీ వర్గాల అభ్యున్నతికి రాజమల్లు వేసిన బాటను కొనసాగిస్తూ ప్రజల విశ్వాసానికి తగిన విధంగా పనిచేయాలని నూతన చైర్మన్ బిరుదు రాధాకృష్ణకు ఆకాంక్షించారు.ప్రజాసేవలో పారదర్శకత, నిబద్ధతతో ముందుకు సాగి సుల్తానాబాద్ పట్టణ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.ఈ సందర్భంగా గుండేటి ఐలయ్య యాదవ్, ఇతర నాయకులు బిరుదు రాధాకృష్ణను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసి సన్మానించారు. కార్యక్రమంలో అశోక్ పటేల్, కలీం తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఎన్నికలు జరిగేవరకు నేనే అధ్యక్షుడిని...

### హైకోర్టు ఉత్తర్వులు...




పెద్దపల్లిటౌన్//ఫిబ్రవరి 17 **ఆకాంక్ష :** ఎన్నికలు జరిగేవరకు పెద్దపల్లి జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా తానే కొనసాగుతానని అధ్యక్షులు లకిడి భాస్కర్ స్పష్టం చేశారు. మంగళవారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, తనను అధ్యక్ష పదవి నుండి తొలగించిన తీర్మానం చెల్లదని గౌరవ తెలంగాణ హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చిందని తెలిపారు.తాను గత 25 సంవత్సరాలుగా న్యాయవాదిగా ప్రాక్టీస్ చేస్తూ పెద్దపల్లి బార్ అసోసియేషన్‌లో సేవలందిస్తున్నానని, కార్యవర్గంలో 6 సార్లు కార్యదర్శిగా, 3 సార్లు వరుసగా అధ్యక్షుడిగా ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికయ్యానని భాస్కర్ వివరించారు. 20252026 సంవత్సరానికి గాను కూడా బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నికై విధులు నిర్వహిస్తున్న సమయంలో కొంతమంది సీనియర్ న్యాయవాదుల ప్రోద్బలంతో నిబంధనలకు విరుద్ధంగా తనపై చర్యలు తీసుకున్నారని ఆరోపించారు. తనకు ఎలాంటి నోటీసు ఇవ్వకుండా, వివరణ కోరకుండా అక్రమంగా కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేసి తనపై అసత్య ఆరోపణలు చేస్తూ సభ్యత్వం నుంచి ఒక సంవత్సరం పాటు సస్పెండ్ చేసి, అధ్యక్ష పదవి నుంచి తొలగిస్తూ ఉపాధ్యక్షుడు ఠాకూర్ అజయ్ క్రాంతి సింగ్‌ను అధ్యక్షుడిగా నియమించారని ఆయన తెలిపారు. పెద్దపల్లి నూతన కోర్టుల భవన సముదాయం రాఘవాపూర్ గ్రామ శివారులో కేటాయించిన స్థలంలో నిర్మాణం చేయడాన్ని వ్యతిరేకిస్తూ చేసిన తీర్మానానికి తాను వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నానని ఆరోపణలు చేశారని, అవన్నీ అసత్యమని స్పష్టం చేశారు.ఈ ఘటనపై తెలంగాణ బార్ కౌన్సిల్‌ను ఆశ్రయించగా, ఇరుపక్షాల వాదనలు విన్న అనంతరం తనపై చేసిన ఆరోపణలకు ఎలాంటి సాక్ష్యాధారాలు లేవని పేర్కొంటూ తన తొలగింపు తీర్మానాన్ని రద్దు చేసినట్లు చెప్పారు. ఆ తీర్పును భారత బార్ కౌన్సిల్ వద్ద సవాలు చేయగా తాత్కాలికంగా నిలిపివేసినా, ఆ నిర్ణయాన్ని తెలంగాణ హైకోర్టులో సవాలు చేయగా ఈ నెల 11న హైకోర్టు భారత బార్ కౌన్సిల్ తాత్కాలిక ఉత్తర్వులను కొట్టివేసి తానే అధ్యక్షుడిగా కొనసాగాలని స్పష్టం చేసినట్లు తెలిపారు.హైకోర్టు తీర్పు నేపథ్యంలో తనను అక్రమంగా ఇబ్బందులకు గురిచేసిన వారు ఇకపై చట్టపరంగా వ్యవహరించాలని, లేదంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటానని లకిడి భాస్కర్ హెచ్చరించారు.ఈ సమావేశంలో బార్ అసోసియేషన్ కమిటీ సభ్యులు గౌరీశెట్టి సత్యనారాయణ, పుట్ట రవి, సీనియర్ న్యాయవాది దోనేటి కిష్టయ్య, వంగల రవీందర్, కోంద్ర నారాయణ, బుర్ల వంశీకృష్ణ, ఠాకూర్ రఘువీర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి జిల్లాలో RTI కమిషనర్లకు ఘన సన్మానం...

### ప్రజాస్వామ్య బలపాటుకు సమాచార హక్కు చట్టం కీలకం: పెర్క శ్యామ్

పెద్దపల్లిటౌన్ //ఫిబ్రవరి 17 **ఆకాంక్ష :** పెద్దపల్లి జిల్లాలోని వైట్ హౌస్‌లో తెలంగాణ రాష్ట్ర సమాచార హక్కు కమిషన్ గౌరవ కమిషనర్లకు మంగళవారం ఘన సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బ్రజజ నాయకులు పెర్క శ్యామ్ ప్రధాన అతిథిగా హాజరై కమిషనర్లను శాలువాలతో సత్కరించారు.తెలంగాణ రాష్ట్ర సమాచార హక్కు కమిషన్‌కు చెందిన ఇన్ఫర్మేషన్ కమిషనర్ పి.వి. శ్రీనివాసరావు, ఇన్ఫర్మేషన్ కమిషనర్-×× మొహ్సినా పర్వీన్, ఇన్ఫర్మేషన్ కమిషనర్ దేశాల భూపాల్, ఇన్ఫర్మేషన్ కమిషనర్ బొరెడ్డి అయోధ్య రెడ్డి లను ఈ సందర్భంగా ఘనంగా అభినందించారు.ఈ సందర్భంగా పెర్క శ్యామ్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం ప్రజాస్వామ్య వ్యవస్థలో పారదర్శకత, బాధ్యతాయుత పరిపాలనను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తోందని అన్నారు. ప్రభుత్వ వ్యవస్థపై ప్రజలకు నమ్మకం పెంచడంలో ఈ చట్టం ఎంతో దోహదపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.అలాగే కమిషనర్లు నిష్పక్షపాతంగా, న్యాయ బద్ధంగా వ్యవహరిస్తూ ప్రజల సమస్యలకు సమర్థవంతమైన పరిష్కారాలు చూపుతున్నారని కొనియాడారు. ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా సమాచారం అందించడంలో సమాచార హక్కు కమిషన్ చేస్తున్న సేవలు అభినందనీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పిపి డొంకెన రవి, డాక్టర్ శ్రీనివాస్ సుకుమార్, మేకల సతీష్, దాసరి సతీష్, కండె సాగర్, వేముల మల్లేశం తదితరులు పాల్గొన్నారు.ఈ సన్మాన కార్యక్రమం పెద్దపల్లి జిల్లాలో చట్టంపై అవగాహన పెంపొందించడంతో పాటు ప్రజాస్వామ్య విలువలను బలోపేతం చేసే దిశగా ప్రాముఖ్యతను సంతరించుకుంది.

## సెల్ఫీ వీడియో తీసుకుంటూ పురుగుల మందు సేవించిన వ్యక్తి...



కొత్తగూడెం//ఫిబ్రవరి 17 **ఆకాంక్ష :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని భూర్గంపాడు మండలం సారపాక మేడే కాలనీలో నివసిస్తున్న లాకవత్ వెంకన్న ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన స్థానికంగా తీవ్ర సంచలనం రేపింది. కుటుంబ కలహాలు, ఆర్థిక ఇబ్బందులు కారణంగా తీవ్ర మనస్తాపానికి గురైన వెంకన్న సెల్ఫీ వీడియో తీసుకుంటూ పురుగుల మందు సేవించినట్లు తెలిసింది. స్థానికుల సమాచారం మేరకు, వెంకన్న గతంలో సారపాక ప్రాంతంలో ఆటో నడుపుతూ జీవనం సాగించేవాడు. కుటుంబ పోషణ కోసం తరువాత ఉపాధి నిమిత్తం హైదరాబాద్‌కు వెళ్లి కారు డ్రైవర్‌గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తూ వచ్చాడు. అయితే ఇటీవల అతని భార్య మరొక వ్యక్తితో అక్రమ సంబంధం పెట్టుకున్నట్లు సమాచారం అతనికి తెలిసినట్లు కుటుంబ సభ్యులు వెల్లడించారు. ఈ విషయమై భార్యను నిలదీయగా తనపై తప్పుడు కేసులు పెట్టి వేధింపులకు గురిచేసిందని వెంకన్న తనకు తెలిసిన వారికి తెలిపినట్లు తెలుస్తోంది.ఈ పరిణామాలతో తీవ్ర మానసిక ఆందోళనకు లోనైన వెంకన్న, తన ఆవేదనను సెల్ఫీ వీడియో ద్వారా వ్యక్తం చేస్తూ పురుగుల మందు సేవించినట్లు సమాచారం. ఈ ఘటనను గమనించిన స్థానికులు వెంటనే స్పందించి, అతడిని అత్యవసరంగా భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. వెంకన్న ఆరోగ్య పరిస్థితిపై వైద్యులు పర్యవేక్షణ కొనసాగిస్తున్నారని,ప్రస్తుతం చికిత్స అందిస్తున్నట్లు ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు సమాచారం.

## ఏడుపాయల రథోత్సవం నాగ్సన్‌పల్లి ప్రత్యేకత...



మెదక్//ఫిబ్రవరి 17 **ఆకాంక్ష :** మెదక్ జిల్లాలోని పాపన్నపేట మండల పరిధిలో మంజీర నది ఒడ్డున వెలసిన శ్రీ ఏడుపాయల వన దుర్గ మాత దేవస్థానంలో జరిగే రథోత్సవం నాగ్సన్‌పల్లి గ్రామానికి ప్రత్యేక గుర్తింపును తీసుకొస్తోంది. నాగ్సన్‌పల్లి గ్రామ శివారులో స్వయంగా వెలసిన అమ్మవారిని ప్రతీ సంవత్సరం మూడు రోజులపాటు భక్తిశ్రద్ధలతో నిర్వహించే జాతరలో శివరాత్రి, బండ్లు తిరుగుట, రథోత్సవం ముఖ్య ఘట్టాలుగా నిలుస్తున్నాయి.ప్రాచీన కాలం నుంచి వస్తున్న ఆనవాయితీ ప్రకారం బండ్లు తిరుగుట కార్యక్రమంలో గ్రామంలోని తలారి వర్గాలు, పొలబోయినవారు అమ్మవారి వద్ద నుంచి బొట్టు తీసుకుని ప్రతి బండికి పెట్టడం సంప్రదాయంగా కొనసాగుతోంది. ఈ కార్యక్రమం గ్రామంలో



సామూహిక భక్తి, ఐక్యతకు ప్రతీకగా నిలుస్తోంది.జాతరలో చివరి ఘట్టమైన రథోత్సవం రోజు గ్రామంలోని 18 రకాల వృత్తి వర్గాలు తమ తమ సంప్రదాయ వృత్తులను ప్రదర్శిస్తూ ఉత్సవాన్ని మరింత వైభవంగా జరుపుకుంటారు. గ్రామంలోని గంగారెడ్డి వారి ఇంటి వద్దకు ఎండోమెంట్స్ శాఖ ఈవో, పోలీస్ సిబ్బంది డప్పు చప్పుళ్ల మధ్య గంగారెడ్డిని శాలువాలతో సత్కరించి ఆలయానికి తీసుకువెళ్లడం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. అనంతరం ఘనంగా రథోత్సవం ప్రారంభమవుతుంది.నాగ్సన్‌పల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఈ ఆలయం ఉండటం, అలాగే పూర్వకాలం నుంచి వస్తున్న సంప్రదాయాలు, విశిష్ట ఆచారాల కారణంగా పాపన్నపేట మండలంలో నాగ్సన్‌పల్లికి ప్రత్యేక స్థానం లభించింది. ఈ కార్యక్రమంలో ఎండోమెంట్స్ శాఖ సిబ్బంది, పోలీస్ శాఖ సిబ్బంది, పావని పట్టే ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్, గ్రామ పెద్దలు,యువకులు పెద్ద ఎత్తున పాల్గొని ఉత్సవాన్ని విజయవంతం చేశారు.

## అభివృద్ధి దిశగా రాష్ట్రాన్ని నడిపించిన మహానేతకు ప్రత్యేక పూజలు...

### ఘనంగా ఓదెలలో కెసిఆర్ 72వ జన్మదిన వేడుకలు...



ఓదెల//ఫిబ్రవరి 17 **ఆకాంక్ష :** తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి మార్గంలో నడిపించి ప్రజల హృదయాలలో చెరగని ముద్ర వేసిన మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కెసిఆర్) 72వ జన్మదిన వేడుకలు ఓదెల మండలంలో ఘనంగా నిర్వహించారు. మండల శాఖ అధ్యక్షుడు ఐరెడ్డి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి సంబరాల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఓదెల శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుంచే ఆలయ ప్రాంగణం సందడి వాతావరణంతో కళకళలాడింది. స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు చేసి కెసిఆర్ ఆయురారోగ్యాలతో నిండిన దీర్ఘాయుష్షు కలిగి ఉండాలని, రాష్ట్ర ప్రజలు సుఖశాంతులతో జీవించాలని ప్రార్థనలు చేశారు. భక్తులు, కార్యకర్తలు కలిసి స్వామివారి సన్నిధిలో ప్రత్యేక హారతులు అందించి, సామూహిక ప్రార్థనలు చేశారు.పూజల అనంతరం కార్యక్రమ స్థలంలో కెసిఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని భారీ కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు. కార్యకర్తలు ఒకరికి ఒకరు మిఠాయిలు పంచుకుంటూ ఆనందాన్ని పంచుకున్నారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు కెసిఆర్ సేవలను స్మరించుకుంటూ నినాదాలు చేస్తూ వేడుకలను మరింత ఉత్సాహంగా తీర్చిదిద్దారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ కెసిఆర్ దూరదృష్టి గల నాయకుడిగా తెలంగాణ రాష్ట్రానికి పునాది వేసి అభివృద్ధి పథంలో నడిపించారని కొనియాడారు. ఆయన పాలనలో రైతులకు సంక్షేమ పథకాలు, పేదల అభ్యున్నతి, మౌలిక వసతుల విస్తరణ, సాగునీటి ప్రాజెక్టులు, విద్యా, వైద్య రంగాలలో చేపట్టిన కార్యక్రమాలు చరిత్రలో నిలిచిపోయేలా ఉన్నాయని పేర్కొన్నారు. రైతు బంధు, రైతు భీమా, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ వంటి పథకాల ద్వారా లక్షలాది కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించారని గుర్తు చేశారు. కెసిఆర్ నాయకత్వంలో రాష్ట్రం నీటిపారుదల రంగంలో ముందడుగు వేసిందని, పల్లెల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చి గ్రామీణ మౌలిక సదుపాయాలను



మెరుగుపరిచారని తెలిపారు. గ్రామాలకు రోడ్లు, విద్యుత్, తాగునీరు వంటి సౌకర్యాలు అందుబాటులోకి తీసుకువచ్చి ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచిన నాయకుడిగా ఆయన పేరు చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు. తెలంగాణ స్వాభిమానం కోసం నిరంతరం పోరాడిన మహానేతగా కెసిఆర్ ప్రజల గుండెల్లో నిలిచిపోయారని నాయకులు పేర్కొన్నారు.ఈ వేడుకల్లో మాజీ జడ్పీటీసీ గంట రాములు యాదవ్, యూత్ అధ్యక్షుడు శ్రీకాంత్ గౌడ్, ఓదెల సర్పంచ్ కానికిరెడ్డి సతీష్, హరిపురం సర్పంచ్ నాగరాజు యాదవ్, శానగొండ సర్పంచ్ జీల రాజు యాదవ్, గోపరపల్లె సర్పంచ్ మద్దెవేణా రవి యాదవ్, పోతుగంటి రాజు, కంకణాల మధుసూదన్ రెడ్డి, అరెల్లి మొండయ్య, చింత మొగిలి, మండలంలోని అన్ని గ్రామ శాఖ అధ్యక్షులు, యూత్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.కెసిఆర్ జన్మదిన వేడుకలు ఓదెల మండలంలో ఉత్సాహంగా, భక్తి శ్రద్ధలతో నిర్వహించబడగా, ప్రజలు ఆయనకు దీర్ఘాయుష్షు కలగాలని కోరుతూ ఆనందోత్సాహాలతో కార్యక్రమాన్ని ముగించారు.

## వన్ టౌన్ పోలీస్ స్టేషన్ వివాదాల కేంద్రమా...

**గోదావరిఖనిలో సీఐ ఇంద్రసేనారెడ్డి తీరుపై తీవ్ర విమర్శలు...**

**సీఐ ఇంద్రసేనారెడ్డిపై ఎన్ని వివాదాలు వచ్చిన ఉన్నతధికారులు చర్యలు తీసుకోరా...**






పెనగొండ సతీష్(ఫిబ్రవరి 17 **ఆకాంక్ష :** పెద్దపల్లి జిల్లా గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో ఉన్న వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ ఇటీవలి కాలంలో వివాదాలకు కేంద్ర బిందువుగా మారింది. నల్లబంగారం విస్తరించి ఉన్న ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, వరంగల్, ఖమ్మం కోల్‌బెల్ట్ ప్రాంతాల్లో అత్యంత ప్రాధాన్యత కలిగిన ఈ పోలీస్ స్టేషన్ ఇప్పుడు ఒక అధికారి వ్యవహారశైలితో తీవ్ర విమర్శలను ఎదుర్కొంటోంది. “మాంచెస్టర్ ఆఫ్ ఇండియా”గా పేరుగాంచిన రామగుండం పారిశ్రామిక ప్రాంతానికి గుండెకాయగా నిలిచిన ఈ ప్రాంతంలో, పోలీస్ వ్యవస్థ ప్రతిష్టకే మచ్చ తెచ్చే విధంగా సదురు సీఐ వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.పెద్దపల్లి జిల్లా గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్‌గా బాధ్యతలు స్వీకరించిన సీఐ ఇంద్రసేనారెడ్డి అప్పటి నుండి వివాదాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారారని స్థానికులు, ప్రజాసంఘాలు ఆరోపిస్తున్నాయి. పోలీస్ స్టేషన్‌కు ఫిర్యాదులతో వచ్చే వారితో దురుసుగా ప్రవర్తించడం, ఉన్నతాధికారుల ఆదేశాలను పట్టించుకోకపోవడం, ఒక వర్గానికే మద్దతు ఇవ్వడం వంటి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా దళితుల పట్ల వివక్షతో ప్రవర్తిస్తున్నారనే ఆరోపణలు తీవ్రంగా వినిపిస్తున్నాయి.ఇటీవల చోటు చేసుకున్న ఘటనలు పరిస్థితిని మరింత ఉద్రిక్తంగా మార్చాయి. బస్టాండ్ కాలనీలో స్వప్న అనే మహిళపై జరిగిన దాడి ఘటనలో కేసు నమోదు చేయకుండా నిర్లక్ష్యం చేశారని ఆరోపణలు వచ్చాయి. బాధితురాలు ఉన్నతాధికారులను ఆశ్రయించినా స్పందన రాకపోవడంతో మానవ హక్కుల సంఘాలు, దళిత సంఘాల సహాయంతో నిరసనలు చేపట్టిన తర్వాతే కేసు నమోదు చేయబడిందని చెబుతున్నారు.మరో ఘటనలో కుటుంబ వివాదం నేపథ్యంలో పోలీస్ స్టేషన్ వద్దకు వచ్చిన వ్యక్తిని సీఐ చెంపదెబ్బ కొట్టాడని బాధితుడు ఆరోపించాడు. ఈ సంఘటనపై కూడా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ చర్యలు తీసుకోలేదని బాధితులు చెబుతున్నారు.అలాగే సదానందం అనే కానిస్టేబుల్ కులం పేరుతో దూషించారని చేసిన ఫిర్యాదు కూడా సరైన రీతిలో విచారణ చేయకుండా సాక్షులను బెదిరించారని ఆరోపించారు. ఫిర్యాదు పురోగతిపై ప్రశ్నించినందుకు తనను, తన భార్యను అవమానపరిచారని బాధితుడు పేర్కొన్నాడు.సింగరేణి కార్మికుడు కోరే శంకర్ విషయంలో కూడా ఇదే తరహా ఆరోపణలు వచ్చాయి.తన ఫిర్యాదును పరిగణలోకి తీసుకోకుండా, తనపైనే కేసు నమోదు చేయడంతో మనస్తాపానికి గురై ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు తెలిసింది. ఈ ఘటనపై దళిత సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. ఇక ఇటీవల న్యాయవాది మార్కాపూరి తిలక్‌పై జరిగిన దాడి ఘటన మరింత సంచలనంగా మారింది. ఈ ఘటనపై ఖని కోర్టులో ప్రైవేట్ కంప్లైంట్ నమోదవడంతో సీఐ ఇంద్రసేనారెడ్డి




వ్యవహారశైలి మరోసారి ప్రశ్నార్థకంగా మారింది. న్యాయవాదిపై దురుసుగా ప్రవర్తించడమే కాకుండా నగదు,మొబైల్ స్వాధీనం చేసుకున్నారనే ఆరోపణలు కోర్టు దృష్టికి తీసుకెళ్లబడ్డాయి. ఈ కేసును జఖీ చీశీ.93/2026గా నమోదు చేసి విచారణను బుధవారానికి వాయిదా వేశారు.ఈ ఘటనల నేపథ్యంలో గోదావరిఖని న్యాయవాదులు నిరసన బాట పట్టారు. నాలుగో రోజుకు చేరుకున్న ఈ ఆందోళనలతో మూడు మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టులు, సీనియర్ సివిల్ జడ్జి, అదనపు జిల్లా కోర్టుల్లో విధులు స్తంభించాయి. సీఐపై చర్యలు తీసుకోవాలని న్యాయవాదులు, ప్రజాసంఘాలు, దళిత సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.ఇదిలా ఉండగా, రాత్రి వేళ షాపులు మూసివేయలేదని సాధారణ వ్యాపారులపై దురుసుగా ప్రవర్తించడం, కొబ్బరికాయలు అమ్మే వ్యాపారిపై చేయి చేసుకోవడం వంటి ఘటనలు కూడా స్థానికుల్లో అసంతృప్తిని పెంచుతున్నాయి. ప్రధాన చౌరస్తాల్లో ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, బిర్యాని షాపులు రాత్రివేళల వరకు నడుస్తున్నా వాటిపై చర్యలు లేకపోవడం, చిన్న వ్యాపారులపై మాత్రమే కఠిన చర్యలు తీసుకోవడం పై ప్రజలు ప్రశ్నిస్తున్నారు.గతంలో ఇదే పోలీస్ స్టేషన్‌లో ఎస్సైగా ఉన్న సమయంలో ఒక దళిత యువకుడిని నడిరోడ్డుపై కొట్టిన ఘటనలో సస్పెన్షన్‌కు గురైన ఇంద్రసేనారెడ్డి, ప్రస్తుతం సీఐగా బాధ్యతలు చేపట్టిన తర్వాత కూడా అదే తరహా వివాదాలు కొనసాగుతున్నాయని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.ఈ పరిస్థితులు ఇలాగే కొనసాగితే పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారే అవకాశం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని ప్రజాసంఘాలు, న్యాయవాదులు, దళిత సంఘాలు కోరుతున్నాయి. వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో సీఐగా విధులు నిర్వహిస్తున్న ఇంద్రసేనారెడ్డి పై ఇన్ని వివాదాలు వెంటాడుతున్న ఇప్పటివరకు ఉన్నతాధికారులు విచారణ చేపట్టారా.. విచారణ చేపడితే ఇటువంటి విషయాలు వెలుగులోకి వచ్చాయి.. అసలు ఈ అధికారి మీద చర్యలు తీసుకోక పోవడానికి కారణమేంటి... ఇలాంటి ఎన్ని సంఘటనలు జరిగినా ఉన్నతాధికారులు చూస్తూ ఊరుకుంటారా... సదురు సీఐ వెనుక ఉన్న రాజకీయ బలం ఏంటి...., ఈయన విధులు నిర్వహిస్తున్న పరిధిలో అతి ముఖ్యమైన శాఖలో ప్రజాస్వామ్యానికి మూల స్తంభమైన నాలుగు శాఖల్లో అన్ని శాఖలకు సంబంధించిన వారితో తగదాలు పెట్టుకొని వివాదాలకు నిలయంగా మారిన కూడా ఇటువంటి స్పందన లేకపోవడం ఇలాంటి ఎన్నో సమాధానం లేని ప్రశ్నలు ప్రజల్లో లేవనిత్తుతున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారుల స్పందించాలని పలువురు ప్రజలు, న్యాయవాదులు బాధితులు కోరుకుంటున్నారు

## నెలసరి ఆలస్యమవుతోందా - ఇవి చెక్ చేసుకోవాలంటున్న నిపుణులు!

రుతు క్రమంలో ఇబ్బందులకు మానసిక ఒత్తిడితోపాటు అధిక వ్యాయామమూ కారణం కావొచ్చుట!

నెలసరి కొన్నిసార్లు ముందుగా లేదంటే ఆలస్యంగా రావడం మామూలే! అయితే, కొంతమందిలో ప్రతిసారీ ఇలాగే జరుగుతుంటుంది. హార్మోన్ల అసమతుల్యతే దీనికి కారణమనుకుంటారు. కానీ, ఇది నిజం కాదంటున్నారు నిపుణులు. జీవనశైలి మార్పులు, పలు ఆరోగ్య సమస్యలూ ఇందుకు కారణం కావచ్చని చెబుతున్నారు. అందుకే ప్రతి నెలా పిరియడ్స్ ముందుగా లేదంటే ఆలస్యంగా వస్తున్నట్లు గమనిస్తే, ఎవరికి వారే స్వయంగా కొన్ని ప్రశ్నలు వేసుకోవాలని పేర్కొంటున్నారు. తద్వారా అసలు సమస్యేంటో గుర్తించి, మొదట్లోనే డాక్టర్‌ని సంప్రదించి చికిత్స తీసుకోవచ్చని సూచిస్తున్నారు. మరి, మిమ్మల్ని మీరు అడగాల్సిన ప్రశ్నలేంటో ఇప్పుడు తెలుసుకుందాం!

ఒత్తిడికి గురవుతున్నానా :

ప్రస్తుతం చిన్న చిన్న విషయాలకే ఒత్తిడికి గురవడం, ఆందోళన చెందడం చాలామందిలో కనిపిస్తుంది. అయితే, ఇలా ఒత్తిడికి గురైన ప్రతిసారీ శరీరంలో కార్టిసాల్ హార్మోన్ ఉత్పత్తి పెరుగుతుందంటున్నారు నిపుణులు. ఇది ఇతర హార్మోన్ల స్థాయుల పైనా ప్రతికూల ప్రభావం చూపుతుందని చెబుతున్నారు. ఈ క్రమంలో నెలసరిని క్రమబద్ధీకరించే ల్యుటినైజింగ్, ఫాలికల్ స్టిమ్యులేటింగ్ హార్మోన్, ఈస్ట్రోజెన్, ప్రొజెస్టరాన్ వంటి హార్మోన్ల స్థాయులు అదుపు తప్పుతాయని పేర్కొంటున్నారు. దీని ప్రభావం నెలసరిపై పడి.. తద్వారా ఇర్రెగ్యులర్ పిరియడ్స్‌కు దారితీస్తుందని తెలియజేస్తున్నారు. కాబట్టి నెలనెలా పిరియడ్స్ ఆలస్యమైతే.. ‘తాము ఏ విషయంలోనైనా టెన్షన్ పడుతున్నావ’ అని ఎవరికి వారే ప్రశ్నించుకోవాలని సూచిస్తున్నారు. ఫలితంగా మీ ఇర్రెగ్యులర్ పిరియడ్స్‌కి ఒత్తిడి కారణమా కాదా అనేది తెలుస్తుందని సలహా ఇస్తున్నారు. ఒత్తిడి.. రుతు చక్రంపై ప్రభావం చూపుతుందని ఎశ్రీవజవశ్రీఖఅఎఎశ్రీఱఅఱఅ అధ్యయనం పేర్కొంది.



డైటింగ్ వల్లా :

శరీరానికి పోషకాలన్నీ అందినప్పుడే హార్మోన్లు సక్రమంగా పని చేస్తాయి. కానీ, కొందరైతే డైటింగ్ పేరుతో కడుపు మాడ్చుకుంటారు. దీనివల్ల శరీరానికి సరిపడా పోషకాలు, క్యాలరీలు అందవట. దీనివల్ల కూడా ఈస్ట్రోజెన్, ప్రొజెస్టరాన్ వంటి ప్రత్యుత్పత్తి హార్మోన్ల అసమతుల్యత తలెత్తుతుందని పలు అధ్యయనాల్లో వెల్లడైంది. ఇదీ నెలసరి క్రమం తప్పడానికి, ఆలస్యంగా రావడానికి కారణమవుతుందని నిపుణులు చెబుతున్నారు. అందుకే పిరియడ్స్ ప్రతి నెలా ఆలస్యమవుతుంటే.. తాము డైట్‌లో ఏవైనా మార్పులు చేసుకున్నామా? క్యాలరీల్ని తగ్గించామా అనే దిశగానూ ఆలోచించాలంటున్నారు. ఋతుక్రమ రుగ్మతలు ఉన్న మహిళలు అధిక చక్కెర కలిగిన ఆహారాలు లేదా పానీయాలను ఎక్కువగా తీసుకుంటారని, తగినంత పోషకాలు తీసుకోరని చీఫ్అశీఖ్రీ రాఱఎత్ఖుతీఎ శీట వీవసఱఅఎఱఅవ అధ్యయనం పేర్కొంది. లతో సార్ట్ చేస్తారు. కానీ, కొంతమంది త్వరగా బరువు తగ్గాలని మొదట్లోనే అధిక తీవ్రత ఉన్న వ్యాయామాల్ని రొటీన్‌లో చేర్చుకుంటారని నిపుణులు చెబుతున్నారు. దీనికి తోడు ఆహారం కూడా సరిగ్గా తీసుకోరని చెబుతున్నారు. ఫలితంగా, శరీరం శక్తి స్థాయుల్ని కోల్పోతుందంటున్నారు. ఇది పిరియడ్స్ పై ప్రతికూల ప్రభావం చూపుతుందని తెలియజేస్తున్నారు. తద్వారా నెలసరి ఆలస్యమవడం, కొంతమందిలో ఆగిపోవడం కూడా జరుగుతుందంటున్నారు. అంతేకాదు, ఉన్నట్లుండి బరువు తగ్గినా, పెరిగినా కూడా పిరియడ్స్ సమస్యలు తప్పవంటున్నారు. నెలసరిని క్రమబద్ధీకరించే ఈస్ట్రోజెన్, ప్రొజెస్టరాన్ హార్మోన్లలో హెచ్చుతగ్గులే ఇందుకు ప్రధాన కారణమట! కాబట్టి, నెలసరి ఆలస్యమైతే మీ శారీరక బరువు, వ్యాయామాల విషయాల్లోనూ ఈ ప్రశ్నలు సంధించుకోవడం వల్ల అసలు కారణమేంటో ఓ అవగాహన వస్తుందని పేర్కొంటున్నారు. క్రమరహిత రుతుస్రావానికి అధిక వ్యాయామం కూడా ఒక కారణమని అఱఎష్ట్రు.అఱఅష్ట్ర.వ్రశీజ అధ్యయనం పేర్కొంది.

మందుల ప్రభావమేమో :

దీర్ఘకాలం మందులు వాడే వారు, వాటిని మార్చినా మొదట్లో కొన్నాళ్ల పాటు నెలసరి అదుపు తప్పడం గమనిస్తుంటాం. ముఖ్యంగా, గర్భ నిరోధక మాత్రలు, ఒత్తిడిని తగ్గించే మందులు, థైరాయిడ్-స్థూలకాయానికి సంబంధించిన మందులు, కొన్ని రకాల నొప్పి నివారిణులు కూడా నెలసరిపై ప్రతికూల ప్రభావం చూపిస్తాయంటున్నారు నిపుణులు. అంతేకాదు, రక్తస్రావంలోనూ హెచ్చుతగ్గులొస్తాయని చెబుతున్నారు. అందుకే పిరియడ్స్ విషయంలో మార్పులేవైనా గమనిస్తే, ‘నేను వాడే కొత్త మందుల వల్లే ఇలా జరుగుతోందేమో’నని ఒకటికి రెండుసార్లు ప్రశ్నించుకోవడం మంచిదని సూచిస్తున్నారు.

నిద్ర సరిపోతోందా :

పని ఒత్తిడి, షిఫ్టుల వల్ల ఇప్పుడు చాలామంది ప్రశాంతమైన నిద్రకు నోచుకోలేకపోతున్నారు. దీని ప్రభావం ఆరోగ్యంపై పడుతుందంటున్నారు నిపుణులు. తద్వారా బరువు పెరగడం, ఒబెసిటీ, పీసీఓఎస్ వంటి సమస్యలు తలెత్తుతాయని హెచ్చరిస్తున్నారు.

## శంషాబాద్‌లో ధర్మగిరి ఆలయంలో గంజాయి కలకలం....

### యువకుల అపచారం, వీడియో వైరల్‌తో ఉద్రిక్తత...



శంషాబాద్/ఫిబ్రవరి 17(ఆకాంక్ష) : మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శంషాబాద్ పరిధిలోని ధర్మగిరి ఆలయ ప్రాంగణంలో చోటుచేసుకున్న ఘటన కలకలం రేపింది. కొందరు యువకులు శివుడికి గంజాయిని ప్రసాదంగా సమర్పిస్తూ అపచారానికి పాల్పడటం తీవ్ర చర్చనీయాంశమైంది. ఆలయంలో దేవుడి ముందు గంజాయిని ఉంచి పూజలు చేస్తున్నట్లుగా వీడియో చిత్రీకరించి, దానికి సంగీతం జోడించి సోషల్ మీడియా వేదిక ఇన్‌స్టాగ్రామ్‌లో రీల్‌గా పోస్ట్ చేయడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. ఈ వీడియో సామాజిక మాధ్యమాల్లో వేగంగా వైరల్ కావడంతో భక్తులు, నెటిజన్లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మతపరమైన భావాలను దెబ్బతీసేలా వ్యవహరించిన యువకులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ పలువురు నెటిజన్లు హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌ను ట్యాగ్ చేస్తూ ఫిర్యాదులు చేశారు. ఘటనపై స్పందించిన పోలీసులు వెంటనే విచారణ చేపట్టారు. పోలీసుల దర్యాప్తులో ఈ ఘటనకు పాల్పడిన యువకులు బడంగ్‌పేటకు చెందిన వారని గుర్తించారు. నిషేధిత పదార్థాన్ని ఆలయంలో ఉపయోగించి వీడియోలు తీసి సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేయడం చట్ట విరుద్ధమని పోలీసులు స్పష్టం చేశారు. ప్రజల మతపరమైన భావాలను అవమానించే విధంగా ప్రవర్తించిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సోషల్ మీడియాలో లైకులు, ఫాలోవర్ల కోసం ఇలాంటి అనుచిత చర్యలకు పాల్పడే వారిని ఉపేక్షించబోమని, చట్టపరంగా కఠిన సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి తగిన శిక్షలు విధిస్తామని హైదరాబాద్ సీపీ హెచ్చరించారు. ఘటనపై పూర్తి స్థాయి విచారణ కొనసాగుతోందని పోలీసులు తెలిపారు.

## వీరాభిమాని బిడ్డకు 'సుమన్'గా నామకరణం చేసిన కేసీఆర్...

### కేసీఆర్ జన్మదినం సందర్భంగా చిన్నారి చేతుల మీదుగా టిఫిన్స్ పంపిణీ...



హైదరాబాద్//ఫిబ్రవరి 17(ఆకాంక్ష) : వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు దొడ్ల నర్సింహులు కుటుంబంతో కలిసి ఇటీవల నందినగర్‌లోని కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నివాసాన్ని సందర్శించిన సందర్భంలో హృదయాన్ని హత్తుకునే ఘటన చోటుచేసుకుంది. తన బిడ్డకు పేరు పెట్టాలని కోరుతూ నర్సింహులు చేసిన విన్నపాన్ని గులాబీ బాస్ సానుకూలంగా స్వీకరించారు. ఆ చిన్నారిని ప్రేమతో తన చేతుల్లోకి ఎత్తుకొని ఎంతో ఆప్యాయంగా నామకరణం చేయడం అక్కడున్న వారిని భావోద్వేగానికి గురిచేసింది. మల్లేపల్లి గ్రామానికి చెందిన నర్సింహులుఅనిత దంపతులను కేసీఆర్ ఆత్మీయంగా ఆహ్వానించి వారి కుటుంబంతో మాట్లాడారు. వేద పండితుల సూచన మేరకు బిడ్డ జన్మనక్షత్రం ప్రకారం వచ్చిన 'సు' అక్షరాన్ని ఆధారం చేసుకొని 'సుమన్' అనే పేరును నిర్ణయించారు. అనంతరం



చిన్నారిని తలపై నిమిరి సంపూర్ణ ఆరోగ్యంతో నిండు నూరేళ్లు వర్ధిల్లాలని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా కేసీఆర్ అభిమానుల పట్ల చూపుతున్న అనురాగాన్ని చూసి అక్కడున్న వారందరూ ముగ్ధులయ్యారు. ఇక ఉద్యమనేత కేసీఆర్ జన్మదిన వేడుకల సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని నర్సింహులుఅనిత దంపతులు తమ కుమారుడు సుమన్ చేతుల మీదుగా సేవా కార్యక్రమాలు నిర్వహించారు. హైదరాబాద్‌లోని బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ వద్ద చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు, టిఫిన్స్ పంపిణీ చేశారు. కేసీఆర్ ఆశీర్వాదంతో తమ బిడ్డకు నామకరణం జరగడం జీవితాంతం మర్చిపోలేని అనుభూతి అని నర్సింహులు దంపతులు పేర్కొన్నారు. కేసీఆర్ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్ల ఆరోగ్యంగా జీవించాలని ఆకాంక్షిస్తూ ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సేవా కార్యక్రమం ద్వారా ఉద్యమ నాయకుడి పట్ల తమ కృతజ్ఞతను తెలియజేసినట్లు చెప్పారు.

## శాతవాహన విశ్వవిద్యాలయంలో

## బీ ఫార్మసీ విద్యార్థులకు బంగారు పతకం ఏర్పాట్లు...



కరీంనగర్//ఫిబ్రవరి 17(ఆకాంక్ష) : స్థానికంగా ఉన్న శాతవాహన విశ్వవిద్యాలయంలో బీ ఫార్మసీ కోర్సులో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహకంగా బంగారు పతకం అందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. రాబోయే విద్యాసంవత్సరం నుండి అమల్లోకి రానున్న ఈ పథకానికి విశ్వవిద్యాలయ ఇంజనీర్ తుల ప్రకాష్ రావు రూ.2 లక్షల చెక్కును విరాళంగా అందజేశారు. తన తల్లి తుల అనసూయ స్మారకంగా ఈ బంగారు పతకాన్ని ఏర్పాటు చేయడం విశేషం. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో తుల ప్రకాష్ రావు చెక్కును ఉపకులపతి ఆచార్య యూ ఉమేష్ కుమార్‌కు అందజేశారు. విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ డీ సురేష్ కుమార్ మాట్లాడుతూ, విరాళంగా అందిన రూ.2 లక్షలను ఫిక్స్ డిపాజిట్‌లో పెట్టుబడి పెట్టి, అందులో వచ్చే వడ్డీతో ప్రతి సంవత్సరం బీ ఫార్మసీ కోర్సులో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థికి బంగారు పతకం ప్రదానం చేస్తామని తెలిపారు. ఉపకులపతి ఆచార్య ఉమేష్ కుమార్ మాట్లాడుతూ విశ్వవిద్యాలయంలో ప్రతిభను ప్రోత్సహించేందుకు ఇలాంటి బంగారు పతకాల ఏర్పాటు ఎంతో అభినందనీయమని పేర్కొన్నారు. ఇతర దాతలు కూడా తమకు ఇష్టమైన కోర్సుల్లో తమ బంధువుల పేర్లతో బంగారు పతకాలను విరాళంగా ఇవ్వవచ్చని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య పీ సతీష్ కుమార్, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే శ్రీశైలం, ఫార్మసీ విభాగాధిపతి డాక్టర్ పీ క్రాంతిరాజు, సహాయ రిజిస్ట్రార్ వై కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## పొదుపు సంఘం బీమా సాయం అందజేత...



తిమ్మాపూర్/ఫిబ్రవరి 17(ఆకాంక్ష) : ఆపద సమయంలో పొదుపు సంఘాల బీమా సభ్యుల కుటుంబాలకు అండగా నిలుస్తుందని పురుషుల పొదుపు సంఘం బాధ్యులు పేర్కొన్నారు. కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం నుస్తులాపూర్ గ్రామంలో శ్రీ సాయి పురుషుల పొదుపు సహకార సంఘానికి చెందిన సభ్యుడు మోతుకూరి రవీందర్ ఇటీవల ప్రమాదవశాత్తు మరణించగా, సంఘం తరఫున మంజూరైన బీమా సొమ్ము రూ.2 లక్షలను ఆయన కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈసందర్భంగా సమితి అధ్యక్షుడు పడాల శ్రీనివాస్, సంఘ అధ్యక్షుడు కొంటు రవీందర్ మాట్లాడుతూ, పొదుపు సంఘాల్లో సభ్యత్వం కలిగి ఉంటే ఇలాంటి ఆపదకాలంలో కుటుంబాలకు ఆర్థికంగా పెద్ద అండ లభిస్తుందని తెలిపారు. సభ్యుల సంక్షేమం కోసం సంఘం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు మాచర్ల ఎల్లయ్య, పాలకవర్గ సభ్యులు దేవసాని సంపత్, గుండోజు బాలరాజు, వంగాల శ్రీనివాస్ రెడ్డి, దొంత కళ్యాణ్, ఘనకుడు అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇబ్రహీంపట్నంలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికలపై హైడ్రామా...

### స్టే గందరగోళంతో గంటల తరబడి ఉత్కంఠ...





రంగారెడ్డి//ఫిబ్రవరి 17(ఆకాంక్ష) : రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికల వ్యవహారం మంగళవారం తీవ్ర ఉత్కంఠను రేపింది. ఉదయం నుంచి ప్రారంభమైన ఎన్నికల ప్రక్రియ మధ్యలోనే ఆగిపోవడంతో కార్యాలయం పరిసరాల్లో ఉద్రిక్తత నెలకొంది. కోర్టు నుంచి స్టే వచ్చిందన్న ప్రచారం ఒకవైపు సాగుతుండగా, అధికారికంగా స్టే ఆర్డర్ కాపీ అందక పోవడం మరోవైపు గందరగోళానికి కారణమైంది. దీంతో ఎన్నికల ప్రక్రియ ముందుకు సాగకపోవడంతో సభ్యులు, నాయకులు, కార్యకర్తలు గంటల తరబడి వేచి చూస్తూ అసహనం వ్యక్తం చేశారు. ఉదయం నుంచే ఎన్నికల కోసం గెలిచిన కౌన్సిలర్లు మున్సిపల్ కార్యాలయానికి చేరుకున్నారు. పోలీసులు భారీ బందోబస్తు మధ్య సమావేశ మందిరంలో సభ్యులను ఉంచి ఎన్నికల ప్రక్రియకు అధికారులు సిద్ధమయ్యారు. అయితే ఎన్నికల నోటీసు ఇవ్వాల్సిన సమయంలోనే కోర్టు స్టే వచ్చినట్లు వార్తలు రావడంతో అధికారులు అయోమయానికి గురయ్యారు. స్టే ఆర్డర్ కాపీ తమ వద్దకు అధికారికంగా అందలేదని పేర్కొంటూ వారు నిర్ణయం తీసుకోవడంలో ఆలస్యం చేశారు. ఇదే సమయంలో భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ "స్టే కాపీ లేకుండా ఎన్నికను నిలిపివేయడం చట్ట విరుద్ధం" అంటూ కార్యాలయంలోనే ధర్నాకు దిగారు. "చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికల పత్రాలు వెంటనే ఇవ్వాలి, లేకపోతే అధికారిక స్టే కాపీ చూపించాలి" అంటూ అధికారులను నిలదీశారు. దాదాపు మూడు గంటలకుపైగా సభ్యులు సమావేశ మందిరంలోనే ఉండి తీవ్ర వాగ్వాదానికి దిగారు. ఉదయం 10:45 గంటలకు మున్సిపల్ కార్యాలయానికి చేరుకున్న జిల్లా ఎన్నికల అబ్జర్వర్ మయాంక్ మిట్టల్ పరిస్థితిని సమీక్షించారు. సభ్యులతో, అధికారులతో చర్చలు జరిపినప్పటికీ స్పష్టమైన నిర్ణయాన్ని ప్రకటించకుండా మధ్యలోనే కార్యాలయం నుంచి వెళ్లిపోవడం అక్కడున్న వారిలో మరింత అనుమానాలు రేకెత్తించింది. అబ్జర్వర్ వెళ్లిపోవడంతో గందరగోళం మరింత పెరిగి పరిస్థితి తారస్థాయికి చేరింది. ఇక కార్యాలయం వెలుపల పెద్ద సంఖ్యలో పార్టీల కార్యకర్తలు, మద్దతు దారులు గుమికూడడంతో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. ఎప్పుడైనా పరిస్థితి అదుపు తప్పే అవకాశం ఉందని భావించిన పోలీసులు అదనపు బలగాలను మోహరించి బందోబస్తును కట్టుదిట్టం చేశారు. నినాదాలతో కార్యకర్తలు ఆందోళనకు సిద్ధమవుతుండగా, నాయకులు మాత్రం అధికారుల నుంచి స్పష్టత కోసం వేచి చూస్తున్నారు. స్టే ఆర్డర్ కాపీ అధికారికంగా అందితే ఎన్నికను వాయిదా వేయడంలో అభ్యంతరం లేదు. కానీ కాపీ లేకుండా ఎన్నికను నిలిపివేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధం" అని స్థానిక నేతలు పేర్కొన్నారు. మరోవైపు అధికార యంత్రాంగం మాత్రం చట్టపరమైన అంశాలపై ఉన్నతాధికారులతో సంప్రదింపులు కొనసాగిస్తున్నట్లు సమాచారం. సాయంత్రం వరకు కూడా ఎన్నికలపై స్పష్టత రాకపోవడంతో నియోజకవర్గంలో ఉత్కంఠ కొనసాగింది. చివరి నిమిషంలో స్టే కాపీ అందుతుందా? లేక ఎన్నికల ప్రక్రియను ప్రారంభిస్తారా? అన్నది స్పష్టంకాక పోవడంతో ప్రజల్లో చర్చనీయాంశంగా మారింది. మొత్తం మీద ఇబ్రహీంపట్నం మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికల వ్యవహారం జిల్లాలో హాట్ టాపిక్‌గా మారింది.

# తెలంగాణలో ఎండల తీవ్రతకు చెక్..

### మార్చి 16 నుంచి ఒంటిపూట బడులు...

### ఏప్రిల్ 24 నుంచి వేసవి సెలవులు...



హైదరాబాద్/ఫిబ్రవరి 17(ఆకాంక్ష) : రాష్ట్రంలో రోజురోజుకు పెరుగుతున్న ఎండల తీవ్రతను దృష్టిలో పెట్టుకుని తెలంగాణ విద్యాశాఖ కీలక నిర్ణయం తీసుకుంది. విద్యార్థుల ఆరోగ్య రక్షణకు ప్రాధాన్యతనిస్తూ మార్చి 16 నుంచి రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో ఒంటిపూట బడులు అమలు చేయాలని ఆదేశాలు జారీ చేసింది. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు మాత్రమే తరగతులు నిర్వహించనున్నారు. అనంతరం విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం అందించాలని అధికారులకు స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చారు. పదో తరగతి పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో పరీక్షా కేంద్రాలుగా ఉన్న పాఠశాలల్లో మధ్యాహ్నం 1 గంట నుంచి సాయంత్రం 5 గంటల వరకు ప్రత్యేక తరగతులు నిర్వహించేందుకు అనుమతి ఇచ్చారు. ఈ ప్రత్యేక తరగతులు పరీక్షల సన్నాహకానికి తోడ్పడటమే కాకుండా, విద్యార్థులు తీవ్ర ఎండల సమయంలో బయటకు వెళ్లకుండా ఉండేందుకు సహాయపడతాయని అధికారులు తెలిపారు. ఇదే సమయంలో ప్రస్తుత విద్యా సంవత్సరానికి సంబంధించిన వేసవి సెలవుల షెడ్యూల్‌ను కూడా విద్యాశాఖ ప్రకటించింది. ఏప్రిల్ 24 నుంచి రాష్ట్రంలోని అన్ని పాఠశాలలకు వేసవి సెలవులు ప్రారంభం కానున్నాయని స్పష్టం చేసింది. పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది. 202627 విద్యా సంవత్సరం జూన్ 12 నుంచి ప్రారంభం కానుంది. వేసవి కాలంలో తీవ్ర ఎండల కారణంగా విద్యార్థుల్లో ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు వివరించారు. తల్లిదండ్రులు, విద్యార్థులు ఈ షెడ్యూల్‌ను అనుసరించి తమ ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు. ఇక ఈ నెల 19 నుంచి ప్రారంభమయ్యే రంజాన్ మాసాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వ, ఎయిడెడ్ ఉర్దూ మీడియం పాఠశాలల సమయాల్లో కూడా ప్రత్యేక మార్పులు చేశారు. ఈ పాఠశాలల్లో ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1:30 గంటల వరకు తరగతులు నిర్వహించాలని ఆదేశించారు. అవసరమైతే వారంలో ఒక రోజు అదనపు తరగతులు నిర్వహించేందుకు కూడా అనుమతి ఇచ్చారు. ఉపవాసంలో ఉన్న విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా ఉండేందుకు ఈ మార్పులు అమలు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం, చదువులు రెండింటినీ సమన్వయం చేయాలనే లక్ష్యంతో ఈ నిర్ణయాలు తీసుకున్నట్లు విద్యాశాఖ వెల్లడించింది.

## కృష్ణా జిల్లా పామర్రులో నాలుగేళ్ల చిన్నారిపై పెదనాన్న దారుణం...

కృష్ణా/ఫిబ్రవరి 17(ఆకాంక్ష) : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఆంధ్రప్రదేశ్ కృష్ణా జిల్లాలోని పామర్రు మండలంలో హృదయవిదారక ఘటన వెలుగులోకి వచ్చింది. కుటుంబ సభ్యుల రక్షణలో ఉండాల్సిన నాలుగేళ్ల చిన్నారి తన సొంత పెదనాన్న చేతిలో లైంగిక దాడికి గురైనట్టు పోలీసులు వెల్లడించారు. ఉమ్మడి కుటుంబంలో జరిగిన ఈ ఘటన స్థానికంగా తీవ్ర ఆందోళన, ఆగ్రహానికి దారితీసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, బాధిత చిన్నారి తల్లి, తండ్రి మధ్య జరిగిన కుటుంబ గొడవల కారణంగా తల్లి తన పుట్టింటికి వెళ్లింది. ఈ క్రమంలో పిల్లలను ఇంట్లోనే వదిలి వెళ్లడంతో వారి బాధ్యత కుటుంబ సభ్యులపై పడింది. అదే సమయంలో ఇంట్లో ఉన్న అత్త అనారోగ్యానికి గురవడంతో పిల్లల సంరక్షణ బాధ్యతను పెద్దకొడుకుకు అప్పగించినట్లు తెలిసింది. ఈ అవకాశాన్ని వాడుకున్న నిందితుడు చిన్నారిపై లైంగిక దాడికి పాల్పడినట్టు ఆరోపణలు వెలుగుచూశాయి. కొన్ని రోజుల తరువాత తల్లి తిరిగి ఇంటికి చేరుకున్నప్పుడు చిన్నారి తనపై జరిగిన దారుణాన్ని చెప్పడంతో కుటుంబ సభ్యులు షాక్‌కు గురయ్యారు. వెంటనే చిన్నారిని సమీప ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్య పరీక్షలు నిర్వహించారు. వైద్యులు లైంగిక దాడి జరిగినట్లు నిర్ధారించడంతో బాధితురాలి తల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. అనంతరం కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు. ఈ ఘటనపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. కుటుంబ వ్యవస్థలోనే ఇలాంటి దారుణం చోటుచేసుకోవడం సమాజాన్ని కలచివేసింది. పోలీసులు పూర్తి స్థాయిలో దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## సిర్పూర్ మండలంలో పులి దాడి...

### తల్లి ఆవు మార్గదర్శకత్వంలో దూడ మృతదేహం గుర్తింపు...



ఆసిఫాబాద్//ఫిబ్రవరి 17(ఆకాంక్ష) : కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ మండలంలోని ఇటిక్యాలపహాడ్ అటవీ ప్రాంతంలో హృదయాన్ని కలిచివేసే సంఘటన చోటుచేసుకుంది. మేత కోసం అడవికి వెళ్లిన దూడపై పులి దాడి చేసి చంపిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. సాయంత్రం సమయంలో దూడ లేకుండా ఇంటికి చేరిన ఆవు ఆవేదనతో అరుస్తూ కనిపించడంతో యజమాని అనుమానానికి గురయ్యాడు. వెంటనే అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించడంతో అధికారులు గ్రామానికి చేరుకుని సంఘటనపై విచారణ ప్రారంభించారు. గ్రామస్తులు కూడా తీవ్ర ఆందోళనతో పరిస్థితిని గమనిస్తూ అధికారులతో కలిసి శోధన కార్యక్రమంలో పాల్గొన్నారు. దూడ జాడ కోసం రాత్రంతా



ప్రయత్నాలు కొనసాగించినా ఎటువంటి ఆధారం దొరకలేదు. మరుసటి రోజు ఉదయం మళ్లీ శోధన ప్రారంభించగా యజమాని ఒక కొత్త ప్రయత్నం చేయాలని నిర్ణయించుకున్నాడు. దూడ కోసం తీవ్రంగా కలత చెందిన తల్లి ఆవును అడవిలోకి విడిచిపెట్టగా అది వేగంగా అడవిలోకి నడవడం ప్రారంభించింది. ఆవు వెళ్తున్న దారిని అధికారులు, గ్రామస్థులు అనుసరించారు. సుమారు ఒక కిలోమీటరు దూరం వెళ్లిన తర్వాత ఆవు ఒక్కసారిగా ఒకచోట ఆగి అరుస్తూ కనిపించింది. అక్కడే దూడ మృతదేహం ఉండటాన్ని గుర్తించిన అధికారులు, గ్రామస్తులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. దూడ శరీరంపై ఉన్న గాయాలను పరిశీలించిన అటవీ సిబ్బంది పులి దాడి కారణంగానే ఈ మరణం సంభవించినట్లు నిర్ధారించారు. పులి సంచారం ఉన్న ప్రాంతమని, పశువులను అడవికి తీసుకెళ్లే సమయంలో జాగ్రత్తలు పాటించాలని గ్రామస్థులకు సూచించారు. పశువుల యజమానికి ప్రభుత్వం తరఫున పరిహారం అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సంఘటన తల్లి ప్రేమకు ప్రతీకగా నిలిచింది. తన దూడ మృతదేహం ఉన్న ప్రదేశాన్ని అధికారులకు చూపించిన తల్లి ఆవు వ్యవహారం గ్రామస్థులను కంటతడి పెట్టించింది. గ్రామంలో భయం, ఆందోళన నెలకొనగా అటవీ శాఖ అధికారులు పులి సంచారంపై మరింత నిఘా పెంచి గ్రామస్థులకు రక్షణ చర్యలు చేపట్టాలని నిర్ణయించారు.

## కామారెడ్డి జిల్లాలో చిరుత సంచారం కలకలం...



కామారెడ్డి//ఫిబ్రవరి 17(ఆకాంక్ష) : కామారెడ్డి జిల్లాలోని జుక్కల్ మండలం పరిధిలో బస్వాపూర్ గ్రామ పరిసరాల్లో చిరుత సంచారం కలకలం రేపింది. అడవి ప్రాంతానికి ఆనుకుని ఉన్న ఈ గ్రామంలో చిరుతతో పాటు రెండు పిల్లలు సంచరిస్తున్నట్టు గ్రామస్థులు గుర్తించారు. ఈ ఘటనతో గ్రామ ప్రజల్లో తీవ్ర భయాందోళనలు నెలకొన్నాయి. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు అటవీశాఖ అధికారులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. గ్రామ పరిసరాల్లో లభించిన పాదముద్రలను పరిశీలించిన అధికారులు చిరుత సంచారం జరిగినట్టు ధృవీకరించారు. వెంటనే డ్రోన్ సాయంతో పరిసర ప్రాంతాల్లో గాలింపు చర్యలు చేపట్టారు. అటవీ అధికారులు గ్రామ ప్రజలకు జాగ్రత్తలు సూచిస్తూ, రాత్రివేళల్లో బయటకు వెళ్లకుండా, పిల్లలను ఒంటరిగా బయటకు పంపవద్దని హెచ్చరించారు. పశువులను గుమికూడకుండా కాపాడుకోవాలని, ఎవరైనా చిరుతను గమనిస్తే వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. గ్రామ పరిసరాల్లో నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తూ చిరుతను పట్టుకునే దిశగా చర్యలు చేపట్టినట్టు అటవీశాఖ పేర్కొంది. దీంతో గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు మరోసారి విజ్ఞప్తి చేశారు.

## కాంగ్రెస్ నాయకుడిని పరామర్శించిన ఎంపీ గడ్డం వంశీకృష్ణ...



మంచిర్యాల//ఫిబ్రవరి 17(ఆకాంక్ష) : మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి పరిసర ప్రాంతాల్లో రాజకీయ ఉద్రిక్తతల మధ్య జరిగిన రాళ్ల దాడి ఘటన తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసింది. ఈ ఘటనలో మందమర్రికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు జావిద్ తీవ్రంగా గాయపడగా, ఆయన తలకు తీవ్ర గాయాలు కావడంతో అత్యవసర చికిత్స కోసం వెంటనే ఆసుపత్రికి తరలించారు. సమాచారం మేరకు, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ మరియు అతని అనుచర శ్రేణులు ఈ దాడికి పాల్పడ్డారని స్థానిక కాంగ్రెస్ నాయకులు ఆరోపిస్తున్నారు. రాళ్ల దాడి సమయంలో తీవ్రంగా గాయపడిన జావిద్‌ను మొదట సమీప వైద్యశాలకు తరలించగా, పరిస్థితి విషమించడంతో మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఆసుపత్రికి మార్చి చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి విషమంగానే ఉన్నట్లు వైద్యులు వెల్లడించారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ వెంటనే ఆసుపత్రికి చేరుకుని, జావిద్ ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. బాధితునికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఎంపీ గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతూ, రాజకీయ విభేదాల పేరుతో ఇలాంటి దాడులు చేయడం దుర్మార్గమని ఖండించారు. ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కే విధంగా వ్యవహరించిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ దాడి ఘటనతో క్యాతనపల్లి పరిసర ప్రాంతాల్లో ఉద్రిక్త వాతావరణం నెలకొనగా, పోలీసులు అదనపు బందోబస్తు ఏర్పాటు చేసి పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు పోలీసులు తెలిపారు.

## జడ్చర్లలో అకాల వర్షాల హెచ్చరిక

### అన్నదాతలు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే పిలుపు...



జడ్చర్ల/ఫిబ్రవరి 17(ఆకాంక్ష) : ఈ నెలలో ఉరుములు, మెరుపులు, వడగళ్లతో కూడిన అకాల వర్షాలు వచ్చే అవకాశముందని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా రైతులు తమ పంటలను రక్షించుకునేలా ముందస్తు చర్యలు తీసుకోవాలని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి సూచించారు. మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, ఈ ఏడాది మొదటి అకాల వర్షాలు ఫిబ్రవరి 22 నుంచి రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమయ్యే అవకాశముందని తెలిపారు. ఫిబ్రవరి 22న ఆదిలాబాద్ నుంచి జగిత్యాల, మంచిర్యాల మీదుగా ములుగు వరకు ఉత్తర, తూర్పు ప్రాంతాల్లో చెదురుమదురుగా తుఫానులు వచ్చే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించినట్టు పేర్కొన్నారు. అలాగే ఫిబ్రవరి 23, 24 తేదీల్లో హైదరాబాద్, వరంగల్, సిద్దిపేట, ఖమ్మం, కరీంనగర్, సూర్యాపేట, భద్రాచలం వంటి నగరాలు, పట్టణాలతో పాటు మధ్య, తూర్పు, దక్షిణ ప్రాంతాల్లో విస్తృతంగా వర్షాలు కురిసే అవకాశముందని వెల్లడించారు. కొన్ని ప్రాంతాల్లో వడగళ్ల వానలు కురిసే అవకాశం ఉండగా, కొన్ని చోట్ల 20 నుంచి 40 మిల్లీమీటర్ల వరకు వర్షపాతం నమోదయ్యే అవకాశముందని నిపుణులు సూచిస్తున్నారని తెలిపారు. ఈ పరిస్థితుల్లో ప్రజలు అవసరం లేని ప్రయాణాలు తగ్గించుకోవాలని, ప్రమాదకర పరిస్థితులను దూరంగా ఉంచుకోవాలని సూచించారు. ముఖ్యంగా రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన పంటలు నష్టపోకుండా ముందస్తుగా చర్యలు తీసుకోవాలని, కల్లాల్లో నిల్వ ఉంచిన ధాన్యం, వ్యవసాయోత్పత్తులు తడవకుండా టార్పాలిన్లు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. పశువుల సంరక్షణలోనూ జాగ్రత్తలు పాటించాలని, ఎలక్ట్రిక్ లైన్ల దగ్గర నిలవకుండా జాగ్రత్త పడాలని హితవు చెప్పారు. వాతావరణ శాఖ హెచ్చరికల్లో ఎలాంటి మార్పులు వచ్చినా ఫిబ్రవరి 20న మరిన్ని వివరాలు ప్రకటించే అవకాశముందని తెలిపారు. అందువల్ల అధికారిక ప్రకటనలను గమనిస్తూ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి కోరారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో రోగి సహాయాకులకు అన్నప్రసాద పంపిణీ ...

### నాగర్ కర్నూల్ పూజారి బూర్గుల నరసింహారావు సేవాతత్వరత...



నాగర్ కర్నూల్//ఫిబ్రవరి 17(ఆకాంక్ష) : నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని హౌసింగ్ బోర్డ్ కు చెందిన బూర్గుల నరసింహారావు 2014 నుండి ప్రతి నెలలో ఒకరోజు రోగి సహాయకులకు ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో అన్న ప్రసాద పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. దత్త జయంతి, కార్తీక పౌర్ణమి, అమావాస్య, పౌర్ణమి ప్రత్యేక రోజులలో తప్పనిసరిగా నెలలో ఏదైనా ఒక రోజు 150 మందికి రోగి సహాయకులకు అన్నప్రసాదం, స్వీట్లు పండ్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈరోజు మాఘ అమావాస్య పురస్కరించుకొని మంగళవారం నాడు ప్రభుత్వ ఆసుపత్రిలో అన్న ప్రసాద పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్ నందకిషోర్, కవిత, అరుణ, సాయి ప్రకాష్, వెంకటయ్య, పద్మ, వెంకటేశ్వర రావు, గురునాథ్, హెల్ప్ డెస్క్ఇంచార్జ్ టి.యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# సీఐ ఇంద్రసేనారెడ్డిపై వకీల్ సాబ్ లు గరం గరం...

న్యాయవాదిపై దాడి ఘటనపై ఖని కోర్టులో ప్రైవేట్ కంప్లైంట్...

విచారణ రేపటికి వాయిదా...



గోదావరిఖని//ఫిబ్రవరి 17 **ఆకాంక్ష :** పెద్దపల్లి జిల్లా గోదావరిఖని పట్టణంలోని వన్ టౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి వ్యవహార శైలి మరోసారి వివాదాలకు దారితీసింది. తాజాగా న్యాయవాది మార్కాపూరి తిలక్‌పై దాడి జరిగిన ఘటనపై ఖని కోర్టులో ప్రైవేట్ కంప్లైంట్ నమోదవడంతో, గతంలో చోటుచేసుకున్న వివాదాస్పద ఘటనలను న్యాయవాదులు, ప్రజా సంఘాలు మరోసారి ప్రస్తావిస్తున్నాయి. ఈ ఘటనకు సంబంధించి బాధిత న్యాయవాది మార్కాపూరి తిలక్ ఖని రెండవ అదనపు మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టులో ప్రైవేట్ కంప్లైంట్ దాఖలు చేయగా, న్యాయమూర్తి వాదనలు విని కేసును బుధవారానికి వాయిదా వేశారు. ఈ నెల 10న ఎల్బీనగర్ ప్రాంతంలో కోర్టు విధులు ముగించుకుని ఇంటికి వెళ్తున్న సమయంలో న్యాయవాది మార్కాపూరి తిలక్‌ను అడ్డగించి పోలీసులు తన జేబు తనిఖీ చేసినట్లు, తన వద్ద కేసుకు సంబంధించిన రూ.47,500 నగదును లాక్కున్నారని బాధితుడు కోర్టుకు తెలిపాడు. ఈ సందర్భంగా వన్ టౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి తనపై దౌర్జన్యంగా ప్రవర్తించడమే కాకుండా, సీఐ గన్‌మెన్ ప్రవీణ్ తనపై దాడి చేశాడని, అకారణంగా దూషించారని వాంగ్మూలం ఇచ్చారు. అంతేకాక తన వద్ద ఉన్న నగదు, మొబైల్ ఫోన్, ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకుని ఫ్లయింగ్ స్క్వాడ్‌కు అప్పగించారని పేర్కొన్నారు. ఈ ఘటనను గోదావరిఖని న్యాయవాద సంఘ సభ్యులకు తెలియజేయగా, వారు మద్దతుగా మున్సిపల్ కార్యాలయానికి చేరుకున్నారని తెలిపారు. అక్కడికి వచ్చిన సీఐ ఇంద్రసేనారెడ్డి మరోసారి న్యాయవాదులపై దురుసుగా ప్రవర్తించి, "న్యాయవాదులకు కొమ్ములు ఉంటాయా" అంటూ దుర్భాషలాడుతూ బెదిరించాడని ఆరోపించారు. ఈ ఘటనలన్నింటినీ సెల్‌ఫోన్‌లో రికార్డ్ చేసినట్లు కోర్టుకు తెలిపారు. ఈ మేరకు సీఐ ఇంద్రసేనారెడ్డి, డిప్యూటీ ఎన్నికల అధికారి శరత్ బాబు, గన్‌మెన్ ప్రవీణ్‌లపై దీఎస్ఏ చట్టంలోని సెక్షన్లు 133, 61(2)(ఎ), 356(2), 351(2) రీ/డ 3(5) ప్రకారం చర్యలు తీసుకోవాలని న్యాయమూర్తిని అభ్యర్థించారు. కోర్టు జఖీ.దీశీ 93/2026 కింద కేసు నమోదు చేసి తదుపరి విచారణను బుధవారానికి వాయిదా వేసింది. ఇదిలా ఉండగా, న్యాయవాదిపై దాడి ఘటనతో పాటు వన్ టౌన్ సీఐ ప్రవర్తనపై గోదావరిఖని న్యాయ వాదులు చేపట్టిన నిరసన మంగళవారం నాటికి నాల్గవ రోజుకు చేరుకుంది. న్యాయవాదుల ఆందోళనల కారణంగా గోదావరిఖనిలోని మూడు మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టులతో పాటు సీనియర్ సివిల్ జడ్జి, అదనపు జిల్లా న్యాయస్థానాల్లో కోర్టు విధులు స్తంభించిపోయాయి. అధికార దుర్వినియోగం చేసి చట్టాన్ని చేతుల్లోకి తీసుకున్న సీఐ ఇంద్రసేనారెడ్డి, ప్రవీణ్‌లపై తగిన చర్యలు తీసుకోవాలని బాధిత న్యాయవాది కోర్టును కోరారు. ఈ ఘటనపై స్థానికంగా చర్చలు జోరుగా సాగుతున్నాయి.

## నాగర్ కర్నూల్ జిల్లాలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు...



నాగర్ కర్నూల్ టౌన్//ఫిబ్రవరి 17 **ఆకాంక్ష :** తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలు నాగర్ కర్నూల్ జిల్లా బిజినేపల్లి మండల కేంద్రంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, జ్యోతిరావు పూలే చౌరస్తాలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమానికి హాజరైన నాయకులు ముందుగా కేక్ కట్ చేసి కేసీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బిజినేపల్లి పరిసర ప్రాంతంలోని అనాధాశ్రమాన్ని సందర్శించి అక్కడ నివసిస్తున్న వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. వృద్ధుల ఆశీర్వాదాలు తీసుకున్న నాయకులు వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన పార్టీ నాయకులు కేసీఆర్ రాష్ట్ర అభివృద్ధి కోసం చేసిన సేవలు మరువలేనివని పేర్కొన్నారు. పేద ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేసి ప్రజల మనసుల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్న నాయకుడిగా ఆయన నిలిచారని తెలిపారు. జన్మదినాన్ని సేవా కార్యక్రమాలతో జరుపుకోవడం మంచి సంప్రదాయమని అన్నారు. అనాధాశ్రమ నిర్వాహకులు బి.ఆర్.ఎస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. వృద్ధులు ఆనందం వ్యక్తం చేస్తూ కేసీఆర్‌కు దీర్ఘాయుష్షు కలగాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పులేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ శ్రీనివాస్ గౌడ్, వైస్ ఎంపీపీ చిన్నారెడ్డి, జిల్లా మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులు గంగమోని కిరణ్, ఎంపీటీసీలు, సర్పంచులు చిర్నం బాలస్వామి, గ్రామ అధ్యక్షులు కృష్ణయ్య, మంగళూరు తిరుపతిరెడ్డి, ఉషన్న, మంగి మురళి, శ్రీశైలం, శ్రీశైలం రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, గట్టు ఆంజనేయులు, అబ్బ రాములు, బోనాసి రామకృష్ణ, జగదీష్, రఘుమారెడ్డి, వెంకట్ రెడ్డి, భీమయ్య, రమణ గౌడ్, శంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వంట మనుషులతో బాత్‌రూమ్‌లు

# కడిగించడం అమానుషం సీఐటీయూ ఆగ్రహం

రాజన్న సిరిసిల్ల//ఫిబ్రవరి 17 **ఆకాంక్ష :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ మోడల్ స్కూల్ హాస్టళ్లలో వంట మనుషులు మరియు వాచ్‌మెన్‌లతో బాత్‌రూమ్‌లు శుభ్రం చేయించడం అత్యంత అమానుషమని, ఈ నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర మోడల్ స్కూల్ హాస్టల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ తీవ్రంగా డిమాండ్ చేసింది. ఈ మేరకు మంగళవారం జిల్లా కలెక్టర్‌కు యూనియన్ ప్రతినిధులు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ, మోడల్ స్కూల్ హాస్టళ్లలో గతంలో పనిచేసిన స్కావెంజర్లను తొలగించి, వారి పనులను వంట చేసే వారితో మరియు వాచ్‌మెన్‌లతో చేయించాలని అధికారుల ఆదేశాలు జారీ చేయడం సరికాదన్నారు. ఆహారం తయారు చేసే వారు బాత్‌రూమ్‌లను శుభ్రం చేయడం అనేది అనారోగ్యకరమైనదిగా, విద్యార్థుల ఆరోగ్యానికి హానికరమైనదిగా ఉంటుందని వారు పేర్కొన్నారు. ఈ నిర్ణయంపై హాస్టల్ విద్యార్థులు కూడా అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. వంటగదిలో కనీసం ముగ్గురు సిబ్బంది ఉన్నప్పుడే విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించగలమని, ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో వంట మనుషులపై అధిక పని భారం పడుతుండటంతో ఆహార నాణ్యతపై ప్రభావం పడే అవకాశం ఉందని యూనియన్ ప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా, ఫిబ్రవరి 2న హైదరాబాద్‌లో విద్యాశాఖ కమిషనర్ డాక్టర్ నవీన్ నికోలస్‌ను కలిసినప్పుడు ప్రతి హాస్టల్‌కు స్కావెంజర్లను నియమిస్తామని హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. ఆ హామీని వెంటనే అమలు చేసి, ప్రతి హాస్టల్‌లో స్కావెంజర్లను నియమించడంతో పాటు, హాస్టల్ గదులు ఊడ్చడం మరియు కడగడం కోసం అదనంగా ఇద్దరు వర్కర్లను నియమించాలని జిల్లా కలెక్టర్‌ను యూనియన్ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో జఓఖ జిల్లా నాయకులు ఎలిగేటి రాజశేఖర్, ఎ. పద్మ, జి. లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## నేడు శ్రీ శ్రీ సంతు సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు...



నాగర్ కర్నూల్ టౌన్//ఫిబ్రవరి 17 **ఆకాంక్ష :** నాగర్ కర్నూల్ నియోజకవర్గంలో గిరిజన లంబాడి సోదరుల ఆరాధ్య దైవం అయిన శ్రీ శ్రీ సంతు సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు ఈనెల 19న ఘనంగా నిర్వహించనున్నట్లు ఉత్సవ కమిటీ ప్రకటించింది. ఈ సందర్భంగా నిర్వహించే బోగ్ బండారు కార్యక్రమానికి నియోజకవర్గంలోని అన్ని మండలాల గిరిజనులు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని కమిటీ పిలుపునిచ్చింది. నాగర్ కర్నూల్ నియోజకవర్గ పరిధిలోని తిమ్మాజీపేట, తాడూరు, తెల్కపల్లి, బిజినపల్లి తదితర ఐదు మండలాల లంబాడి సోదరులు సంప్రదాయ వేషధారణతో ఈ ఉత్సవాల్లో పాల్గొననున్నారు. బిజినపల్లి కేంద్రంలోని కేజీబీవీ పాఠశాల సమీపంలో గురువారం ఉదయం 11.30 గంటలకు సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు ప్రారంభం కానున్నాయి. ప్రతి గ్రామ పంచాయతీ నుంచి సర్పంచులు, ప్రజాప్రతినిధులు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో హాజరుకానున్నారు. అదే రోజు బంజారా భవన్ సేవాలాల్ దేవాలయ నిర్మాణానికి ప్రభుత్వం మంజూరు చేసిన మూడు కోట్ల రూపాయల నిధులతో నిర్మించనున్న భవనానికి భూమి పూజ కార్యక్రమం కూడా నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కుచ్ కుల్ల రాజేష్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు హాజరవుతారని ఉత్సవ కమిటీ వెల్లడించింది. నియోజకవర్గంలోని అన్ని గిరిజన గ్రామాల నుంచి లంబాడి సోదరులు, అక్కాచెల్లెళ్లు పెద్ద ఎత్తున తరలివచ్చి ఉత్సవాలను విజయవంతం చేయాలని ఉత్సవ కమిటీ విజ్ఞప్తి చేసింది.

## గ్రామాభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలి...

సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు...



రామగిరి//ఫిబ్రవరి 17 **ఆకాంక్ష :** గ్రామాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని రత్నాపూర్ గ్రామ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు పిలుపునిచ్చారు. మంగళవారం రామగిరి మండలంలోని రత్నాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామపంచాయతీ పాలకవర్గ సమావేశం నిర్వహించారు. గ్రామాభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, మౌలిక వసతుల మెరుగుదల వంటి అంశాలపై విస్తృతంగా చర్చించి పలు కీలక తీర్మానాలు చేశారు. గ్రామంలో వేసవికాలం సమీపిస్తున్న నేపథ్యంలో త్రాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సమావేశంలో నిర్ణయించారు. బోర్లు, ఓవర్‌హెడ్ ట్యాంకులు, పైప్‌లైన్ వ్యవస్థల పర్యవేక్షణతో పాటు అవసరమైన చోట తక్షణమే మరమ్మతులు చేపట్టాలని అధికారులకు సూచించారు. గ్రామంలో పారిశుధ్యం, రహదారుల సంరక్షణ, విద్యుత్ వెలుగులు, డ్రైనేజీ సమస్యలు వంటి అంశాలపై కూడా సభ్యులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు మాట్లాడుతూ గ్రామాభివృద్ధి ప్రభుత్వ బాధ్యతతో పాటు ప్రజల భాగస్వామ్యంతోనే సాధ్యమవుతుందని తెలిపారు. ప్రతి ఇంటి సభ్యుడు గ్రామ అభివృద్ధి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని, గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడంలో సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఉప సర్పంచ్ భాద్రపు ప్రవల్లిక ప్రశాంత్, గ్రామపంచాయతీ సెక్రటరీ గంగుల సంతోష్, వార్డు సభ్యులు పబ్బా స్రవంతి వెంకటేష్, జక్కుల పద్మ చందన్, ఖండే లక్ష్మీ గట్టయ్య, ఖండే సాహితీ పోచం, బత్తిని ప్రశాంత్, పున్నం మణి తేజ, జుట్టు యశోద సత్యనారాయణ, బత్తుల రాజమణి రమేష్, కారోబర్ కొండపర్తి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు కూడా పెద్ద సంఖ్యలో హాజరై తమ సమస్యలను సభ దృష్టికి తీసుకువచ్చారు.

## ఘనంగా వేములలో శివాంజనేయ స్వామి బ్రహ్మోత్సవాలు....

ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు...



జడ్చర్ల//ఫిబ్రవరి 17 **ఆకాంక్ష :** జడ్చర్ల నియోజకవర్గ పరిధిలోని మిడ్జిల్ మండలం వేముల గ్రామంలో నిర్వహిస్తున్న శ్రీశ్రీశ్రీ శివాంజనేయ స్వామి బ్రహ్మోత్సవాలు భక్తి శ్రద్ధల నడుమ ఘనంగా కొనసాగుతున్నాయి. ఈ బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికి సన్మానించారు. ఆలయ దర్శనం అనంతరం గ్రామస్తులు ఏర్పాటు చేసిన రైతు సంబరాల్లో భాగంగా నిర్వహించిన బండలాగుడు పోటీలకు ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే రైతులను, యువతను ఉత్సాహపరిచారు. రైతు శ్రమకు గౌరవం ఇవ్వడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, గ్రామీణ క్రీడలు మన సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకలని పేర్కొన్నారు. వాటిని కాపాడుతూ యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నిర్వహించిన బండలాగుడు పోటీలలో మొదటి స్థానంలో నిలిచిన విజేతకు రూ.1,10,116 నగదు బహుమతిని ఎమ్మెల్యే స్వయంగా అందజేశారు. పోటీలను వీక్షించడానికి గ్రామస్థులు, పరిసర ప్రాంతాల ప్రజలు భారీగా తరలివచ్చి సందడి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వేముల గ్రామం అంతటా ఉత్సవాల సందడి నెలకొని, భక్తుల రద్దీతో బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి.



## కాంగ్రెస్ పార్టీ ఘన విజయం..

# కొమురవెల్లిలో బాణసంచా సంబరాలు..



కొమురవెల్లి//ఫిబ్రవరి 17 **ఆకాంక్ష :** మున్సిపల్ ఎన్నికల్లో జనగాం జిల్లాలో కాంగ్రెస్ పార్టీ చైర్మన్ పదవిని కైవసం చేసుకోవడంతో కొమురవెల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నాయి. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహాదేవుని శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు బాణసంచా కాల్చి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల్లో సాధించిన ఈ విజయాన్ని ప్రజల నమ్మకానికి సంకేతంగా పేర్కొన్నారు. పార్టీ విధానాల పట్ల ప్రజల్లో ఉన్న విశ్వాసమే ఈ విజయానికి కారణమని తెలిపారు. భవిష్యత్తులో కూడా ప్రజల ఆశయాలను నెరవేర్చే దిశగా కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని వారు స్పష్టం చేశారు. ఈ సంబరాల్లో గ్రామ శాఖ అధ్యక్షులు లింగంపల్లి కనకరాజు, కొమురవెల్లి దేవస్థానం ధర్మకర్తలు సార్ల లింగం, బొచ్చు ఎల్లయ్య, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఏర్పుల రాజు, ఐనాపూర్ మాజీ సర్పంచ్ చెరుకు రమణా రెడ్డి, మండల సెక్రటరీ స్వాములపల్లి రమేష్, మండల యూత్ సెక్రటరీలు ఉప్పల వంశీ, యేనిశెట్టి కిరణ్, రసూలబాద్ గ్రామ శాఖ అధ్యక్షులు జనగాం శ్రీకాంత్, లెనిన్ నగర్ గ్రామ శాఖ అధ్యక్షులు సానాది నాగరాజు, జొగ్రిగల మల్లా రెడ్డి, చింతల పర్శారాములు, టౌన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గుండా మహేష్, ఉపాధ్యక్షులు గొదల నవీన్, ఈగ కనకరాజు, రుద్రారం సిద్దులు, సార్ల కొల్ బాయ్ కనకయ్య, దువ్వల శ్రీనివాస్, ముస్త్యాల భరత్, ములుగు చంద్రమౌళి, దుర్గయ్య, గొల్లపల్లి దశరథం, ఏల సత్యనారాయణ తదితర ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు. మొత్తంగా కొమురవెల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ విజయం సందర్భంగా నిర్వహించిన ఈ సంబరాలు ఉత్సాహభరితంగా కొనసాగాయి.

## ఏకాగ్రతతో చదివితే నూటికి నూరు శాతం ఉత్తీర్ణత...

జిల్లా విద్య నోడల్ అధికారి జి వెంకటరమణ...



నాగర్ కర్నూల్ టౌన్//ఫిబ్రవరి 17 **ఆకాంక్ష :** విద్యార్థులు ఏకాగ్రతతో పాటు క్రమశిక్షణతో చదువుకుంటే నూటికి నూరు శాతం విజయం సాధించవచ్చని జిల్లా విద్య నోడల్ అధికారి జి వెంకటరమణ తెలిపారు. మంగళవారం బిజినేపల్లి మండల పరిధిలోని పాలెం గ్రామంలోని బాలాజీ గార్డెన్‌లో నిర్వహించిన శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ జూనియర్ కళాశాల వార్షికోత్సవ ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ క్రమశిక్షణతో చదివే విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు ఎదిగి సమాజానికి ఆదర్శంగా నిలుస్తారని అన్నారు. కళాశాల ఉత్తీర్ణత శాతాన్ని పెంచేందుకు ప్రతి విద్యార్థి బాధ్యతగా కృషి చేయాలని సూచించారు. గ్రామ సర్పంచ్ శ్రీ రామకృష్ణ మాట్లాడుతూ ఇంటర్ విద్యలో విద్యార్థులు ఆవేశాలకు, ప్రలోభాలకు లోనుకాకుండా విద్యపై శ్రద్ధ పెట్టాలని, తల్లిదండ్రులు మరియు సమాజానికి జవాబుదారీగా ఉండాలని సూచించారు. క్రమశిక్షణతో మెలిగి తమ భవిష్యత్తును చక్కగా నిర్మించుకోవాలని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ స్వామి అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యసాధనలో దృఢసంకల్పంతో ముందుకు సాగితే డాక్టర్లు, ఇంజనీర్లు, రాజకీయవేత్తలు, విద్యావేత్తలుగా ఎదగగలరని తెలిపారు. సీనియర్ అధ్యాపకులు వి. మదన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు తమ భవిష్యత్తుకు ఇప్పటినుంచే పునాది వేసుకుని ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని సూచించారు. ఈ సందర్భంగా ఆటపాటల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో హాజరైన వారిని అలరించారు. కార్యక్రమంలో అధ్యాపకులు గౌస్ మొయినుద్దీన్, వినోద్, నరసింహులు, ప్రవీణ్, జానయ్య, అధ్యాపకేతర సిబ్బంది మోహన్, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు....



జడ్చర్ల//ఫిబ్రవరి 17 **ఆకాంక్ష :** తెలంగాణ జాతి పిత, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదినాన్ని మిడ్జిల్ మండలంలో బీఆర్ఎస్ శ్రేణులు ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలో జరిగిన ఈ వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించబడి, పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొని తమ అభిమానాన్ని వ్యక్తం చేశారు. మిడ్జిల్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పాండు యాదవ్, మాజీ ఎంపీపీ సుదర్శన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఉదయం నుంచే కార్యకర్తలు సమీకరమై కేసీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం సాధించిన అభివృద్ధి, సంక్షేమ పథకాలపై నాయకులు ప్రసంగించారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడంలో కేసీఆర్ పోషించిన పాత్ర అపారమని, ఆయన చూపించిన దిశలోనే తెలంగాణ అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని నాయకులు అభిప్రాయపడ్డారు. రైతు సంక్షేమం, పేదల సంక్షేమం, నీటి వనరుల అభివృద్ధి, విద్యుత్ సరఫరా, ఉద్యోగావకాశాల కల్పన వంటి రంగాల్లో ఆయన తీసుకొచ్చిన మార్పులు రాష్ట్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచి పోతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ సీనియర్ నాయకులు కూచూర్ శ్రీనివాస్ రెడ్డి, చంద్రయ్య గౌడ్, ఆచారి, జంగి రెడ్డి, బాలు, గంజి శేఖర్, గంజి కృష్ణ, రాఘవేందర్, శ్రీనివాసులు, వెంకట్ సాగర్, సుకుమార్ తదితరులు పాల్గొన్నారు. అలాగే మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తలు, యువకులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. వేడుకల సందర్భంగా కొంతమంది నాయకులు పేదలకు అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించి సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. గ్రామ ప్రజలకు మిఠాయిలు పంచిపెట్టి సంబరాలు జరుపుకున్నారు. యువకులు బాణాసంచా కాల్చి ఆనందోత్సాహాలతో వేడుకలను మరింత వైభవంగా నిర్వహించారు. మిడ్జిల్ మండలంలో నిర్వహించిన ఈ జన్మదిన వేడుకలు కేసీఆర్ పట్ల ప్రజల్లో ఉన్న అభిమానాన్ని ప్రతిబింబించాయని, రానున్న రోజుల్లో కూడా బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. కార్యక్రమం మొత్తం ఉత్సాహభరిత వాతావరణంలో సాగి, కేసీఆర్ నాయకత్వం చిరస్థాయిగా కొనసాగాలని కోరుకుంటూ ముగిసింది.

## రైతులకు ప్రభుత్వ పథకాలు చేరేలా పటిష్ట చర్యలు...

పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష...



పెద్దపల్లిటౌన్/ఫిబ్రవరి 17 **ఆకాంక్ష :** జిల్లాలోని రైతులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలు పూర్తి స్థాయిలో అందేలా అధికార యంత్రాంగం కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష స్పష్టం చేశారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో వ్యవసాయ శాఖ పని తీరుపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ అధికారులకు స్పష్టమైన దిశానిర్దేశాలు జారీ చేశారు. సమీక్షలో భాగంగా రైతులకు ఎరువుల సరఫరా, రైతు బీమా పథకం, రైతు నమోదు (ఫార్మర్ రిజిస్టర్) కార్యక్రమాల అమలుపై వివరాలు తెలుసుకున్న కలెక్టర్, ప్రతి అంశంలోనూ ఎటువంటి లోపాలు లేకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎరువుల బుకింగ్ యాప్ ద్వారా రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఉండేలా పర్యవేక్షణ పెంచాలని, రైతుల అవసరాలకు తగిన మేర యూరియా నిల్వలు అందుబాటులో ఉంచాలని సూచించారు. అదే సమయంలో అవసరానికి మించి యూరియా వినియోగం జరగకుండా రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పేర్కొన్నారు. రైతు బీమా పథకం అమలుపై ప్రత్యేకంగా దృష్టి సారించిన కలెక్టర్, అర్హులైన ప్రతి రైతు తప్పనిసరిగా బీమా పథకంలో నమోదు కావాలని అధికారులను ఆదేశించారు. ఈ పథకం కింద నమోదు చేసుకున్న రైతు ఏ కారణం చేత మరణించినా వారి కుటుంబానికి ఐదు లక్షల రూపాయల బీమా సొమ్ము వెంటనే అందేలా చర్యలు తీసుకోవాలని, లబ్ధిదారులకు చెల్లింపుల్లో ఎటువంటి ఆలస్యం ఉండకూడదని స్పష్టం చేశారు. అలాగే రైతు నమోదు కార్యక్రమం కింద ప్రతి రైతు తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్టర్‌లో నమోదు అయ్యేలా గ్రామస్థాయిలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని సూచించారు. ఏ రైతు పేరు నమోదు కాకపోతే పీఎం కిసాన్ సమ్మాన్ నిధి వంటి కేంద్ర ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు వారికి అందకుండా పోతాయని, కాబట్టి నమోదు ప్రక్రియను అత్యంత ప్రాధాన్యంగా తీసుకోవాలని తెలిపారు. జిల్లా యంత్రాంగం సమన్వయంతో పనిచేసి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అన్ని పథకాలు రైతులకు పూర్తి స్థాయిలో చేరేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్, మండల వ్యవసాయ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్మన్ నూగిళ్ల మల్లయ్యను

## మర్యాదపూర్వకంగా కలిసిన డీసీహెచ్ఎస్ డా. శ్రీధర్...



పెద్దపల్లిటౌన్/ఫిబ్రవరి 17 **ఆకాంక్ష :** పెద్దపల్లి పట్టణ మున్సిపల్ చైర్మన్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన నూగిళ్ల మల్లయ్యను జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ (డీసీహెచ్ఎస్) డాక్టర్ కె. శ్రీధర్ మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చైర్మన్‌కు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవల పరిస్థితి, ఆసుపత్రి అభివృద్ధికి మున్సిపాలిటీ తరఫున అందించాల్సిన సహకారం వంటి అంశాలపై చైర్మన్ మల్లయ్య మరియు డాక్టర్ శ్రీధర్ పరస్పరం చర్చించారు. ప్రజారోగ్య పరిరక్షణలో మున్సిపాలిటీ మరియు ఆరోగ్యశాఖ పరస్పర సమన్వయంతో పని చేస్తే పట్టణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించగలమని వారు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో ఉన్న వసతులు, భవిష్యత్తులో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలు, శానిటేషన్ మరియు మౌలిక సదుపాయాల మెరుగుదలపై కూడా వారు చర్చించినట్లు తెలిసింది. ప్రజల ఆరోగ్య పరిరక్షణకు అవసరమైన అన్ని చర్యలను తీసుకుంటామని మున్సిపల్ చైర్మన్ మల్లయ్య హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డీసీహెచ్ఎస్ డాక్టర్ శ్రీధర్‌తో పాటు చిన్నపిల్లల వైద్య నిపుణుడు డాక్టర్ రవీందర్, సీనియర్ అసిస్టెంట్ సామంత్ మరియు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.